నమస్తే తెలంగాణ ఖమ్మం

వాతావరణం
గరిష్ఠం 31°
కనిష్ఠం 11°

Happy New Year 2018

సోమవారం 1, జనవరి 2018 | ntnews.com ntkhammam.com | పేజీలు : 20

కొంగొత్త ఆశలతో..

- నూతన వత్సరానికి ఘనంగా స్వాగతం పలికిన జిల్లా ప్రజలు
- ఆనందోత్సాహాలతో 2018లోకి అడుగు..

10లో..

గులాబీ కోట సిద్ధం..

- ఆధునిక హంగులతో టీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయం
- నేడు ఖమ్మంలో ప్రారంభించనున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

5లో..

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి...

మరోకరికి తీవ్రగాయాలు


సంఘటన స్థలంలో మృతిచెందిన శ్రీను

మధిర, నమస్తేతెలంగాణ, డిసెంబర్31: మధిర పట్టణంలోని రైల్వేఓవర్‌బ్రిడ్జిపై ఆదివారం ఆటో, మోటార్‌సైకిల్ ఢీకొన్న ప్రమాద సంఘటనలో ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, వెనుక కూర్చున్న వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన ప్రకారం... నందిగామకు చెందిన శ్రీను, కొత్తగూడెంకు చెందిన బోనాల భాస్కర్‌లు కార్పెంటర్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. పని నిమిత్తం ఆదివారం మధిర వచ్చారు. పని పూర్తిచేసుకొని ద్విచక్రవాహనంపై నందిగామకు వెళుతుండగా మధిర రైల్వేఓవర్‌బ్రిడ్జి వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఈ ప్రమాద ద్విచక్ర వాహనం నడుపుతున్న శ్రీను(34) అక్కడికక్కడే మృతిచెందగా, బోనాల భాస్కర్‌కు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడు భాస్కర్‌ను అంబులెన్స్‌లో హుటాహుటిన మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేశారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని మధిర సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సీ.హెచ్.శ్రీధర్, పట్టణ, రూరల్ ఎస్సైలు సత్యనారాయణ, కిషోర్ పరిశీలించారు. మృతదేహాన్ని మధిర ప్రభుత్వ సివిల్‌ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు సీఐ సీ.హెచ్.శ్రీధర్ తెలిపారు.

గుండెపోటుతో రిటైర్డ్ ఏఆర్‌ఎస్‌ఐ మృతి

తలకొరివిపెట్టిన కూతురు

కూసుమంచి : పదవిరమణ చేసిన ఏఆర్ ఎస్‌ఐ గుండెపోటుతో మృతి చెందగా, తన కూతురు తలకొరివి పెట్టింది. ఈ సంఘటన శనివారం గోరిలపాడుతండాలో చోటు చేసుకుంది. మండలంలోని గోరిలపాడుతండాకు చెందిన బానోతు భిక్షం(58) ఖమ్మం ఎస్పీ కార్యాలయంలో రిజర్వుడ్ ఏఆర్ ఎస్‌ఐగా పని చేశాడు. అక్టోబర్‌లో ఉద్యోగ విరమణ పొంది ఖమ్మం ముస్తఫానగర్‌లో నివాసం ఉంటున్నాడు. శనివారం ఉదయం పడుకుని లేస్తుండగా, ఒక్కసారిగా కుప్పకూలిపడిపోయాడు. కుటుంబ సభ్యులు వచ్చి చూడగా మృతి చెందాడు. కాగా తన స్వగ్రామం గోరిలపాడుతండాలో అంత్యక్రియలు పూర్తి చేశారు. బిక్షంకు భార్య సక్కుబాయి, ఇద్దరు కుమార్తెలు గౌతమి, ప్రశాంతిలు ఉన్నారు.


తండ్రి పాడెను మోస్తున్న కూతుళ్లు..

తలకొరవి పెట్టిన కూతురు...

గుండెపోటుతో మృతి చెందిన బిక్షంకు కుమారులు లేకపోవడంతో తన పెద్ద కుమార్తె గౌతమి తలకొరవి పెట్టింది. భిక్షం అంత్యక్రియలకు వందలాదిగా తరలివచ్చారు. సీడీసీ చైర్మన్ జూకూరి గోపాల్‌రావు, జడ్పీటీసీ వడ్తియా రాంచంద్రునాయక్, సర్పంచ్ కాటేపల్లి సుజాత, ఎంపీటీసీ జూకూరి విజయలక్ష్మి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బానోతు సైదమ్మ తదితరులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

గల్లంతైన విద్యార్థి మృతదేహం లభ్యం..

చింతకాని/ఖమ్మం రూరల్ డిసెంబర్ 31 : శనివారం స్నేహితులతో కలిసి మున్నేరులో ఈతకోసం వెళ్లి ప్రమాద వశాత్తు నీట మునిగి మృతి చెందాడు. మృతదేమం కోసం గజ ఈతగాళ్లు గాలించగా ఆదివారం లభ్యమైనది. పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ అస్పుత్రికి తరలించి తదనంతరం మృతదేహన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. గోపి మృతితో రామకృష్ణాపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా గోపి మృతదేహం చూసి బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. మండల పరిధిలోని రామకృష్ణాపురంలో శనివారం మృతి చెందిన దోమకొండ గోపి(18)అంత్యక్రియలు ఆదివారం బంధులు, స్నేహితుల అశ్రునయనాల మధ్య జరిగాయి. గోపి ఖమ్మంలోని ఆర్‌జేసీ కళాశాలలో ఇంటర్ ద్వీతీయ సంవత్సరం చదువుతున్నాడు. మృతదేహన్ని టీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు బొమ్మెర రాంమూర్తి, మండలాధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, ఉపాధ్యక్షుడు కన్నెబోయిన కుటుంబరావు, నాయకులు మంకెన రమేష్, నూతలపాటి వెంకటేశ్వర రావు, పొనుగోటి రత్నాకర్, కన్నెబోయిన సీతారామయ్య, పిన్నెల్లి శ్రీనివాస్, అంజయ్య, సీపీఎం నాయకులు వాకా సీతారామారెడ్డి, కాంగ్రెస్ నాయకులు తిరుపతి యాదయ్య, తూము వెంకటేశ్వర్లు తదితరులు సందర్శించి నివాళ్లర్పించారు.


లభ్యమైన గోపి మృతదేహం

మహిళ మెడలో బంగారం చోరీ

కొణిజర్ల, డిసెంబర్31: పశువులు కాసేందుకు వెళ్లిన మహిళ మెడలో నుంచి బంగారం చోరీకి పాల్పడిన సంఘటన మండలంలోని తనికెళ్లలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... బాధితురాలు ఎం.సాయమ్మ కథనం మేరకు తనికెళ్లకు చెందిన మేకల సాయమ్మ అనే మహిళ ఆదివారం ఉదయం పశువులు తోలుకొని తుమ్మలపల్లి రోడ్డులోని తన వ్యవసాయ భూమికి వెళ్లింది. తనికెళ్ల ముక్కుడుగుట్ట మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు దొంగలు తన మెడలో ఉన్న బంగారం తాడు, నల్లపూసల గొలుసు లాక్కునే ప్రయత్నం చేయగా సాయమ్మ ప్రతిఘటించింది. దీంతో మహిళను కిందపడేసి గొలుసు, బంగారం లాక్కొని వెళ్లినట్లు ఆమె తెలిపింది. ద్విచక్ర వాహనంపై వచ్చిన వారు ఒక వ్యక్తి హెల్మెట్ ధరించగా, మరో వ్యక్తి టోపీ, ముఖానికి కచ్చిఫ్ ధరించి ఉన్నట్లు పేర్కొంది. పాయమ్మ ఫిర్యాదు మేరకు ఎస్సై వీ.సురేష్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

Happy Newyear నూతన సంవత్సర శుభాకాంక్షలతో.... Happy Newyear 2018

అందరూ ఆరోగ్యంగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యం...

- ఖమ్మం పార్లమెంట్ సభ్యులు పొంగులేటి
- ఇద్దరు బాధితులకు ముందస్తు చికిత్సకు సీఎంఆర్ఎఫ్ నిధులు
- కన్ఫర్మేషన్ లేఖలను అందజేసిన ఎంపీ శ్రీనివాసరెడ్డి


లేఖలను అందజేస్తున్న ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం నమస్తే తెలంగాణ, డిసెంబర్ 31 : రాష్ట్రంలో అందరూ ఆయురారోగ్యాలతో ఉండటమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యఉద్దేశ్యమని, అనారోగ్యంతో బాధపడేవారికి ఆర్థిక చేయూతనివ్వడంలో తెలంగాణ ప్రభుత్వం ముందుంటుందని ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. జిల్లాలోని బోనకల్, పెనుబల్లి మండలాలకు చెందిన ఇరువురు బాధిత కుటుంబసభ్యులకు ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముందస్తు శస్త్రచికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి వచ్చిన కన్ఫర్మేషన్ లేఖలను ఆదివారం ఖమ్మంలోని తన క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరికీ ఆర్థిక చేయూతనందిస్తుందన్నారు. ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కన్ఫర్మేషన్ లేఖలు అందుకున్న వారిలో బోనకల్ మండలంలోని బ్రాహ్మణపల్లికి చెందిన జీ పాపిరెడ్డి కుటుంబ సభ్యులు, పెనుబల్లికి చెందిన డీ సత్యనారాయణ కుటుంబ సభ్యులు ఉన్నారు. ప్రస్తుతం వారు హైదరాబాద్‌లో వేర్వేరు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

నూతన లక్ష్యాలతో విజయాలు సాధించాలి

విన్‌ఫీల్డ్ వార్షిక క్రీడల ముగింపు వేడుకల్లో ఎమ్మెల్యే అజయ్‌కుమార్

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 31 : విద్యార్థులు నూతన సంవత్సరంలో నూతన లక్ష్యాలతో విజయాలు సాధించాలని ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని విన్‌ఫీల్డ్ వార్షిక క్రీడల ముగింపు వేడుకల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అజయ్‌కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలని, అన్నిరంగాల్లో నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. ప్రణాళికబద్ధంగా కృషిచేస్తూ పట్టుదలతో శ్రమిస్తే ఓటమి దరిచేరదని స్పష్టంచేశారు. మూడు సంవత్సరాలు కాలంలోనే చదువుతో పాటు అన్నిరంగాల్లో విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దుతున్న సంస్థ నిర్వాహకులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా క్రీడల్లో గెలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల రాష్ట్ర అధికార ప్రతినిధి సూరపనేని శేషుకుమార్, కార్పొరేటర్లు చావా నారాయణరావు, కొత్తపల్లి నీరజ, పగడాల నాగరాజు, ప్రశాంతలక్ష్మి, పాఠశాల డైరెక్టర్స్ మన్నె కిషోర్‌కుమార్, పోలవరపు శ్రీకాంత్, గద్దె పుల్లారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే అజయ్

ఎంపీ పొంగులేటికి పలువురి శుభాకాంక్షలు

ఖమ్మం నమస్తే తెలంగాణ, డిసెంబర్ 31 : ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన పలువురు ఎంపీ అభిమానులు ఆదివారం స్థానిక ఎంపీ కార్యాలయానికి వచ్చి పొంగులేటికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారికి ఎంపీ స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు లింగాల కమల్ రాజు, బొర్రా రాజశేఖర్, పులిపాటి ప్రసాద్, చింతనిప్పు కృష్ణచైతన్య, కారేపల్లి ఎంపీపీ పద్మావతి, కొణిజర్ల జడ్పీటీసీ సోమ్లానాయక్,నాయకులు యన్నం కోటేశ్వరరావు, రాయల పుల్లయ్య, కోసూరి శ్రీను, పరికపల్లి శ్రీను, నర్సింహారావు తదితరులున్నారు. ఈ సందర్భంగా ఎంపీ క్యాంప్ కార్యాలయంలోని సిబ్బంది ప్రతిఒక్కరికీ స్వీట్లు తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.




ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న లింగాల కమల్‌రాజు, కృష్ణచైతన్య, కారేపల్లి ఎంపీపీ పద్మావతి, తదితరులు

బీసీలమంతా ఐక్యంగా ఉందాం...

మయూరిసెంటర్, డిసెంబర్ 31 : బీసీలమంతా ఐక్యంగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేసుకుంటూ ముందుకు పయనిద్దామని యాదవ సంఘం రాష్ట్ర నాయకులు కూరాకుల నాగభూషణం, జేఏసీ నాయకులు పాల్వంచ రామారావు, ముఖ్యసలహాదారు ఆర్జేసీ కృష్ణ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కూరాకుల నాగభూషణం నివాసంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. బీసీలకు చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కూరపాటి వెంకటేశ్వర్లు, బొమ్మ రాజేశ్వరరావు, పారా నాగేశ్వరరావు, రామ్మూర్తి, కార్పొరేటర్ వడ్డెబోయిన నర్సింహారావు, వెంకటేశ్వర్లు, చిలకల వెంకటనర్సయ్య, జ్వలిత, దుర్గా, ఊర్మిళ, శివకుమారి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్జేసీ కృష్ణ

పూలే జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

మయూరిసెంటర్, డిసెంబర్ 31 : సావిత్రీబాయి పూలే 187 జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సావిత్రీబాయి పూలే ప్రజా సంక్షేమ సంఘం(ఎస్‌పీపీఎస్ఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తమ సంఘం స్థాపించి నాల్గవ వార్షికోత్సవం జరుపుకోబోతుందని, జనవరి 3న హన్మకొండలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లాలో పూలే అవార్డులను కూడా అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కృష్ణయ్య, ఎస్ రంగరాజు, భరత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

చేడె పుల్లయ్య మరణం కళారంగానికి తీరనిలోటు..

ఖమ్మం కల్చరల్; డిసెంబర్ 31 : ప్రముఖ కళాకారుడు చేడె పుల్లయ్య మరణం కళారంగానికి తీరని లోటని ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు అన్నాబత్తుల సుబ్రహ్మణ్యకుమార్ అన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు ఆదివారం పుల్లయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఏఎస్‌కుమార్ మాట్లాడుతూ క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన ప్రజా కళాకారుడు చేడె పుల్లయ్య అని స్మరించారు. ఆయన జీవితం ప్రతి కళాకారుడికి ఆదర్శమని, ఆయన ఆశయాలను ప్రజానాట్యమండలి కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలి జిల్లా నాయకులు బుర్రి వెంకట్‌కుమార్, వేముల సదానంద్, ఎస్‌కే హిమామ్, మద్ది శ్రీను, అవినాశ్ తదితరులు పాల్గొన్నారు.



పుల్లయ్య భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న కళాకారులు

టీ దూదేకుల వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీల నియామకం

మయూరిసెంటర్, డిసెంబర్ 31 : తెలంగాణ రాష్ట్ర ముస్లీం, నూర్‌బాషా దూదేకుల వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు షేక్ మదార్ అధ్యక్షతన నిర్వహించిన నగర సమావేశంలో డివిజన్ల కమిటీ నియామకం జరిగినట్లు ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ సిద్దాసాహెబ్, మైనార్టీ గౌరవ అధ్యక్షురాలు, ఎంబీసీ అధ్యక్షురాలు షకీనాలు తెలిపారు. జాతీయ కమిటీకి అనుబంధంగా నడిచే తెలంగాణ రాష్ట్ర కమిటీకి రాష్ట్ర కమిటీ కన్వీనర్‌ను జాతీయ అధ్యక్షుడు చమన్ ఆదేశాల మేరకు నియమించడం జరిగిందన్నారు. త్వరలో జాతీయ స్థాయిలో హైదరాబాద్‌లో జాతీయ సింహగర్జన నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. అదే విధంగా నగర కమిటీని కూడా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మదార్, షకీనా, రంజాన్, ఖాసీం, మస్తాన్, రజియాసుల్తానా, హుస్సేన్‌బీ, యాకుబ్‌బేగ్, షర్మిలా, హుస్సేన్‌బీ, జానీ, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

‘కృష్ణవేణి’లో క్రీడోత్సాహం..

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 31 : కృష్ణవేణి జూనియర్ కళాశాలల క్రీడాదినోత్సవ వేడుకలు, క్రీడాపోటీలు ఆదివారం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ఘనంగా జరిగాయి. ఉదయం జరిగిన ప్రారంభోత్సవ వేడుకలకు ఖమ్మం టూటౌన్ సీఐ రాజిరెడ్డి, వాసిరెడ్డి శ్రీనివాస్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు విద్యకు సంబంధించిన ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు, శారీరక, మానసిక సంతృప్తినిచ్చే ఆటలు ముఖ్యమని, విద్యార్థుల అవసరాలు గుర్తించి వారికి ఆటలపోటీలను నిర్వహిస్తోన్న కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులకు అథ్లెటిక్స్, క్రికెట్, కబడ్డీ, ఖోఖో, స్కిప్పింగ్ క్రీడాంశాల్లో పోటీలను నిర్వహించారు. జిమ్నాస్టిక్స్ నేషనల్ స్థాయికి అర్హత సాధించిన గుర్రం భవ్య, విక్రమ్ యాదవ్‌లను అభినందించారు. సాయంత్రం జరిగిన ముగింపు వేడుకల్లో కళాశాల యాజమాన్యం యార్లగడ్డ వెంకటేశ్వరరావ్, కోటేశ్వరరావ్, జగదీష్ అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాంచందర్ రావ్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులను పరిచయం చేసుకుంటున్న సీఐ రాజిరెడ్డి

అన్నం సేవా ఆశ్రమంలో వైద్యశిబిరం

రఘునాథపాలెం, డిసెంబర్ 31 : ఖమ్మం నగరం ఇల్లెందురోడ్డులో గల అన్నం సేవా ఆశ్రమంలో ఆదివారం కోనా వెంకటేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా ఇంటిలిజెన్స్ అడిషనల్ ఎస్పీ పి.బాలకిషన్‌రావు హాజరై ప్రారంభించారు. విధివంచితులైన, మతిస్థితిమితం కోల్పోయిన వారికి వైద్య సేవలందించేందుకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన రిటైర్డ్ ఉద్యోగి కోనా వెంకటేశ్వరరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్నం సేవా ఫౌండేషన్ అధినేత అన్నం శ్రీనివాసరావు, ఫౌండేషన్ బాధ్యులు షేక్ నాగుల్‌మీరా, డాక్టర్‌లు డాక్టర్ బొడ్ల విశ్వనాథం, కన్నెకంటి రామప్ప, గాంధీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇంటిలిజెన్స్ ఏఎస్పీ బాలకిషన్‌రావు

వీహెలో ‘బాల వికాస్ శ్రద్ధ’

ఖమ్మం కల్చరల్, డిసెంబర్ 31 : నగరంలోని నెహ్రూనగర్‌లోని వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ (వీహె)లో ఆదివారం బాల వికాస్ శ్రద్ధ కార్యక్రమం నిర్వహించారు. వైద్యురాలు చింతనిప్పు ప్రశాంతి ‘సామాజిక బాధ్యత, పౌరభావన’ అనే అంశంపై మాట్లాడారు. తమ పిల్లలు బాగా చదువుకోవాలని, ఎదగాలని, ప్రయోజకులు కావాలని తల్లిదండ్రులు కోరుకోవడం సహజమన్నారు. కానీ ఆ కోరికలు నెరవేర్చుకోవడానికి పిల్లలను వత్తిడికి గురిచేయకూడదన్నారు. చదువుతోనే అభివృద్ధి ముడిపడి ఉంటుందని, విలువలను ఆచరిస్తూ, క్రమశిక్షణతో జీవితాన్ని కొనసాగించే విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. ఉత్తమంగా ఎదిగిన తర్వాత సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటేనే జీవితం పరిపూర్ణమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీహె సభ్యులు జయంత్ పటేల్, చంద్రశేఖర్, కేశవ్‌లాల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న గౌడ సంఘం నాయకులు

మయూరిసెంటర్, డిసెంబర్ 31 : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమరగాని వెంకన్నగౌడ్ ఆవిష్కరించారు. ఆదివారం సంఘం కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వెంకన్నగౌడ్, గోపా అధ్యక్షుడు గుడిద శ్రీనివాస్‌గౌడ్, అడ్వకేట్ జేఏసీ నాయకులు బిచ్చాల తిరుమలరావులు మాట్లాడుతూ.. నూతన సంవత్సరం అన్నివర్గాల ప్రజలకు అష్టఐశ్వర్యాలు, సుఖశాంతులతో వెలసిల్లాలని వారు ఆకాంక్షించారు. గీతకార్మికుల పాత బకాయిలను, తాటిచెట్ల పన్ను రద్దు చేయాలని జిల్లా కేంద్రాలలో గౌడ కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మార్కం లింగయ్యగౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణారావు, శ్రీనివాసరావు, రవి, శ్రీనివాసరావు, దుర్గాప్రసాద్, వెంకన్న, సుదర్శన్, కట్టకోల వెంకన్న, ఊర్మిళ, పద్మ, బాబు, నారాయణ, కార్పొరేటర్ వడ్డెబోయిన నర్సింహారావు, రాంబాబు, వెంకటేశ్వర్లు, నాగచెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

త్రివేణిలో నూతన సంవత్సర వేడుకలు

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 31 : నగరంలోని త్రివేణి పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్ వీరేంద్రచౌదరి మాట్లాడుతూ.. ప్రతిఒక్కరు నూతన లక్ష్యాలను ఎంచుకుని ఆ లక్ష్యాల దిశగా విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, సందీప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



త్రివేణిలో కేక్ కట్ చేస్తున్న నిర్వాహకులు

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

మయూరిసెంటర్, డిసెంబర్ 31 : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని టీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పెంబుల పాపారావు ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్‌ను కార్పొరేటర్ పోట్ల శశికళ వీరేందర్, టీఆర్ఎస్ ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు యెచ్చు ప్రసాద్‌లు ఆవిష్కరించారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. నూతన సంతవ్సరం ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ జహీర్, రామారావు, విష్ణు, రామకృష్ణ, రాఘవులు, ఉపేందర్, నాగేశ్వరరావు, రాము, ఓంకార్, రాంబాబు, లక్ష్మయ్య, సారయ్య, లక్ష్మి, రమ, ప్రమీల, కళావతి, సుమంత్ పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు న్యూఇయర్ శుభాకాంక్షలు..


ఖమ్మం సిటీ, డిసెంబర్ 31 : జిల్లా ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు టీఎన్‌జీవో హౌజింగ్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏలూరి శ్రీనివాసరావు, పొట్టపెంజర రామయ్యలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

బొకేలొద్దు.. పాఠ్యపుస్తకాలివ్వండి...

ఖమ్మం సిటీ, డిసెంబర్ 31: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం ఒకటోవ తేదీన జిల్లా కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే వారు ఏ విధమైన పుష్పగుచ్ఛాలు, స్వీట్స్ గాని తీసుకురాకూడదని కలెక్టర్ కార్యాలయం స్పష్టంచేసింది. వీటికి ఖర్చుచేసే వ్యయాన్ని నిరుపేద విద్యార్థులకు ఉపయోగపడే పాఠ్య పుస్తకాలు, దుప్పట్లు అందించేందుకు వినియోగించాలన్నారు.

ముస్తాబైన గులాబీ కోట..!

- ఖమ్మంలో ఆధునిక హంగులతో టీఆర్ఎస్ జిల్లా కార్యాలయం..
- నేడు ప్రారంభించనున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- భారీగా తరలిరానున్న పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు
- అందరూ ఆహ్వానితులే- ఎస్‌బీ బేగ్..


ప్రారంభోత్సవానికి సిద్ధమైన టీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం.


పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ ఏర్పాట్లలో నిమగ్నమైన గులాబీ నాయకత్వం

ఖమ్మం ప్రధానప్రతినిధి, నమస్తేతెలంగాణ : పద్నాలుగేళ్లపాటు కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించి పెట్టిన టీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. పార్టీ నాయకత్వం, కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష మేరకు నగరంలోని ఎన్నెస్పీ ప్రాంతంలో నిర్మించిన గులాబీ కోట ప్రారంభానికి సిద్ధమయ్యింది. ఆధునిక టెక్నాలజీ, వందలాది మంది కార్యకర్తలతో ఒకేసారి మాట్లాడే విధంగా రూపొందించిన పార్టీ కార్యాలయాన్ని సోమవారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, స్త్రీ శిశు సంక్షేమశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించబోతున్నరు. నూతన సంవత్సరం మొదటి రోజున గులాబీ శ్రేణులకు పార్టీ ఆఫీస్‌ను అధిష్టానం కానుకగా అందించటం గమనార్హం. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పార్టీ కార్యాలయాలను ఒకే నమూనాతో నిర్మాణం చేపట్టారు. కానీ మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయం అన్నిటికంటే ముందు పూర్తికావటం విశేషం. జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ చైర్‌పర్సన్, రాష్ట్రస్థాయి కార్పొరేషన్‌ల చైర్మన్లు, ఇతర అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తల సమక్షంలో మంత్రి జిల్లా పార్టీ కార్యాలయాన్ని ఆవిష్కరించబోతున్నరు.

కార్యాలయంలో ఆధునిక టెక్నాలజీ..

నగరంలోని టీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం బహుల అంతస్తుల భవనం కానప్పటికీ, చూడగానే ఆకర్షించే చక్కటి ఆకృతికి చిహ్నంగా నిలువనుంది. దీని నమూనా సాక్షాత్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వీయపర్యవేక్షణలో రూపొందించటం గమనార్హం. ఖమ్మంలోని ఎన్నెస్పీ ప్రాంతంలో మూడువేల గజాల విస్తీర్ణంలో నిర్మించారు. పూర్తి వెనుక భాగంలో పార్టీ కార్యాలయాన్ని నిర్మించి ముందు భాగంలో వాహన పార్కింగ్, గ్రీనరీ కోసం ఖాళీ స్థలాన్ని వదిలారు. ఆఫీస్‌కు వాడిన ఇంటీరియర్ డెకరేషన్ మొత్తాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యవేక్షించారు. కార్యాలయం ప్రాంగణంలోకి అడుగు పెట్టిన వెంటనే సీసీ కెమెరాల ద్వారా లోపలున్న వారికి ఇట్టే తెలిసిపోతుంది. పార్టీ నాయకత్వం, క్యాడర్ రాకపోకలు, వారి పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించే నిమిత్తం ప్రత్యేక సిబ్బందిని నియమిస్తున్నరు. హైదరాబాద్ నుంచి ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోని నాయకత్వానికి చేరవేసేందుకుగాను ఆఫీస్‌లో ప్రత్యేకంగా టెలీ కాన్ఫరెన్స్ సిస్టంను ఏర్పాటు చేసినట్లు సమాచారం.

ఏర్పాట్లలో నిమగ్నమైన గులాబీ శ్రేణులు..

అత్యంత ప్రతిష్టాత్మకంగా, చేపట్టిన అనతికాలంలోనే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సారథ్యంలో జిల్లా టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నిర్మాణాన్ని పూర్తిచేశారు. ఏదైతే నమూనాను ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించారో, ఆప్రకారమే 2017 సంవత్సరంలో పూర్తిచేసి, 2018 నూతన సంవత్సరం ఆరంభం రోజునే పార్టీ క్యాడర్‌కు అందించేందుకు సర్వం సిద్ధం చేశారు. పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ వేడుకను పురస్కరించుకుని గులాబీ శ్రేణులు పనుల్లో నిమగ్నమయ్యారు. టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, టీఎస్ ఐడీసీ చైర్మన్ ఎస్‌బీ బేగ్ సారథ్యంలో ముఖ్యనాయకులందరూ కలిసి గులాబీ కోటను ముస్తాబు చేస్తున్నరు. కాగా ఖమ్మంలో తొలిసారిగా టీఆర్ఎస్ పార్టీ స్వంత కార్యాలయాన్ని నిర్మించుకుని, నేడు మంత్రి తుమ్మల చేతుల మీదుగా ప్రారంభించుకోబుతున్న తరుణంలో వేడుకలో పాల్గొనేందుకు గులాబీ శ్రేణులు భారీగా తరలిరానున్నారు. ఆయా కార్యక్రమాల్లో తెలంగాణ విత్తన కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, బీరెడ్డి నాగచంద్రారెడ్డి, బిచ్చాల తిరుమలరావు, గుండ్లపల్లి శేషగిరి, జలగం రామకృష్ణ, గాదె అనిల్, ఆళ్ల వెంకటరెడ్డి, చింతనిప్పు కృష్ణచైతన్య, ఉపాధిహామీ రాష్ట్ర మండలి సభ్యుడు కొరిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అందరూ ఆహ్వానితులే- ఎస్‌బీ బేగ్..

ఖమ్మంలోని ఎన్నెస్పీ ప్రాంతంలో నిర్మించిన టీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉదయం 9.30 గంటలకు ప్రారంభించనున్నారని ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్‌బీ బేగ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాకు చెందిన ఎంపీలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతారాంనాయక్, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత, టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పువ్వాడ అజయ్‌కుమార్, జలగం వెంకటరావు, బాణోత్ మదన్‌లాల్, కోరం కనకయ్య, తాటి వెంకటేశ్వర్లు, పాయం వెంకటేశ్వర్లు, కార్పొరేషన్ చైర్మన్లు కొండబాల కోటేశ్వరరావు, పిడమర్తి రవి, డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, జిల్లా గ్రంథాలయాల చైర్మన్లు ఎండీ ఖమర్, దిండిగాల రాజేందర్, మేయర్ జీ పాపాలాల్, ఉప మేయర్ బత్తుల మురళీ ప్రసాద్, కార్పొరేటర్లు, పార్టీకి చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తలందరూ హాజరుకానున్నారని ఆయన వెల్లడించారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై టీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవ వేడుకను జయప్రదం చేయాలని బేగ్ విజ్ఞప్తి చేశారు.

పాలేరు చెరువులో మొసలి..

అన్నారుగూడెం మత్స్యకారులకు దొరికిన మొసలి


మొసలిని చూపిస్తున్న మత్స్యకారుడు

కూసుమంచి : పాలేరు జలాశయంలో మొసళ్ల భయం మత్స్యకారులను వెంటాడుతూనే ఉంది. ఆదివారం తెల్లవారుజామున పాలేరు జలాశయం చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులకు మొసలి చిక్కినట్లు తెలుస్తోంది. సుమారు 4.50 అడుగుల పొడవు, పదికేజీల బరువు ఉన్న మొసలి చెరువు శివారు ఒడ్డుకు చేరగా, మత్స్యకారులు పట్టుకున్నట్లు సమాచారం. కేసులవుతాయనే భయంతో వారు మళ్లీ చెరువులో వదిలి వచ్చినట్లుగా తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే... పాలేరు జలాశయం శివారు ప్రాంతమైన సూర్యాపేట జిల్లా, మోతే మండలం, అన్నారుగూడెం గ్రామానికి చెందిన మత్స్యకారులు ఆదివారం తెల్లవారుజామున చేపల వేటకు వెళ్లి తిరిగి వస్తుండగా, జలాశయం శివారులోని ఒడ్డుపైన మొసలిని గుర్తించారు. తక్షణమే వారి వద్ద ఉన్న వల విసిరి పట్టుకున్నారు. ఆ మొసలి 4.50 అడుగుల పొడవు, సుమారు 10 కేజీల బరువు ఉంటుందని మత్స్యకారులు అంటున్నారు. అయితే కేసులవుతాయనే భయంతో మొసలిని చెరువులో వదిలేసినట్లు చెపుతున్నారు. అయితే గత మూడు రోజుల క్రితం అదే ప్రాంతంలో లేగ దూడ మీద మొసలి దాడి చేయగా తీవ్రంగా గాయపడి చనిపోయిందని మత్స్యకారులు చెబుతున్నారు.

బయాందోళనలో మత్స్యకారులు

పాలేరు జలాశయంలోకి వెళ్లాంటేనే మత్స్యకారులు బయపడుతున్నారు. రెండు నెలల క్రితం జలాశయంలో సుమారు 10 మొసలి పిల్లలను మత్స్యకారులు పట్టుకున్నారు. తిరిగి ఆదివారం అన్నారుగూడెం సమీపంలో పెద్ద మొసలిని మత్స్యకారుల పట్టుకోవడంతో వారు భయాందోళన చెందుతున్నారు. ఈ విషయంపై మత్స్య సహకార సొసైటీ చైర్మన్ లింగయ్యను వివరణ కోరగా అన్నారుగూడెంలో అలాంటిదేమి లేదని, కేవలం పుకార్లు మాత్రమేనని కొట్టిపారేశారు. ఇదే విషయంపై మత్స్యశాఖ అధికారులను అడగగా వాట్సాప్‌లో వస్తున్నది నిజమేనని, కానీ అక్కడ అలాంటి పరిస్థితి లేదన్నారు.

జనవరి 14 వరకు

144 సెక్షన్

సీపీ తఫ్సీర్ ఇక్బాల్



ఖమ్మం క్రైం, డిసెంబర్ 31: ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈనెల 14వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఖమ్మం నగరంలోన గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా మరో 15 రోజుల పాటు 144 సెక్షన్ విధించినట్లు పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. నిషేదాజ్ఞలు అమల్లో ఉన్న నేపథ్యంలో సున్నితమైన శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా వివిధ రాజకీయ పక్షాల నాయకులు, వ్యక్తులు, పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఎటువంటి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ధర్నాలు, ఊరేగింపులు, ర్యాలీలు, రాస్తారోకోలు నిర్వహించినా చట్టపరమైన చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు. ఎవరైన అల్లర్లకు పాల్పడితే ఉపేక్షించేదిలేదని, అలాంటి వారిపై తగిన క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎటువంటి ఆవేశాలకు పాల్పడకుండా ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలని సీపీ సూచించారు.

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

- బహిరంగ మలవిసర్జన రహిత మండలంగా మధిర : జడ్పీ చైర్‌పర్సన్
- మరుగుదొడ్లను వినియోగించుకోవాలి
- జిల్లాను ఓడీఎఫ్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కలెక్టర్ కృషి
- శ్మశానవాటికల అభివృద్ధికి గ్రామానికి రూ.10 లక్షలు


బహిరంగ మలవిసర్జన రహిత మండలంగా ప్రకటిస్తున్న జడ్పీచైర్‌పర్సన్

మధిర, నమస్తేతెలంగాణ, డిసెంబర్31: ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని జడ్పీచైర్‌పర్సన్ గడిపల్లి కవిత పేర్కొన్నారు. ఆదివారం మధిర మండల పరిషత్ కార్యాలయంలో మధిర మండలాన్ని బహిరంగ మలవిసర్జన రహిత మండలంగా ఆమె ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వేమిరెడ్డి వెంకట్రావమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జడ్పీచైర్‌పర్సన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహాత్మాగాంధీ మధిరకు వచ్చిన సందర్భంలో చెప్పిన మాటలు 'దేశానికి పల్లెలే పట్టుకొమ్మలని' గుర్తుచేస్తూ ఈ ప్రాంతం జమలాపురం కేశవరావు లాంటి ఎందరో మహానుభావులు జన్మించిన ప్రాంతమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోదీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామసీమలే దేశానికి పట్టుకొమ్మలని నమ్మి ఆయా గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తున్నారని తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్, స్వచ్ఛ తెలంగాణలో భాగంగా మరుగుదొడ్లు లేని ఇళ్లకు ప్రభుత్వం మరుగుదొడ్లు నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా మధిర మండలంలో 23 గ్రామాలకు గాను 2210 మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉండగా 2210 మరుగుదొడ్లను నిర్మింప చేయడంతో బహిరంగ మలవిసర్జన రహిత మండలంగా ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకోవడమే వాటిని వినియోగించుకోవాలని, తద్వారా ఆరోగ్యవంతంగా జీవించాలని సూచించారు. గ్రామాల్లోని ట్రైసైకిళ్లను కూడా వినియోగంలోకి తీసుకొచ్చి గ్రామాల్లోని చెత్తను డంపింగ్‌యార్డులకు చేర్చాలన్నారు. శ్మశానవాటిక (వైకుంఠదామం)లకు ప్రభుత్వం ఒక్కో గ్రామానికి రూ.10 లక్షలు మంజూరు చేయడం జరిగిందని, ఆయా నిధులతో గ్రామాల్లోని శ్మశానవాటికల అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. పీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఖమ్మం జిల్లా మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేయడంలో ఆరో స్థానంలో ఉందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ లోకేష్‌కుమార్ చొరవతో త్వరలోనే ఖమ్మం జిల్లాను బహిరంగ మలవిసర్జనరహిత జిల్లాగా మార్చేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ మూడ్ ప్రియాంక, ఎంపీడీవో పీ.ఆల్బర్ట్, ఎంఈవో వై.ప్రభాకర్, డీటీ, ప్రజాప్రతినిధులు, సెక్రటరీలు, కార్యదర్శులు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

వైరా

ntnews.com ntkhammam.com

మంత్రి తుమ్మలకు ముస్లింల సన్మానం

వైరా, నమస్తే తెలంగాణ, డిసెంబర్ 31 : వైరాలో షాదీ ఖానా నిర్మాణానికి రూ.70 లక్షల నిధులు మంజూరు చేయించి విశేష కృషి చేసిన రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావును వైరాలోని ముస్లిం సోదరులు ఆదివారం ఘనంగా సన్మానించారు. వైరా రిజర్వాయర్ వద్ద మిషన్ భగీరథ పథకం ట్రయల్‌రన్ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు మంత్రి వైరాకు వచ్చిన సందర్భంగా ముస్లిం సోదరులు కలిసి షాదీఖానా నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన మంత్రి తుమ్మలకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ వైరాలో షాదీఖానా నిర్మాణానికి మంత్రి తుమ్మల నిధులు మంజూరు చేయించారని,ఎమ్మెల్యే మదన్‌లాల్ విశేష కృషి చేశారని కొనియాడారు. ఎమ్మెల్యేకు కూడా ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు, వనమా విశ్వేశ్వరరావు, కట్టా కృష్ణార్జున్‌రావు, గుత్తా వెంకటేశ్వరరావు, ముస్లీం పెద్దలు షేక్ కౌసర్, సయ్యద్ అన్వర్, రంజాన్, బాబా, అక్బర్, అబ్దుల్, యాకూబ్‌జాని, మీరా, నిజాం, నబీ, సాధిక్, ముక్తార్, ముస్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.


మంత్రి తుమ్మలను సన్మానిస్తున్న ముస్లిం సోదరులు

రైతు శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

కామేపల్లి రూరల్, డిసెంబర్ 31: రైతు శ్రేయస్సే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిందని టిఆర్ఎస్ మండల నాయకులు, కొమ్మినేపల్లి ఎంపీటీసీ ధనియాకుల హనుమంతరావు అన్నారు. మండల పరిధి పండితాపురం గ్రామంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. రైతు సంక్షేమం కోరకు వ్యవసాయ రంగానికి 24గంటలు నిరంతర విద్యుత్ సరాఫరా చేసి రైతాంగానికి అండగా నిలిచాడన్నారు. అదే విధంగా రైతులకు సంబంధించిన అన్ని సమస్యలను సులభంగా పరిష్కారించేందుకు కేసీఆర్ ప్రభుత్వం రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేసిందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించేందుకు సమన్వయ కమిటిలు తోడ్పాడుతున్నాయన్నారు. రైతులకు సంబంధించిన భూ రికార్డుల నిర్వహణలో ఉన్న లోపాలను పరిష్కారించి అర్హులైన రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టిందన్నారు.భూ సమగ్ర సర్వే తదుపరి ప్రభుత్వం ఎకరకు రూ.4వేలు అందించేలా చర్యలు తీసుకుంటుందన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి


దుస్తులు పంపిణీ చేస్తున్న ఏసీపీ, కళాశాల సిబ్బంది

కొణిజర్ల, డిసెంబర్ 31: గ్రేస్ విద్యాసంస్థ అందిస్తున్న ఉచిత వసతితో కూడిన విద్యాసౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి సమాజం గుర్తించేలా ఎదగాలని ఏసీపీ ప్రసన్నకుమార్ సూచించారు. ఆదివారం గ్రేస్ చిల్డ్రన్ స్కూల్ బోర్డింగ్‌హాస్టల్‌లో జరిగిన నూతన దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూగ్రేస్ ద్వారా వందలాది మంది విద్యార్థులకు విద్యాబోధన కల్పించడం అభినందనీయమన్నారు. విద్యాసంస్థల చైర్మన్ ఎన్.జాకోబు మాట్లాడుతూ తమ సంస్థలోని పాఠశాల, కళాశాల, నర్సింగ్ విభాగాల ద్వారా 1810 మందికి హాస్టల్ వసతితో ఉచిత విద్యనందిస్తున్నట్లు తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆశ్రమ విద్యార్థులకు నూతన దుస్తులు అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎలిజిబెత్, శ్యామ్, వెంకట్, పుల్లారావు, శ్రీవేణు, వాణీ, కృష్ణయ్య పాల్గొన్నారు.

నేడు సాయి మందిరంలో ప్రత్యేక పూజలు

వైరా రూరల్, డిసెంబర్31 : వైరాలోని గండగలపాడు క్రాస్ రోడ్డు వద్ద ఉన్న సాయి మందిరంలో నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

రెండు జిల్లాల ప్రజలకు మంత్రి తుమ్మల శుభాకాంక్షలు

వైరా, నమస్తే తెలంగాణ, డిశెంబర్31: ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ప్రజలకు రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం వైరా రిజర్వాయర్ వద్ద మిషన్ భగీరథ పథకం ట్రైల్ రన్ కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్విచ్‌ఆన్ చేసి ప్రారంభించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్, జెడ్పీ చైర్మన్ గడిపల్లి కవిత, డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి తుమ్మల, పక్కన ఎమ్మెల్యే

మృతుల కుటుంబాలకు ఎంపీ పొంగులేటి పరామర్శ

కొణిజర్ల, డిసెంబర్ 31: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతిచెందిన లాలాపురం గ్రామానికి చెందిన యువకుడు దామా పూర్ణచంద్రరావు, దామా వెంకటనర్సమ్మ కుటుంబసభ్యులను ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సంతాపం, సానుభూతి వ్యక్తం చేసి కుటుంబసభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, రాయల పుల్లయ్య, తాల్లూరి చిన్నపుల్లయ్య, కోసూరి శ్రీను, కొనకంచి మోష, పరికపల్లి శ్రీను, యనగంటి కృష్ణ, దామా వీరయ్య, మద్దిన్ని నరేష్, తదితరులు ఉన్నారు.


పూర్ణచంద్రరావు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎంపీ


వెంకటనర్సమ్మ కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ఎంపీ

సాక్షరభారత్ కో-ఆర్డినేటర్ల వినతి

కామేపల్లి,డిసెంబర్31: వయోజనులను ,నిరాక్షరాస్యులకు అక్షర జ్ఞానాన్ని ఇచ్చి వెలుగులు నింపే సాక్షరబారత్ కో–ఆర్డినేటర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కారించాలని సాక్షరబారత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుముల రమేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కామేపల్లిలో విద్యావనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కో–ఆర్డినేటర్లకు గౌరవ వేతనాలను పెంచి వేతనాలను చెల్లించాలని,పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించి వారి ఆదుకోవాలని కోరారు.

నిరుపేద కుటుంబాలకు అండగా ఆర్యవైశ్యులు

వైరా రూరల్, డిసెంబర్ 31 : నిరుపేద కుటుంబాలకు ఆర్యవైశ్యులు ఆర్థిక చేయూతనందిస్తూ ఆదుకుంటున్నారని ఖమ్మం వర్తక సంఘం అధ్యక్షుడు కొప్పు నరేష్‌కుమార్ తెలిపారు. వైరాలోని శ్రీవాసవి కళ్యాణ మండప నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొప్పు నరేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై వాసవి కళ్యాణ మండపం నూతన అధ్యక్షునిగా నంబూరి మధు, ఉపాధ్యక్షునిగా పెరుమాళ్ళ కృష్ణమూర్తి, దొడ్డా సుధాకర్, మిట్టపల్లి నాగి, కార్యదర్శిగా అనుమోలు భాస్కర్‌రావు, కోశాధికారిగా నూకల ప్రసాద్‌రావులతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం జరిగిన సభలో కొప్పు నరేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నిరుపేదల కుటుంబాలకు వాసవి కళ్యాణ మండపాన్ని తక్కువ ధరలకు శుభకార్యాల కోసం ఇవ్వాలని కోరారు. వైరా వర్తక సంఘం అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు మాట్లాడుతూ వైరా వాసవి కళ్యాణ మండపం ధాతలు ఇచ్చిన విరాళాలతో అనేక సౌకర్యాలను కల్పించామన్నారు.ఈ మండపాన్ని అన్ని హంగులతో ఏసీ కళ్యాణ మండపంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ళ కృష్ణమూర్తి, నూకల వాసు, మిట్టపల్లి వినోద్, రాయల నాగేశ్వరరావు, పెనుగొండ ఉపేందర్‌రావు, మిట్టపల్లి శివ, కొదుమూరి భాగ్యలక్ష్మి, రాయల అన్నపూర్ణ, నాళ్ళ నాగేశ్వరరావు, వజినేపల్లి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.


ప్రమాణస్వీకారం చేస్తున్న వాసవి కళ్యాణ మండపం పాలకవర్గం

నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో
వెలుగులు నింపాలి : ఎమ్మెల్యే మదన్‌లాల్

వైరా, నమస్తే తెలంగాణ, డిసెంబర్31 : 2018 నూతన సంవత్సరం జిల్లాతో పాటు వైరా నియోజకవర్గంలోని ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ తెలిపారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయన నమస్తే తెలంగాణతో మాట్లాడుతూ ఖమ్మం జిల్లా, వైరా నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో వైరా నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.



పీహెచ్‌సీలో కేసీఆర్ కిట్ పంపిణీ


బాలింతకు కేసీఆర్ కిట్ అందజేస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది


కారేపల్లి,డిసెంబర్ 31: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం ప్రసవించిన మహిళకు వైద్య సిబ్బంది కేసీఆర్ కిట్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి యాస హన్మంతరావు మాట్లాడుతూ మండల పరిధి కొమ్ముగూడెం గ్రామానికి చెందిన పూసం విజయలక్ష్మికి కేసీఆర్ కిట్‌ను అందజేశామన్నారు. అదే విధంగా శిశువుకు విటమిన్ కే ఇంజెక్షన్, హెపటైటీస్ బి, బీసీజి, ఓపీవి ఇచ్చామన్నారు. గర్భిణులు ప్రభుత్వాసుపత్రులలోనే ప్రసవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, గంగ, జమున పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే మదన్‌లాల్ పర్యటన

కారేపల్లి రూరల్, డిసెంబర్ 31: వైరా ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్ సోమవారం కారేపల్లి మండలంలో పర్యటించనున్నట్లు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, జడ్పీటీసీ ఉన్నం వీరేందర్ తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే మదన్‌లాల్ చేతుల మీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమం మధ్యాహ్నం ఒంటి గంటకు కారేపల్లి తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే మదన్‌లాల్ చెక్కులు అందజేస్తారని పేర్కొన్నారు.

మండల ప్రజలకు శుభాకాంక్షలు

ఏన్కూరు, డిసెంబర్ 31 : నూతన సంవత్సరంలో మండల ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఏన్కూరు మార్కెట్ కమిటి చైర్మన్ భూక్యా సకృనాయక్ అన్నారు. ఆదివారం అయన ఇక్కడ మాట్లాడుతూ రైతుల కు పంటలు మరింత దిగుబడి జరగాలని కోరారు. వ్యవసాయ పరంగా ఏన్కూరు మండలంలో రైతులు కష్టపడి ఆధిక దిగుబడి సాధించేందుకు కృషి చేస్తున్నారని, భగవంతుడు అందరికి మంచి చేయాలని కోరారు.


భూక్యా సకృ నాయక్

కోటమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

కారేపల్లి రూరల్, డిసెంబర్ 31: ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేపట్టారు. వివిధ ప్రాంతాల నుంచి మొక్కుబడులు చెల్లించుకునేందుకు వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయప్రాంగణంలోని సత్రాలలో కార్యక్రమాలు నిర్వహించిన భక్తులు కోరిన కోర్కెలు తీర్చాలని వేడుకుంటూ కోటమైసమ్మతల్లికి మొక్కులు చెల్లించుకున్నారు.

విద్యుదాఘాతంతో విద్యార్థినికి గాయాలు

కొణిజర్ల, డిసెంబర్ 31: విద్యుదాఘాతంతో విద్యార్థినికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని మేకాలకుంటలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బాణోతు రేణుక అనే విద్యార్థిని కరెంట్ హీటర్ ద్వారా నీళ్లు కాగబెట్టేందుకు ప్రయత్నిస్తుండగా విద్యుదాఘాతానికి గురైనట్లు స్థానికులు పేర్కొన్నారు. ప్రస్తుతం రేణుక పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

సీడీపీవో గ్రాండ్ మోడల్ పేపర్

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

మెయిన్ నిపుణ తరువాయి

101. స్వధార్ గృహాల్లో వృద్ధ మహిళలు గరిష్ఠంగా ఎన్నేండ్ల వరకు ఉండొచ్చు?
1) ఐదేండ్లు 2) నాలుగేండ్లు
3) మూడేండ్లు 4) రెండేండ్లు

102. ఉజ్వల పథకం అమలు కోసం రాష్ర్టాలు ఎంత శాతం నిధులు భరించాల్సి ఉంటుంది?
1) 10 శాతం 2) 30 శాతం
3) 50 శాతం 4) 25 శాతం

103. POCSO చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2012, నవంబర్ 14 2) 2012, అక్టోబర్ 14
3) 2012, నవంబర్ 24 4) 2012, అక్టోబర్ 24

104. పూర్ణశక్తి కేంద్రాలను ఏ పథకం కింద ఏర్పాటు చేశారు?
1) సబల 2) ఉజ్వల
3) NMEW 4) POCSO ACT

105. NRHM ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2005, ఏప్రిల్ 12 2) 2005, ఏప్రిల్ 21
3) 2005, ఏప్రిల్ 24 4) 2005, ఏప్రిల్ 26

106. మొబైల్ వ్యాక్సిన్ సేవలు ప్రారంభించిన తొలి రాష్ట్రం?
1) తెలంగాణ 2) గోవా
3) హర్యానా 4) కర్ణాటక

107. కింది వాటిలో దేన్ని 'ఇంటర్నేషనల్ బిల్ ఆఫ్ రైట్స్ ఫర్ ఉమెన్'గా పిలుస్తారు?
1) CRC 2) CEDAW
3) UNDHR 4) RGSEAB

108. బాలబంధు పథకాన్ని ఎవరు అమలు చేస్తున్నారు?
1) మానవవనరుల అభివృద్ధి శాఖ
2) కుటుంబ, శిశు సంక్షేమ శాఖ
3) NCPCR 4) NCW

109. 'తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ప్రొటెక్షన్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్' అనే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2014, నవంబర్ 24 2) 2015, నవంబర్ 24
3) 2014, నవంబర్ 25 4) 2015, నవంబర్ 25

110. SJGSY పథకంలో ఎన్ని గ్రామీణాభివృద్ధి పథకాలను విలీనం చేశారు?
1) 5 2) 4 3) 6 4) 7

111. ఏ కమిటీ సూచనల మేరకు NRLM ను రూపొందించారు?
1) హషీమ్ కమిటీ 2) రామ్‌ధన్ కమిటీ
3) రాధాకృష్ణ కమిటీ 4) రంగరాజన్ కమిటీ

112. 'ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన' పథకం కింద శాశ్వత వైకల్యం కలిగినప్పుడు ఎంత మొత్తం చెల్లిస్తారు?
1) లక్ష 2) లక్షా యాభై వేలు
3) మూడు లక్షలు 4) 2 లక్షలు

113. కింది వాటిని సరిగా జతపర్చండి.
ఎ. గ్రామజ్యోతి 1. గంగదేవిపల్లి
బి. హరితహారం 2. చిలుకూరు
సి. మిషన్ కాకతీయ 3. సదాశివపేట
డి. పల్లె ప్రగతి 4. కొడిపల్లి
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-2, బి-1, సి-4, డి-3

114. కింది వాటిలో దేన్ని స్టెప్ మైగ్రేషన్ అంటారు?
1) తాత్కాలిక వలసలు 2) సుదీర్ఘ వలసలు
3) గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు
4) పట్టణాల నుంచి గ్రామాలకు వలసలు

115. అంతర్జాతీయ వలస విషయంలో ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్న దేశం?
1) చైనా 2) ఇండియా
3) ఆస్ట్రేలియా 4) బ్రెజిల్

116. దేశంలో అత్యధికంగా కనిపించే వలస రూపం ఏది?
1) రూరల్ టు అర్బన్ మైగ్రేషన్
2) అర్బన్ టు రూరల్ మైగ్రేషన్
3) ఇంటర్నేషనల్ మైగ్రేషన్
4) ఇంట్రా నేషనల్ మైగ్రేషన్

117. ఆల్కహాలిజం అనే పదాన్ని మొదటిసారి ఉపయోగించినది ఎవరు?
1) మాగ్నస్ హస్ 2) అబ్రహం మాస్లో
3) స్పెన్సర్ 4) కొలిన్స్

118. మద్యపానం సేవించేవారిని 5 రకాలుగా వర్గీకరించినది ఎవరు?
1) మాగ్నస్ హస్ 2) డాన్ కాహలన్
3) మార్షల్ 4) క్లిఫర్డ్ బీర్స్

119. కింది వాటిలో తీవ్రమైన ఆల్కహాల్ సేవనాన్ని గుర్తించండి?
1) α ఆల్కహాలిజం 2) β ఆల్కహాలిజం
3) ε ఆల్కహాలిజం 4) γ ఆల్కహాలిజం

120. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సారా వ్యతిరేక ఉద్యమం ఏ గ్రామంలో ప్రారంభమైంది?
1) కొడిపల్లి 2) గంగదేవిపల్లి
3) దూబగుంట 4) చౌటుప్పల్

121. స్కిల్ ఇండియా పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
1) 2015, నవంబర్ 2) 2014, నవంబర్
3) 2015, అక్టోబర్ 4) 2014, అక్టోబర్

122. 'ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన' నినాదం?
1) బెటర్ ఇండియా, బ్రైట్ ఇండియా
2) లెట్ అజ్ మేక్ ఇండియా, ద స్కిల్ క్యాపిటల్ ఆఫ్ ద వరల్డ్
3) యువ భారత్, నైపుణ్య భారత్
4) యువశక్తి, భారత శక్తి

123. అరిస్టాటిల్ మోడల్ ఆఫ్ కమ్యూనికేషన్‌లో లేని అంశం ఏది?
1) స్పీకర్ 2) స్పీచ్ 3) ఆడియన్స్ 4) సిగ్నల్

124. గ్రేప్‌వైన్ కమ్యూనికేషన్ అంటే ఏమిటి?
1) ఫార్మల్ కమ్యూనికేషన్
2) ఇన్‌ఫార్మల్ కమ్యూనికేషన్
3) వెర్బల్ కమ్యూనికేషన్
4) నాన్‌వెర్బల్ కమ్యూనికేషన్

125. కింది వాటిలో 3D ఉపకరణాన్ని గుర్తించండి?
1) ఏనుగు బొమ్మ 2) ఏనుగు పటం
3) ఏనుగు వీడియో 4) 1, 3

126. కింది వాటిని సరిగా జతపర్చండి.
ఎ. ఆత్మహత్య ఆలోచనలు 1. Social Group work
బి. మంచినీటి సమస్య 2. Social Action
సి. భూ నిర్వాసితులు 3. Community Organisation
డి. సూక్ష్మ పరపతి 4. Social Case Work
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-1, సి-4, డి-1
4) ఎ-2, బి-4, సి-1, డి-3

127. కింది వాటిలో వ్యక్తి సేవాపద్ధతి సూత్రం కానిది ఏది?
1) Rapport 2) Venalation
3) Communication 4) Acceptance

128. సంఘ సంక్షేమ కృషి లేదా శాస్త్రం అనేది?
1) ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం
2) సమస్యలకు పరిష్కారం చూపడం
3) సమస్యలకు శాస్త్రీయ పరిష్కారం చూపడం
4) పైవన్నీ

129. వ్యక్తిసేవా పద్ధతికి సంబంధించి 4 'P'లను తెలిపినది ఎవరు?
1) పెర్లమన్ 2) మేరీ రిచ్‌మండ్
3) హామిల్టన్ 4) ఫ్రెడ్‌లాండర్

130. సోషల్ డయాగ్నసిస్ అనే పదాన్ని మొదటిసారి ఉపయోగించినది ఎవరు?
1) పెర్లమన్ 2) మేరీ రిచ్‌మండ్
3) హామిల్టన్ 4) ఫ్రెడ్‌లాండర్

131. కింది వాటిలో సోషల్ కేస్‌వర్క్ టూల్స్‌ను గుర్తించండి?
ఎ. రెఫరల్ సేవలు బి. మంత్రణం సేవలు
సి. ప్రదర్శనలు డి. సమూహ చర్చలు
1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) ఎ, డి

132. సంఘ సంక్షేమశాస్త్రం ఎందుకు వృత్తిగా పరిగణించబడుతున్నది?
ఎ. కోడ్ ఆఫ్ ఎథిక్స్ ఉంది కాబట్టి
బి. శాస్త్రీయ పరిజ్ఞానంపై ఆధారపడి ఉంది కాబట్టి
సి. సమాజంలో దీని సేవలు అవసరం కాబట్టి
డి. వృత్తిపరమైన విలువలు పాటిస్తుంది కాబట్టి
1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
3) బి, సి 4) ఎ, సి, డి

133. సోషల్ కేస్‌వర్క్ ప్రాసెస్‌ను గుర్తించండి?
1) ఇన్‌టేక్ - డయాగ్నసిస్ - స్టడీ - ఎవాల్యేయేషన్ - ఇంటర్వెన్షన్
2) ఇన్‌టేక్ - ఇంటర్వెన్షన్ - స్టడీ - డయాగ్నసిస్ - ఎవాల్యుయేషన్
3) ఇన్‌టేక్ - స్టడీ - డయాగ్నసిస్ - ఇంటర్వెన్షన్ - ఎవాల్యుయేషన్
4) స్టడీ - ఇన్‌టేక్ - డయాగ్నసిస్ - ఇంటర్వెన్షన్ - ఎవాల్యుయేషన్

134. క్లైంట్ అంటే?
1) సమస్యల్లో ఉన్నవాడు
2) సమస్యల్లో ఉండి సోషల్‌వర్కర్‌ను సహాయం కోరినవాడు
3) వినియోగదారుడు 4) పైవన్నీ

135. సమూహ సేవ ప్రధాన తత్వాన్ని గుర్తించండి?
1) సమూహ అనుభవాల ద్వారా సమస్యలు తీర్చడం
2) చర్చల ద్వారా సమస్య పరిష్కారం
3) పోలీకల ద్వారా సమస్య పరిష్కారం
4) పైవన్నీ

136. ఇన్‌వాలెంటరీ గ్రూప్, వాలెంటరీ గ్రూప్ అనే భావనను తెలిపినది ఎవరు?
1) ఫెర్డినాండ్ టోనీస్ 2) సోర్కిన్
3) సాండర్సన్ 4) కూలే

137. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ వర్క్ అనేది ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1944 2) 1936 3) 1924 4) 1928

138. క్షేత్ర సిద్ధాంతాన్ని తెలిపినది ఎవరు?
1) హామిల్టన్ 2) జేమ్స్
3) కర్ట్‌లెవిన్ 4) మెకైవర్

139. కింది వాటిలో కమ్యూనిటీ ఆర్గనైజేషన్ ఎలిమెంట్ కానిది?
1) కమ్యూనిటీ ఆర్గనైజర్ 2) ఏజెన్సీ
3) క్లైంట్ 4) ఇండివిజువల్స్ ఇన్ గ్రూప్

140. 'వర్కింగ్ విత్ కమ్యూనిటీస్' అనే గ్రంథాన్ని రాసినది ఎవరు?
1) రాస్ 2) గాంగ్రేడ్
3) సురేష్ 4) సిద్ధిఖి

141. అల్మా-అటా డిక్లరేషన్ దేనికి సంబంధించినది?
1) ప్రాథమిక ఆంగ్లం 2) ప్రాథమిక సంరక్షణ
3) టీకాలు 4) పైవన్నీ

142. నల్లగొండ టెక్నిక్ దేనికి సంబంధించినది?
1) నీటిశుద్ధి పద్ధతి 2) కంపోస్ట్ తయారీ పద్ధతి
3) ఘన పదార్థాల నిర్వహణ పద్ధతి
4) ఇమ్యునైజేషన్ పద్ధతి

143. WHO ప్రకారం ఆరోగ్యం అనే నిర్వచనంలో భాగం కాని అంశం ఏది?
1) ఉద్వేగపరమైన అంశం
2) మానసికపరమైన అంశం
3) శారీరకపరమైన అంశం
4) సాంఘికపరమైన అంశం

144. పోలియో మెల్లిటస్‌కు కారణమయ్యే వైరస్ ఏది?
1) ఆర్బో వైరస్ 2) ఎంటిరో వైరస్
3) లెంటి వైరస్ 4) కరోనా వైరస్

145. 'ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్'ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2017 2) 2016 3) 2015 4) 2014

146. 'యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్'ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 1995 2) 1985 3) 2001 4) 2013

147. పెంటావాలెంట్ టీకాలో ఎన్ని సంక్రమణ వ్యాధులకు సంబంధించిన టీకాలు ఉంటాయి?
1) ఆరు 2) నాలుగు 3) మూడు 4) ఐదు

148. కిందివాటిలో విటమిన్ C దేనిలో అధికంగా లభిస్తుంది?
1) ఉసిరి 2) నిమ్మ 3) చింతపండు 4) బత్తాయి

149. ప్రైమరీ హెల్త్ సెంటర్ ఎంతమంది జనాభాకు ఆరోగ్య సేవలు అందిస్తుంది?
1) 20,000-30,000 2) 10,000-20,000
3) 5,000-10,000 4) 15,000-25,000

150. USHA అనే క్యాడర్ ఏ పథకంలో భాగంగా ఉన్నది?
1) NRHM 2) NUHM
3) IGNUY 4) NHM

సమాధానాలు

101-1	102-2	103-1	104-3	105-1	106-1
107-2	108-3	109-1	110-3	111-3	112-4
113-1	114-4	115-2	116-1	117-1	118-2
119-3	120-3	121-2	122-2	123-4	124-2
125-1	126-2	127-2	128-3	129-1	130-2
131-1	132-1	133-3	134-2	135-1	136-3
137-2	138-3	139-3	140-4	141-1	142-1
143-1	144-2	145-1	146-2	147-4	148-1
149-1	150-2.				

1. చంద్రయాన్-1 ప్రయోగాన్ని ఎప్పుడు నిర్వహించారు?
1) 2007 2) 2008 3) 2009 4) 2010

2. 4500- 5000 కిలోల బరువు ఉన్న ఉపగ్రహాలను సైతం ప్రయోగించగలిగే భారత అంతరిక్ష నౌక?
1) పీఎస్ఎల్వీ-XL 2) జీఎస్ఎల్వీ- మార్క్ I
3) జీఎస్ఎల్వీ- మార్క్ II 4) జీఎస్ఎల్వీ- మార్క్ III

3. సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రంలో పూర్తిస్థాయిలో ఎన్ని రాకెట్ లాంచింగ్ పాడ్‌లు ఉన్నాయి?
1) 1 2) 2 3) 3 4) 4

4. ఇప్పటి వరకు ఎన్ని జీఎస్ఎల్వీ ప్రయోగాలు నిర్వహించారు?
1) 7 2) 8 3) 9 4) 10

5. చుట్టు స్ట్రాప్ -ఆన్ మోటార్లు లేని పీఎస్ఎల్వీ కోర్ అలోన్ రూపం లిఫ్ట్ - ఆఫ్ సమయంలో బరువు ఎంత?
1) 294 టన్నులు 2) 320 టన్నులు
3) 230 టన్నులు 4) 630 టన్నులు

6. ఇస్రో ప్రయోగించిన జపాన్ ఉపగ్రహం?
1) టెక్సర్ 2) అజైల్
3) యూనిబ్రైట్ 4) ప్రొయిటరస్

7. కింది వాటిలో ఇస్రో ఇప్పటి వరకు ఏ దేశ ఉపగ్రహాలను ప్రయోగించలేదు?
1) అల్జీరియా 2) లక్సెంబర్గ్
3) అర్జెంటీనా 4) నైజీరియా

8. ఇస్రో ఇనర్షియల్ సిస్టం యూనిట్ ఎక్కడ ఉన్నది?
1) బెంగళూరు 2) అహ్మదాబాద్
3) తిరువనంతపురం 4) ముంబై

9. అంగారక కక్ష్యలోకి విజయవంతంగా మంగళ్‌యాన్ చేరినట్లు మొదట గుర్తించినది?
1) ఇండియన్ డీప్ నెట్‌వర్క్
2) కాన్‌బెర్రా డీప్ స్పేస్ నెట్‌వర్క్
3) నాసా డీప్ స్పేస్ నెట్‌వర్క్
4) యూరోపియన్ డీప్ స్పేస్ నెట్‌వర్క్

10. అంగారకుడిపై ప్రధానంగా ఏ వాయువును గుర్తిస్తే జీవ సంకేతాలకు సమాచారం లభించే అవకాశం ఉంటుంది?
1) అమ్మోనియా 2) మిథేన్
3) హైడ్రోజన్ 4) ఆక్సిజన్

11. చంద్రయాన్-1లో భాగంగా ఏ దేశానికి చెందిన పరికరం చంద్రుడిపై నీటి జాడలను గుర్తించింది?
1) భారత్ 2) అమెరికా
3) బెల్జియం 4) జర్మనీ

12. జీఎస్ఎల్వీ- మార్క్3 నౌక బరువు?
1) 294 టన్నులు 2) 409 టన్నులు
3) 630 టన్నులు 4) 750 టన్నులు

13. ఈశాన్య రాష్ర్టాల్లో అంతరిక్ష సేవలను విస్తరించే లక్ష్యంతో ఏర్పాటైన నార్త్ ఈస్టర్న్ స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ ఎక్కడ ఉన్నది?
1) యుమియం, మేఘాలయ 2) పాకియాంగ్, సిక్కిం
3) దిస్‌పూర్, అసోం 4) అగర్తల, త్రిపుర

14. క్రయోజెనిక్ ఇంజిన్‌లో వినియోగించే ప్రొపెల్లెంట్?
1) ద్రవ ఆక్సిజన్ 2) డైమిథైల్ హైడ్రోజన్
3) ద్రవ హైడ్రోజన్ 4) పాలిబ్యూటాడైఈన్

జవాబులు: 1-2, 2-1, 3-4, 4-2, 5-3, 6-3, 7-4, 8-3, 9-3, 10-2, 11-2, 12-2, 13-3, 14-1

Hurrah! We won the match

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

JUNIOR INTER ENGLISH

G Vivekananda
Narayana Group of Educational Institutions
Hyderabad



GRAMMAR

SILENT CONSONANTS

1) Kneel	2) Sight	3) Saw
4) Walk	5) Calm	6) Alms
7) Fight	8) Malign	9) Eight
10) Neighbour	11) High	12) Knees
13) Show	14) Hour	15) Frown
16) Answer	17) Dawn	18) Eighty
19) Soften	20) Night	21) Balm
22) Often	23) Foreign	24) Arms
25) Neighbour	26) Tomb	27) Dawn
28) Knife	29) Hour	
30) Column		
31) Wrote	32) Match	33) Hour
34) Poignant	35) Reign	36) Tomb
37) Laughter	38) Morning	39) Eight
40) Grow	41) Morning	
42) Growth	43) Down	
44) Neighbour	45) Warm	46) Saw
47) Custard	48) High	49) Chalk
50) Ought	51) Surprise	
52) Overwhelm	53) Tomorrow	
54) Yesterday	55) Sown	

PARTS OF SPEECH

1. She is the second Indian to achieve such a ranking, after Prakash Padukone in 1980, and the first Indian woman to do so
2. Though a bright student, Saina was unable to complete Intermediate as the grueling schedule left her with little time to attend classes.
3. Ah! It is raining heavily
4. It did not occur to the dear old lady that it' liberty entitled the passenger to walk down the middle of the road, it also entitled cabdriver to drive on the pavement ....
5. I don't want emissions to stay in the air ....
6. The two simplest and commonest words in any language are "yes" and "no".
7. Liberty is not a personal affair only, but' a social contract,
8. Children are a source of joy to the parents
9. Music draws the attention of everyone.
10. What do you mean?
11. Oh, don't be a fool.
12. Now take a look at me
13. Two other people saw you and started to talk
14. I left home, fairly early in life, as I wanted to pursue my studies in a different, larger town.
15. Ah. What a kingly jest was it to open they palm to a beggar to beg!
16. If I were to speak to my wife at home as carefully as I am speaking to you, she should think that I was going mad.
17. The teacher wrote something slowly on the board today.
18. Many people prefer to be takers rather than givers because they are selfish and greedy.
19. A multi facetedpersonality, Tagore was a writer, musician, painter and educationist.
20. It sounds simple but conveys a valuable message.
21. A little girl of just 12 tells us about a little old man's little game?
22. Yesterday afternoon, my mother took me up to London to see the dentist.
23. 'You've never forgotten what? 'my mother asked sternly.
24. At the tender age of eight, when most children of her age were still fast asleep, a little girl in Hyderabad would get up at 4 am.
25. In 2015 Saina was ranked No.1 in the world by the world Badminton Federation after she clinched the India open BWF super series.
26. A Child prodigy, Sarojini Naidu started writing poetry, early.
27. Sarojini Naidu was the first woman president of the Indian National congress.
28. Many people think that they would be happy if they had a lot of wealth.
29. The story traces the downfall of a man who is overcome by greed.
30. People quite often fight for the rights
31. On the Rule of the Road
32. We must prevent nature from saying farewell.
33. Let's firstly take part in the global debate.
34. "The medal is a short story that fills the reader with a sense of fear and suspense.
35. Almost four years have passed since the incident took place.
36. The rain in Spain Stays mainly in the plain
37. Viraj and mahaima loved each other
38. Whose is this book?
39. It is a costly dress
40. Simla is a cool place
41. There are many shops in our area
42. Parimala walked very fast to the office today
43. Jayakrishna calmliy entered the room
44. Come here now
45. Both srihan and srihith are fond of playing golf
46. He drinks neither tea nor coffee
47. I hurt myself
48. This is not my mobile
49. She is sick but active
50. Hurrah! We won the match

Mention the number of syllables in any four of the following words

1. family	2. Reign
3. One	
4. Alas	5. Natural
6. Greeting	7. Clearly
8. Arrive	9. Knit
10. Snow	11. Sharp
12. Perpetrate	13. Avidly
14. Relentless	15. Important
16. Pleasure	17. Freeze
18. Mould	19. Disconcerted
20. tournament	21. Friend
22. Eighteen	23. Synonym
24. Absolute	25. Agitate
26. Quick	27. Insolently
28. Knight	29. Tiger
30. Fuming	31. Measly
32. Googly	33. Moral
34. Ridiculous	35. Delightfully
36. mother	37. Friendly
38. Dictation	
39. Corporation	
40. Together	41. Moral
42. Praying	43. Arrive
44. Prepare	45. Widow
46. Forgo	47. Scrutiny
48. Stumping	49. Eye ball
50. Spurious	51. Staunch
52. Liberty	53. Friendliest

key

Silent consonants

1. Knee- k	2. Sight- gh
3. Saw- w	4. Walk- l
5. Calm- l	6. Alms- l
7. Fight- gh	8. Malign- g
9. Eight- gh	10. Neighbor- gh, r
11. High- gh	12. Knees- k
13. Show- w	14. Hour- h
15. Frown- w	16. Answer- w
17. Dawn- w	18. Eighty- gh
19. Soften- t	20. Hight- gh
21. Balm- l	22. Often- t
23. Foreigh- g	24. Arms- r
25. Neighbor- gh, r	26. Tomb- b
27. Dawn- w	28. Knife- k
29. Hour- h	30. Column- n
31.Wrote- w, e	32. Match- t
33. Hour- h	34. Poignant- n
35. Reign- g	36. Tomb- b
37. Laughter- gh, r	38. Morning- r
40. Eight- gh	41. Grow- w
42. Growth- w	43. Down- w
44. Neighbour- gh, r	45. Warm- r
46. Saw- w	47. Custard- r
48. High- gh	49. Chalk- l
50. Ought- gh	51. Surpise- r, e
52. Overwhelm- h	53. Tomorrow- w
54. Yesterday- y, r	55. Sown- w

PARTS OF SPEECH

1. She-Pronoun, Second - Adjective, in-preposition, and-Conjuction
2. Though - conjuction, Saina-Noun, left-verb, little-Adjective
3. Ah-Interjection, heavily-Adverb
4. Occur-verb, liberty-noun, down-preposition, middle-Adjective, on-preposition
5. want-verb, in-preposition
6. commonest-Adjective, language-noun
7. Affair-noun, But-conjuction
8. Are-verb
9. Draws-verb, everyone-pronoun
10. You-pronoun
11. Fool-Adjective
12. Now-Adverb
13. Two-Adjective and-conjuction
14. Home-noun, in-preposition, wanted-verb, larger-Adjective
15. Ah-interjection, kingly.......-Adverb, was-verb
16. were-verb, at-preposition, as-conjuction, you-pronoun, mad-Adject
17. wrote-adjective, slowly-adverb, today-Adverb
18. Many-pronoun, prefer-verb, rather-Adverb, because-conjuction selfish-Adjective
19. Faceted-Adjective, personality-noun, musician-noun
20. Sounds-verb, Simple-Adjective, conveys-verb, valuable-Adjective
21. Just-Adjective, about-preposition, little-Adjective
22. yesterday-Adverb, my-adjective, See-verb
23. Never-adverb, what-pronoun, my-adjective, sternly-adverb
24. Tender-Adjective, most-adverb, still-adverb, asleep-adjective
25. Ranked-verb, world-noun, clinched-verb
26. prodigy-noun, poetry-noun, early-adverb
27. first-Adjective, woman-noun
28. many-adverb, think that-verb, if-conjuction, wealth-noun
29. downfall-noun, who-pronoun, overcome-verb
30. quite often-adverb, the-adjective
31. on-preposition, rule-noun
32. must-verb, nature-noun, farewell-noun
33. firstly take-adverb, global-noun
34. short-adjective, fills-verb, with-preposition, fear-verb
35. Almost-Adjective, passed-verb, incident-noun
36. rain-noun, spain stays mainly-adverb, plain-noun
37. Each other-adverb
38. whose-pronoun
39. costly-adverb
40. cool-adjective
41. many-adverb
42. very fast-adverb today-noun
43. calmiy-Adverb
44. here now - adverb
45. both-pronoun, and-conjuction
46. neither-conjuction, nor-conjuction
47. myself-pronoun
48. This-pronoun
49. but-conjuction
50. Hurrah!-Interjection

Syllables

1. family-3	2. reign-3
3. One-1	4. Alas-2
5. Natural-3	6. Greeting-2
7. Clearly-2	8. Arrive-2
9. Knit-1	10. Snow-1
11. Sharp-1	12. Perpetrate-4
13. Avidly-3	14. Relentless-3
15. Important-3	16. Pleasure-2
17. Freeze-1	18. Mould-1
19. Disconcerted-4	
20. tournament-3	
21. Friend-1	22. Eighteen-2
23. Synonym-3	24. Absolute-3
25. Agitate-3	26. Quick-1
27. Insolently-4	28. Knight-1
29. Tiger-2	30. Fuming-2
31. Measly-2	32. Googly-2
33. Moral	
34. Ridiculous-4	
35. Delightfully-4	36. mother-2
37. Friendly-2	38. Dictation-3
39. Corporation-4	40. Together-3
41. Moral-2	42. Praying-2
43. Arrive-2	44. Prepare-2
45. Widow-2	46. Forgo-2
47. Scrutiny-3	48. Stumping-2
49. Eye ball-2	50. Spurious-3
51. Staunch-1	52. Liberty-3
53. Friendliest-3	

సత్తుపల్లి

ntnews.com ntkhammam.com

సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు పిడమర్తి నూతన సంవత్సర శుభాకాంక్షలు



సత్తుపల్లి, నమస్తే తెలంగాణ / తల్లాడ, డిసెంబర్ 31 : సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర ఎస్సీకార్పొరేషన్ చైర్మన్, టీఆర్ఎస్ సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి పిడమర్తి రవి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని ప్రజలు నూతన సంవత్సరంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. నూతన ఆశయాలు, ఆలోచనలతో ముందుకు సాగాలని కోరారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

వేంసూరు, డిసెంబర్ 31 : మండలంలోని లింగపాలెంలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను ఆదివారం అందించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారిణి షఫీయా, వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ పశువులకు టీకాలను వేశారు. గాలికుంట వ్యాధి బారిన పడకుండా పశువులకు టీకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, ఈ టీకాల పాల దిగుబడికి ఎటువంటి నష్టం కలగదని గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రులను పరామర్శించిన పిడమర్తి



పెనుబల్లి, డిసెంబర్ 31 : మండలపరిధిలోని రామచంద్రరావు బంజరు గ్రామానికి చెందిన మహిళలకు ఆటో ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో వారిని ఖమ్మం వైద్యశాలలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ఆదివారం పరామర్శించారు. డీసీహెచ్ఓ మదన్‌సింగ్‌ను క్షతగాత్రుల యొక్క ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. క్షతగాత్రులు ఎవరూ అధైర్యపడవద్దని, అన్ని విధాలుగా ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారికి తెలిపారు. అనంతరం పేరుపేరున పరామర్శిస్తూ విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.

పెనుబల్లి మీ సేవకు రాష్ట్రస్థాయి అవార్డు



అవార్డు అందుకుంటున్న మీసేవా నిర్వాహకుడు

పెనుబల్లి, డిసెంబర్ 31 : మీసేవా నిర్వహణలో జిల్లాలో ప్రథమంగా నిలవడంతో రాష్ట్రస్థాయిలో అవార్డును లక్ష్మణ్ మీసేవా నిర్వాహకులు వెంకటరమణ అందుకున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన బ్యాంకుల సర్వీసుకు గాను జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. దీంతో రాష్ట్రస్థాయిలో అవార్డును అందించారు. అవార్డుతో పాటు నగదును బహుమతిగా అందించడం జరిగింది. ఈ అవార్డును ఈఎస్‌డీ కమిషనర్ జీటీ.వెంకటేశ్వరరావు, సీఎస్‌టీ కంపెనీ వారి చేతుల మీదుగా అందించడంతో డిపార్టుమెంట్ ధ్రువపత్రాన్ని అందించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ఇంకా విశిష్టమైన సేవలందించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిపార్టుమెంటల్ ప్రతినిధులు ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపెంట భూముల కొలత ప్రారంభం



కరాలపాడులో సర్వే చేస్తున్న బృందం

పెనుబల్లి : ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న తాళ్లపెంట రెవెన్యూ భూములను జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఆదివారం సర్వే బృందం కొలతలు ప్రారంభించింది. తాళ్ళపెంట రెవెన్యూపరిధిలో 356పైబడి ఉన్న సర్వే నెంబర్లలో సుమారు 1000 ఎకరాలు నెంబర్లలో మార్పులు, చేర్పులు ఉన్నాయని గుర్తించడంతో యథాస్థితిలో రైతులను సర్వే నెంబర్లు ఇచ్చేందుకు సర్వే చేపట్టింది. ఈ సర్వేను సర్వేయర్లు లక్ష్మీకుమారి, ఈశ్వరి, నాగు, ప్రసాదరెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎంపీ పొంగులేటి

తల్లాడ, డిసెంబర్ 31 : మండలంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పలువురు కుటుంబాలను ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం పరామర్శించారు. ముందుగా మండలంలోని మల్లవరంలో మాజీసర్పంచ్ కటికి లక్ష్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన భార్య బిచ్చమ్మను ఓదార్చి ధైర్యంగా ఉండాలన్నారు. అనంతరం మండల పరిధిలోని నారాయణపురంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన గొడుగునూరి అంకిరెడ్డి, గొడుగునూరి సంజీవరెడ్డి, కొట్టేటి వెంకటరెడ్డి కుటుంబాలకు వెళ్లి వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అధైర్యపడవద్దని, అండగా ఉంటానని సూచించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు, దిశాకమిటీ సభ్యులు మట్టా దయానంద విజయ్‌కుమార్, రైతుసమన్వయ సమితి మండల కన్వీనర్ యరమల వెంకటేశ్వరరెడ్డి, నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, దుగ్గిదేవర వెంకట్‌లాల్, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, బద్ధం కోటిరెడ్డి, బెల్లంకొండ శ్రీనివాసరావు, మేడి సీతరాములు, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, కొట్టేటి జనార్ధన్‌రెడ్డి, దుండేటి కేశవరెడ్డి, జీ.వీ.ఆర్., నారపోగు వెంకట్, తదితరులు పాల్గొన్నారు.







మల్లవరంలో కటిక లక్ష్మయ్య భార్యను పరామర్శిస్తున్న పొంగులేటి, వెంకటరెడ్డి కుటుంబసభ్యులను ఓదార్చుతున్న ఎంపీ, అంకిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీ

సంబురంగా నూతన సంవత్సర వేడుకలు

సత్తుపల్లి, నమస్తే తెలంగాణ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మహిళలు తమ ఇంటి ఎదుట రంగవల్లులు తీర్చిదిద్దేందుకు ఆయా దుకాణాల వద్ద రంగులను కొనుగోలు చేసేందుకు బారులు తీరారు. అదేవిధంగా నూతన సంవత్సరం కేక్‌ను కట్ చేసేందుకు స్వీటు షాపుల వద్ద యువత పెద్దఎత్తున కేక్‌లను కొనుగోలు చేశారు. ఉదయం నుంచే 2017 చివరి రోజు ఆదివారం కావడంతో యువకులు కేరింతలు కొడుతూ తమ వాహనాలపై చక్కర్లు కొట్టారు. నూతన సంవత్సరంలో అన్ని శుభాలే కలుగాలని కోరుకుంటూ మిత్రులు, బంధువులకు శుభాకాంక్షలు తెలుపుకుంటూ సందడి చేశారు. చివరి రోజు సెలవు దినం కావడంతో పట్టణంలో వాణిజ్య, వ్యాపార సముదాయాలన్నీ సందడిగా మారాయి.



ఎస్ఐ గజ్జల నరేష్



తుమాటి శ్రీనివాసరావు

వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

పెనుబల్లి : నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్న సమయంలో అందరూ కుటుంబ సభ్యులతో ప్రశాంత వాతావరణం గడపాలని, ఇంటి వాతావరణమే ఆహ్లాదకరమైన వాతావరణం, ఆరోగ్యమైన వాతావరణమని తహసీల్దార్ శ్రీనివాసరావు, వీఎం బంజరు ఎస్ఐ నరేష్‌లు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చే కానుకే పక్కా భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమమని ఆయన అన్నారు. అనంతరం ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ.. నూతన సంవత్సర వేడుకల్లో యువకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠినమైన చర్యలుంటాయని హెచ్చరించారు.



రంగులు కొనుగోలు చేస్తున్న మహిళలు

ఆల్‌మేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఏసీపీ

సత్తుపల్లి టౌన్ : ఆల్ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం కల్లూరు ఏసీపీ భల్లా రాజేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక ఏసీపీ కార్యాలయంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. క్యాలెండర్ తయారు చేసిన ఆల్‌మేవా సంఘం బాధ్యులను అభినందించారు. కార్యక్రమంలో సంఘం డివిజన్ అధ్యక్షులు ఎస్‌కే.భాషావలీ, ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ మజీద్, కమిటీ అధ్యక్షులు రఫీ, 10వ వార్డు కౌన్సిలరు రఫీ, అయూబ్ పాషా, జహీర్ పాషా, వసీం ఖాన్, నసీరుద్దీన్, గౌస్, దస్తగిరి, సర్ఫరాజ్, సత్తార్, బద్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



ఆల్‌మేవా క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఏసీపీ

టీఎస్‌యుటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ... టీఎస్‌యుటీఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, ప్యాకెట్ బుక్కలను ఆదివారం మండల విద్యాధికారి రాములు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చెరుకు శ్రీనివాసరావు, కే.వెంకటేశ్వరరావు, రాజేశ్వరరావు, ఉమమహేశ్వర రెడ్డి, అశోకచక్రవర్తి, మధుసూదన్‌రావు, సుబ్బలక్ష్మీ, మట్టపర్తి శ్రీనివాసరావు, రాహుల్ పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ


వేంసూరు : మండలంలోని లింగపాలెంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2018 క్యాలెండర్‌ను హరిహరక్షేత్రంలో ఆదివారం సంఘం అధ్యక్షులు రాంపల్లి వీరాచారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలని, సంఘం తరుపున పేదవారికి సేవలందించేందుకు సభ్యులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి ముష్టిబండ మోహనచారి, కోశాధికారి రాంపెల్లి రామాచారి, ఉపాధ్యక్షులు రంగు రామాచారి, సహాయ కార్యదర్శి పెరికలపాటి శ్రీనివాసచారి పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో సమాచార హక్కు చట్టం అమలు కోసం కమిషనర్‌కు వినతి

తల్లాడ : దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో సమాచార హక్కు చట్టం 2005 అమలు చేయాలని కోరుతూ.. కేంద్ర సమాచార కమిషనర్‌కు స్థానిక యువకులు స్మార్ట్‌ఫోన్ల ద్వారా వినతులు పంపించారు. దాసరివీరభద్రరావు యూత్‌క్లబ్, ఐడియా సేవాసంస్థల ఆధ్వర్యంలో ఆదివారం తల్లాడలోని గ్రామీణ వికాస బ్యాంకు వద్ద యువకులు ఈ-మెయిల్ ద్వారా కేంద్ర సమాచార కమిషనర్ శ్రీధర్‌కు మెయిల్ పంపించారు. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 12 ఏళ్లు అవుతున్నప్పటికీ దేశంలోని అనేక ప్రభుత్వరంగ బ్యాంకుల్లో సమాచార హక్కు చట్టం అమలుకు నోచుకోవడం లేదని, 4(1)(బీ) ప్రకారం సంబంధిత బ్యాంకు ఉద్యోగుల వివరాలతో కూడిన 17 అంశాల సమాచారం ప్రదర్శించాల్సి ఉన్నప్పటికీ అమలు కావడం లేదని వినతుల్లో పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ క్లబ్ సేవాసంస్థ అధ్యక్షుడు దుగ్గిదేవర అజయ్‌కుమార్, గుడిపల్లి సైదులు, గాదే కృష్ణారావు, దుగ్గిదేవర ముత్యాలరావు, గాదే విష్ణు, మేడి రామారావు, పైళ్ల పుల్లయ్య, దాసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మండల పరిధిలోని నరసింహారావుపేటలో మొక్కపోచమ్మ తల్లి మహాజాతరను ఆదివారం కన్నులపండుగగా నిర్వహించారు. గ్రామస్తులందరూ బోనాలతో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. -తల్లాడ



పోలీసు అధికారులకు ఘనంగా సన్మానం

సత్తుపల్లి రూరల్ : సత్తుపల్లి ఎస్ఐగా పనిచేస్తున్న వసంత్‌కుమార్ సీఐగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆదివారం ఫుట్‌పాత్ వ్యాపారుల సంఘం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం బాధ్యులు ఆదినారాయణ మాట్లాడుతూ.. వసంత్‌కుమార్ రాజకీయాలకు అతీతంగా పనిచేసి అందరి మన్ననలను పొందారని, సమర్ధవంతంగా పనిచేశారని కొనియాడారు. అదే విధంగా పట్టణ సీఐ మలిశెట్టి వెంకటనర్సయ్యను కూడా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రాజు, డీఎన్.చారి, చెన్నారావు, శైలజ, సుబ్బరాజు, సత్యనారాయణ, పవన్, యాసిర్, శ్రీనివాసరాజు, రామారావు, నరేష్, సురేష్ పాల్గొన్నారు.

హ్యాపీ న్యూఇయర్

కొత్త సంవత్సరానికి స్వాగతం.. సుస్వాగతం...

ఆనందోత్సాహాలతో 2018 అడుగు..



ఖమ్మం నగరంలో కళకళలాడుతున్న స్వీట్ షాపులు



చిన్నారులకు స్వీట్లు తినిపిస్తున్న ఏసీపీ గణేష్..

ఖమ్మం కల్చరల్ డిసెంబర్31 : కాలచక్రం గిర్రున తిరిగింది.. 2017 ఇట్టే గడిచిపోయింది.. గత ఏడాది ప్రధానంగా తెలుగు అక్షరానికి పట్టం కట్టింది.. ప్రపంచ తెలుగు మహాసభలతో తెలంగాణ యాస, భాష వినుతి కెక్కించిన 2017 సాహితీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది.. కష్ట సుఖాలు.. మంచి చెడులు... తీపి, చేదు అనుభవాలతో ఏడాదంతా నవరసాల భావాలతో మిళితమై కాలగర్భంలో కలిసిపోయింది.. గత వత్సరానికి హార్థికంగా గుడ్‌బై చెప్పేశాం... ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో తులతూగడానికి 2018 వత్సరం సంకేతమై, మరిన్ని విజయాలకు సంకేతం కానుంది.. మంచి, చెడుల మిశ్రమంతో 2017 వత్సరానికి ఆనందభాష్పాలతో వీడ్కోలు పలికాం.. 2018 కొత్త సంవత్సరానికి ఆనందంగా స్వాగతం పలుకుతున్నాం.. జిల్లావ్యాప్తంగా ప్రజలు ఆదివారం అర్ధరాత్రి నుంచి జరుపుకున్న సంబరాలు అంబరాన్నంటాయి. ప్రజలంతా నూతన సంవత్సరంలో కొత్త పేజీని ఉత్సాహంగా తెరిచారు. కొంగొత్త ప్రణాళికలతో, ఆశలు, ఆశయాలతో ఎన్నో కలలతో కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. నూతన సంవత్సర శుభాకాంక్షలకు గ్రీటింగ్స్‌కు ఆదరణ తగ్గి, సోషల్ మీడియా హల్‌చల్ చేసింది.. వాట్సాప్, ఈమెయిల్స్, ఫేస్‌బుక్‌ల ద్వారానే అధికంగా బంధువులు, స్నేహితులు, సన్నిహితులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకుని ఆనందోత్సాహాలను పంచుకున్నారు. ఆదివారం రాత్రి నుంచి జిల్లావ్యాప్తంగా పలు చోట్ల నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు.

స్వీట్ షాపులు.. వస్త్ర దుకాణాలు బిజీ బిజీ..

కొత్త సంవత్సర రాక సందర్భంగా జిల్లావ్యాప్తంగా స్వీట్ షాపులు, వస్త్ర దుకాణాలు కొనుగోలుదారులతో కిక్కిరిశాయి. తగ్గింపు ధరలతో స్వీట్లు, కేక్‌లు, బొకేలతో పలు దుకాణదారులు వినియోగదారులను ఆకట్టుకున్నారు. వీటితో పాటు బంగారం ఆభరణాల షోరూంలు వినియోగదారులతో సందడి చేశాయి.. జిల్లా కేంద్రంలో జడ్పీ సెంటర్, వైరారోడ్, మయూరిసెంటర్, గాంధీచౌక్‌లో గల పలు దుకాణాలు క్రయ విక్రయాలతో కిటకిటలాడాయి..

అంతటా సందడే సందడే...

పలు స్వచ్ఛంద సంస్థలు, రోటరీక్లబ్, వాసవీ క్లబ్, విద్యాలయాలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ కృష్ణచైతన్య ఆధ్వర్యంలో చిన్నారులు కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.

రోటరీ క్లబ్ ఆఫ్ స్తంభాద్రి ఆధ్వర్యంలో...

రోటరీ క్లబ్ ఆఫ్ స్తంభాద్రి ఆధ్వర్యంలో నగరంలోని సీక్వెల్ పార్క్ స్ట్రీట్‌లో ఆటపాట నిర్వహించారు. యోగా, డీజేషో, ఎరోబిక్స్, పెయింటింగ్, పలు ఆటలు, పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ గణేష్ ముఖ్య అతిథిగా హాజరైన చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్, క్లబ్ అధ్యక్షుడు కురువెళ్ల ప్రవీణ్‌కుమార్, పుల్లఖండం సురేష్, తుమ్మలపూడి భూషన్, పాలవరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అక్షరానికి అనంత కీర్తి 2017...



ప్రపంచ తెలుగు మహాసభలతో తెలుగు అక్షరానికి అనంత కీర్తినందించింది. తెలంగాణ తెలుగు ఘనకీర్తిని చాటింది. ఈస్ఫూర్తితో 2018 మరింత తెలుగు తేజోప్రభను సొబగును కొనసాగించాలి. గత సంవత్సరం వర్తమాన లక్ష్యాలను నిర్దేశిస్తోంది. నూతన సంవత్సర వేళ, మరింత ఉన్నత లక్ష్యాలతో తెలుగు అక్షరాన్ని దేదీప్యం చేయాలి.

–అట్లూరి వెంకటరమణ, కవి

టార్గెట్‌కు ముందుగానే భగీరథ నీరు

- నిర్మాణంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు మొదటి స్థానం
- ప్రతీ ఇంటికి తాగునీరు అందించడమే సీఎం కేసీఆర్ ధ్యేయం
- 2018 ఉగాది నాటికి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో ప్రతీ ఇంటికి తాగునీరు
- రెండు జిల్లాల్లో 32లక్షల మందికి మంచినీరు సరఫరా
- పాలేరు, వైరా, గోదావరి సెగ్మెంట్‌లలో పూర్తయిన పనులు..
- ప్రపంచంలోనే వినూత్నమైన ప్రత్యేకమైన మిషన్ భగీరథ
- రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- వైరాలో భగీరథ ట్రయల్ రన్‌ను ఎమ్మెల్యే మదన్‌లాల్‌తో కలిసి ప్రారంభించిన మంత్రి తుమ్మల



మిషన్ భగీరథ ట్రయల్‌రన్‌ను స్విచ్‌ఆన్ చేసి ప్రారంభిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

వైరా, నమస్తే తెలంగాణ, డిసెంబర్31 : నిర్దేశించిన లక్ష్యాని కంటే ఏడాది ముందుగానే రాష్ట్రంలో, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతీ ఇంటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీరు సరఫరా చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ విశేష కృషి చేస్తున్నారని రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. వైరా రిజర్వాయర్ గుట్టలపై నిర్మించిన మిషన్ భగీరథ ట్రయల్‌రన్‌ను ఆదివారం ఎమ్మెల్యే మదన్‌లాల్‌తో కలిసి మంత్రి తుమ్మల ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడారు. మిషన్ భగీరథ అద్భుత పథకం అన్నారు. ప్రభుత్వం భగీరథ ద్వారా ప్రతీ ఇంటికి నల్లా నీరు అందించాలనే సదుద్దేశ్యంతో పనిచేస్తుందన్నారు. 2019 ఉగాది నుంచి ప్రతీ ఇంటికి నల్లా నీరు అందించాలని ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యంగా పెట్టుకున్నారని పేర్కొన్నారు. అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లక్ష్యాని కంటే ఏడాది ముందుగానే మిషన్ భగీరథ పథకాల నిర్మాణాలను పూర్తి చేశామన్నారు. కేసీఆర్ భగీరథ ప్రయత్నంతో 2019 కల్లా త్రాగు నీరు ప్రతి ఇంటికి అందిస్తామని శబధం చేశారని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో 2018 ఉగాది నాటికే భగీరథ నీరు అందించనున్నామన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు భగీరథ నిర్మాణంలో నెంబర్‌వన్ స్థానంలో ఉన్నాయన్నారు. డిసెంబర్‌లో వైరా, పాలేరు, గోదావరి సెగ్మెంట్‌లలో భగీరథ ట్రయల్‌రన్ ప్రాంభించామన్నారు. ట్యాంక్‌ల నిర్మాణం పూర్తయిన తర్వాత 2018 ఉగాది నుంచి ప్రతీ ఇంటికి స్వచ్ఛమైన మంచినీరు అందిస్తామన్నారు. రెండు జిల్లాల్లో సుమారు 32లక్షల మంది ప్రజలకు మంచినీరు అందిస్తున్నామన్నారు. పాలేరు సెగ్మెంట్‌లో ఏడు మండలాలతో పాటు ఖమ్మం కార్పొరేషన్ కలుపుకొని 370 గ్రామాలకు మంచినీరు అందించేందుకు రూ.578 కోట్లతో ఈపథకాన్ని పాలేరులో నిర్మించామన్నారు. వైరా సెగ్మెంట్‌లో 11 మండలాలతో మధిర మున్సిపాలిటీతో కలుపుకొని 462 గ్రామాలకు మంచినీరు అందించేందుకు వైరా రిజర్వాయర్ వద్ద రూ.730కోట్లతో నిర్మించామన్నారు. గోదావరి సెగ్మెంట్‌లో 22మండలాలకు ఐదు మున్సిపాలిటీలతో పాటు 1816 గ్రామాలకు మంచినీరు అందించేందుకు రూ.2250కోట్లతో మిషన్ భగీరథ పథకాన్ని నిర్మించామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా మిషన్ భగీరథ ట్రయల్‌రన్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రపంచంలోనే మిషన్ భగీరథ వినూత్నమైన కార్యక్రమం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తాగునీరు, సాగునీరుకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రతిఒక్కరూ అండగా ఉండాలన్నారు. ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. వైరా రిజర్వాయర్ గుట్టలపై ఉన్న పథకం నుంచి 11 మండలాలకు మంచినీరు అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహాయ, సహకారాలతో భగీరథ పథకం త్వరితగతిన పూర్తయిందన్నారు. ప్రభుత్వ పథకాలతో అర్హులైన ప్రతీ కుటుంబానికి లబ్ధి చేకూరుతుందన్నారు. ఫ్లోరైడ్‌రహిత రాష్ట్రంగా తెలంగాణను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం భగీరథ ద్వారా మంచినీరు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత, డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, జడ్పీటీసీ బొర్రా ఉమాదేవి, వైస్ ఎంపీపీ తన్నీరు జ్యోతి, ఎంపీటీసీలు మచ్చా వెంకటేశ్వరరావు, ముళ్ళపాటి సీతారాములు, సోమవరం(వైరా) సర్పంచ్ బానోత్ వాలి, వైరా ఏసీపీ దాసరి ప్రసన్నకుమార్, సీఐ నాయుడు మల్లయ్యస్వామి, వైరా, తల్లాడ ఎస్సైలు తాండ్ర నరేష్, మేడా ప్రసాద్, టీఆర్ఎస్ నాయకులు వనమా విశ్వేశ్వరరావు, కట్టా కృష్ణార్జున్‌రావు, గుత్తా వెంకటేశ్వరరావు, భగీరథ ఎస్సీ శ్రీనివాస్, ఈఈలు శ్యాంరావు, గిరిధర్, సుభాష్‌నందన్‌రెడ్డి, డీఈలు వాణిశ్రీ, నవీన్, ఏఈ సాయి, వైరా తహసీల్దార్ కోట రవికుమార్, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ నర్సింహారావు, ఎంపీడీవో బైరు మల్లేశ్వరి పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలకు ఘనస్వాగతం

వైరాలో భగీరథ ట్రయల్‌రన్‌ను ప్రారంభానికి వచ్చిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఎమ్మెల్యే మదన్‌లాల్‌తో పాటు టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్చం అందించి ఘనస్వాగతం పలికారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్‌ర్యాలీలో మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే మదన్‌లాల్ బుల్లెట్ నడిపారు. వైరా రిజర్వాయర్ వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆర్‌డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం భగీరథ పథకం వద్ద ఉన్న పర్యాటక ప్రాంతాన్ని మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు, వనమా విశ్వేశ్వరరావు, కట్టా కృష్ణార్జున్‌రావు, గుత్తా వెంకటేశ్వరరావు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇరుపార్శపు భాస్కర్‌రావు, కస్తాల నాగకోటేశ్వరరావు, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు మచ్చా నర్సింహారావు, టీఆర్ఎస్ వైరా పట్టణ అధ్యక్షుడు తన్నీరు నాగేశ్వరరావు, ఆత్మ చైర్మన్ బోడపోతుల బాబు, కొణిజర్ల టీఆర్ఎస్ మండల అధ్యక్షులు వై.చిరంజీవి, నాయకులు పెరుమాళ్ళ కృష్ణమూర్తి, మండేపూడి సత్యనారాయణ, చింతనిప్పు కరుణాకర్, నూకల ప్రసాద్, మిట్టపల్లి సత్యంబాబు, సూర్యదేవర శ్రీధర్, షేక్ పాషా, దొంతబోయిన వెంకటేశ్వర్లు, చక్రీ, గుజ్జర్లపూడి దేవరాజు, ఆకుల ప్రసాద్, మాదినేని సునీత, మాదినేని ప్రసాద్, తన్నీరు కిషోర్, పారుపల్లి నాగేశ్వరరావు, శ్రీనాధుని గిరి, సామాల భాస్కర్‌రెడ్డి, వేల్పుల శౌరి, మన్నెం యాదయ్య, శీలం కృష్ణారెడ్డి, మేడూరి రామారావు, మారబోయిన ఏడుకొండలు, దొంతబోయిన వెంకటనారాయణ, బండారు తిరపతిరావు, చల్లా మోహన్‌రావు, బత్తుల లింగారావు, ఆళ్ళ వెంకట్రావు, జుజ్జూరి వెంకటనారాయణ, వెంపటి చంద్రశేఖర్, శనగ ప్రమోద్‌కుమార్, కన్నెగంటి హుస్సేన్, పూర్ణకంటి రామారావు, మెండెం ఇస్సాక్‌బాబు, మెండెం క్రిష్ణంరాజు, షేక్ మదార్‌సాహెబ్, కొమర్నేని వెంకటేశ్వరరావు, శీలం కృష్ణచైతన్యరెడ్డి, కొల్లి బేబి, కారుకొండ బోసు, చింతనిప్పు శ్రీనివాసరావు, తడికమళ్ళ నాగేశ్వరరావు, వాసిరెడ్డి విద్యాసాగర్‌రావు,పొట్టపల్లి నాగేశ్వరరావు, దొంతబోయిన శ్రీనివాసరావు,పగడవరపు పుల్లారావు, గుమ్మా వీరప్ప, పయ్యావుల హరి, బానోత్ క్రిష్ణ, ఏలూరి నర్సింహారావు, తాతానిర్మల, పమ్మి తిరుమలరావు, దగ్గుపాటి సత్యనారాయణ, పరుచూరి రామారావు, పరుచూరి కోటేశ్వరరావు, శెట్టుపల్లి శ్రీనివాసరావు, జోనెబోయిన వెంకటేశ్వర్లు, గాలం రామారావు, సయ్యద్ నన్నేసాహెబ్, షేక్ కౌసర్, సయ్యద్ అన్వర్, కొణతాలపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల, పక్కన ఎమ్మెల్యే మదన్‌లాల్



ద్విచక్ర వాహన ర్యాలీలో పాల్గొన్న మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే మదన్‌లాల్

ఎన్నికల నాటికి ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు

- నూతన సంవత్సర కానుకగా 24 గంటల విద్యుత్
- రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల



సభలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల వేదికపై ఎంపీ పొంగులేటి, జడ్పీ చైర్‌పర్సన్ కవిత, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి, విత్తన సంస్థ చైర్మన్ కొండబాల, డీసీసీబీ చైర్మన్ మువ్వా

కల్లూరు, డిసెంబర్ 31 : రానున్న శాసనసభ ఎన్నికల సమయానికి ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తుందని, నూతన సంవత్సరం నుంచి 24 గంటల నిరంతర విద్యుత్ అందించబోతున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పోచవరం గ్రామంలో ఆత్మ చైర్మన్ కట్టా అజయ్‌బాబు, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూ.55లక్షలతో నిర్మించిన సొసైటీ నూతన భవనం, గోడౌన్ ప్రారంభానికి మంత్రి తుమ్మలతో పాటు ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత, డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబులు పాల్గొని ప్రారంభించారు. ముందుగా మంత్రి తుమ్మల, ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు లంబాడీ స్త్రీలు సంప్రదాయ దుస్తులు ధరించి నృత్యాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆత్మ చైర్మన్ కట్టా అజయ్‌బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగసభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్దేశంలో రానున్న ఎన్నికల సయమానికి అన్ని సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటికి అందేలా చర్యలు తీసుకుంటుందన్నారు.

కృష్ణా జలాలను ఉగాది నాటికి ప్రతీ ఇంటి ముందుకు వచ్చేందుకు మిషన్ భగీరథ ట్రయల్‌రన్ నిర్వహిస్తున్నామని, ఈ జలాల కోసం రూ.405కోట్లను వెచ్చించినట్లు చెప్పారు. నూతన సంవత్సరం సందర్భంగా 24 గంటల కరెంటును ఇవ్వనున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో విద్యుత్ సమస్య ఎక్కువ కావడంతో ఆసమస్యను తీర్చాలని సీఎం కేసీఆర్ కృషి, పట్టుదలతో వ్యవసాయానికి నాణ్యమైన కరెంట్‌ను అందిస్తున్నారన్నారు. రైతుల పెట్టుబడి కోసం వచ్చే మే,జూన్ నెలల నుంచి ప్రతి ఎకరాకు రూ.8వేల చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను నేటి వరకు ఎలా కొనసాగిస్తున్నారో, అలాగే కేసీఆర్ ప్రవేశపెట్టిన కొత్త పథకాలను భారతదేశంలోనే ఆదర్శంగా తీసుకుంటున్నారన్నారు.

అభివృద్ధి పథకాల్లో దూసుకెళుతున్నాం : ఎంపీ పొంగులేటి

అన్ని రంగాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నది తెలంగాణ ప్రభుత్వమని ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పురాతన చెరువులను మిషన్ కాకతీయ ద్వారా పూడికలు తీసుకుని ఒక్క నీటిబొట్టు వృధా కాకుండా చెరువులు, డ్యాంలలోకి వచ్చేందుకు నిర్మించుకుని రైతులకు పుష్కలంగా నీరు అందిస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు. నేటి ప్రభుత్వంలో మనశ్శాంతిగా నిద్రపోయే పరిస్థితిని ప్రభుత్వం కల్పించిందని, ఆ ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, పిడమర్తి రవి మాట్లాడుతూ.. రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని, రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లాను అభివృద్ధిపథంలో నడిపిస్తున్న వ్యక్తి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ.. మండలంలోని ప్రతీ ప్రాంతంలో సాగు చేసే రైతులు అధికంగా ఉన్నందున వారి కోసం గిడ్డంగులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు మాట్లాడుతున్న సహకార సంస్థను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. భవనాలు, గోదాంలు ఏర్పాటు చేసి మారుతున్న సాంకేతిక విజ్ఞానానికి అనుగుణంగా రైతులకు అందుబాటులో ఏటీఎం కార్డుల ద్వారా సహకార రుణాలను అందిస్తున్నామన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత మాట్లాడుతూ మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో ప్రతీ మారుమూల ప్రాంతానికి రహదారులను నిర్మించామని, మహిళల ఆత్మగౌరవం కోసం ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకునేలా ప్రోత్సహించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే కట్టా వెంకటనర్సయ్య మాట్లాడుతూ మండలంలోని అతి చిన్నగ్రామమైన పోచవరం గ్రామానికి మంత్రి తుమ్మల రూ.25కోట్లతో రహదారిని, రూ.55 లక్షలతో సొసైటీ భవనం, గోడౌన్‌లకు నిర్మించుకునేందుకు నిధులు కేటాయించినందుకు గ్రామస్తుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మ చైర్మన్ కట్టా అజయ్‌బాబు మాట్లాడుతూ మంత్రి తుమ్మల అడిగిందే తడవుగా ప్రతీ పనిని చేస్తున్నారన్నారు. అనంతరం కల్లూరు, తల్లాడ, పెనుబల్లి మండలాల లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, 50 మోటారు సైకిళ్లు, సొసైటీ ద్వారా 210 పాడిగేదెలను, 500 కొత్త వ్యవసాయ రుణాలను మంత్రి తుమ్మల చేతుల మీదుగా అందించారు.

కేక్ కట్ చేసిన మంత్రి తుమ్మల, ఎంపీ...

2018 నూతన సంవత్సరానికి ముందస్తుగా సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు కేక్‌ను కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ వలసాల జయలక్ష్మి, సర్పంచ్‌లు గొర్రెపాటి యశోధ, ఈడా జయలక్ష్మి, స్థానిక ఎంపీటీసీ రాజులపాటి భారతి, కాటేపల్లి రాణి, చిన్నకొరుకొండి, కల్లూరు సొసైటీ చైర్మన్లు చావా వెంకటేశ్వరరావు, పెద్దబోయిన మల్లేశ్వరరావు, గ్రామపెద్దలు బారిస్టర్, నర్వనేని పెద్ద అంజయ్యలతో పాటు దిశ జిల్లా కమిటీ సభ్యులు మట్టా దయానంద్ విజయ్‌కుమార్, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు పసుమర్తి చందర్‌రావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ లక్కినేని రఘు, టీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు లక్కినేని కృష్ణ, అత్తునూరి రంగారెడ్డి, మైనార్టీ నాయకులు ఎస్‌కే.యాకూబ్ అలీ, ఊట్కూరు మధుసూదన్‌రావు, సర్రాబు వెంకటేశ్వర్లు, వలసాల నర్సింహారావులతో ఆర్డీవో కుముదిని సింగ్, తహసీల్దార్ నాగుభాయ్, ఎంపీడీఓ శివకుమారి, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సొసైటీ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి తుమ్మల



స్ట్రాంగ్ రూంను ప్రారంభిస్తున్న ఎంపీ పొంగులేటి



కేక్ కట్ చేస్తున్న మంత్రి తుమ్మల, ఎంపీ పొంగులేటి...





గోడౌన్‌ను ప్రారంభిస్తున్న కొండబాల కోటేశ్వరరావు, పిడమర్తి రవి

రూ.2కోట్లతో బ్రిడ్జి ప్రారంభం..

ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ పొంగులేటి

కల్లూరు : కల్లూరు పంచాయతీ పరిధిలో గల బొడుమల్లే గ్రామంలో రూ.2కోట్లతో నిర్మించిన బ్రిడ్జిని ఆదివారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు ప్రారంభించారు. ఆర్అండ్‌బీ ఎస్ఈ రవీందర్‌కుమార్, డీఈఈ జితేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్మించిన బ్రిడ్జికి మంత్రి అనేక సూచనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. 1994లో తాను ఎమ్మెల్యే పోటీ చేసిన నాడు మండలంలో రహదారులు లేక వాగులు, వంకలు దాటాల్సిన సమయంలో ఎడ్లబండ్లపై, గ్రామస్తులు భుజాలనెత్తుకుని దాటించారని, నేడు ఆ సమస్య లేకుండా ప్రతి మారుమూల గ్రామానికి రోడ్లను నిర్మించానని, లింగాల తిరిగే సమయంలో తనను అడ్డగించి లింగాల నుంచి పాయాపూర్‌కు రహదారి లేక ఇబ్బందులు పడుతున్నామని తెల్పడంతో వెంటనే రహదారి నిర్మించానని, దాని కారణంగానే మహిళలు అత్యధిక మెజార్టీతో తనను ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. అనంతరం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఎంపీ నిధుల ద్వారా ప్రతీ గ్రామానికి రోడ్లు నిర్మించేందుకు ప్రయత్నాలు చేపడతామని, తాను మండలవాసిగా తన మండలాన్ని అభివృద్ధిలో ఉంచేందుకు తన వంతు కృషి చేస్తానని, రానున్న రోజుల్లో కార్యకర్తలు, నాయకులకు ప్రభుత్వం అండగా నిలబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, విత్తనాభివృద్ధి సంస్థ కొండబాల కోటేశ్వరరావు, జడ్పీ చైర్‌పర్సన్ గడపల్లి కవిత, డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, ఎంపీపీ వలసాల జయలక్ష్మి, దిశ జిల్లా కమిటీ సభ్యులు మట్టా దయానంద్ విజయ్‌కుమార్, జీడీబీ పల్లి రైతు సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ సంగం రామకృష్ణ, ఆత్మ చైర్మన్ కట్టా అజయ్ బాబు, పసుమర్తి చందర్‌రావు, అత్తునూరి రంగారెడ్డి, లక్కినేని కృష్ణ, ఎస్‌కే.యాకూబ్ అలీ, ఊట్కూరు మధుసూదన్‌రావు, ఊట్కూరు రాము, సర్రాబు వెంకటేశ్వరరావులతో పాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బొడుమల్లేలో బ్రిడ్జిని ప్రారంభిస్తున్న మంత్రి తుమ్మల, ఎంపీ పొంగులేటి పక్కన పిడమర్తి రవి, డీసీసీబీ చైర్మన్ మువ్వా తదితరులు

హ్యాపీ న్యూఇయర్

కొత్త సంవత్సరానికి స్వాగతం.. సుస్వాగతం...
ఆనందోత్సాహాలతో 2018 అడుగు..



ఖమ్మం నగరంలో కళకళలాడుతున్న స్వీట్ షాపులు



చిన్నారులకు స్వీట్లు తినిపిస్తున్న ఏసీపీ గణేష్..

ఖమ్మం కల్చరల్ డిసెంబర్31 : కాలచక్రం గిర్రున తిరిగింది.. 2017 ఇట్టే గడిచిపోయింది.. గత ఏడాది ప్రధానంగా తెలుగు అక్షరానికి పట్టం కట్టింది.. ప్రపంచ తెలుగు మహాసభలతో తెలంగాణ యాస, భాష వినుతి కెక్కించిన 2017 సాహితీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది.. కష్ట సుఖాలు.. మంచి చెడులు... తీపి, చేదు అనుభవాలతో ఏడాదంతా నవరసాల భావాలతో మిళితమై కాలగర్భంలో కలిసిపోయింది.. గత వత్సరానికి హార్థికంగా గుడ్‌బై చెప్పేశాం... ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో తులతూగడానికి 2018 వత్సరం సంకేతమై, మరిన్ని విజయాలకు సంకేతం కానుంది.. మంచి, చెడుల మిశ్రమంతో 2017 వత్సరానికి ఆనందభాష్పాలతో వీడ్కోలు పలికాం.. 2018 కొత్త సంవత్సరానికి ఆనందంగా స్వాగతం పలుకుతున్నాం.. జిల్లావ్యాప్తంగా ప్రజలు ఆదివారం అర్ధరాత్రి నుంచి జరుపుకున్న సంబరాలు అంబరాన్నంటాయి. ప్రజలంతా నూతన సంవత్సరంలో కొత్త పేజీని ఉత్సాహంగా తెరిచారు. కొంగొత్త ప్రణాళికలతో, ఆశలు, ఆశయాలతో ఎన్నో కలలతో కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. నూతన సంవత్సర శుభాకాంక్షలకు గ్రీటింగ్స్‌కు ఆదరణ తగ్గి, సోషల్ మీడియా హల్‌చల్ చేసింది.. వాట్సాప్, ఈమెయిల్స్, ఫేస్‌బుక్‌ల ద్వారానే అధికంగా బంధువులు, స్నేహితులు, సన్నిహితులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకుని ఆనందోత్సాహాలను పంచుకున్నారు. ఆదివారం రాత్రి నుంచి జిల్లావ్యాప్తంగా పలు చోట్ల నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు.

స్వీట్ షాపులు.. వస్త్ర దుకాణాలు బిజీ బిజీ..

కొత్త సంవత్సర రాక సందర్భంగా జిల్లావ్యాప్తంగా స్వీట్ షాపులు, వస్త్ర దుకాణాలు కొనుగోలుదారులతో కిక్కిరిశాయి. తగ్గింపు ధరలతో స్వీట్లు, కేక్‌లు, బొకేలతో పలు దుకాణదారులు వినియోగదారులను ఆకట్టుకున్నారు. వీటితో పాటు బంగారం ఆభరణాల షోరూంలు వినియోగదారులతో సందడి చేశాయి.. జిల్లా కేంద్రంలో జడ్పీ సెంటర్, వైరారోడ్, మయూరిసెంటర్, గాంధీచౌక్‌లో గల పలు దుకాణాలు క్రయ విక్రయాలతో కిటకిటలాడాయి..

అంతటా సందడే సందడే...

పలు స్వచ్ఛంద సంస్థలు, రోటరీక్లబ్, వాసవీ క్లబ్, విద్యాలయాలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ కృష్ణచైతన్య ఆధ్వర్యంలో చిన్నారులు కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.

రోటరీ క్లబ్ ఆఫ్ స్తంభాద్రి ఆధ్వర్యంలో...

రోటరీ క్లబ్ ఆఫ్ స్తంభాద్రి ఆధ్వర్యంలో నగరంలోని సీక్వెల్ పార్క్ స్ట్రీట్‌లో ఆటపాట నిర్వహించారు. యోగా, డీజేషో, ఎరోబిక్స్, పెయింటింగ్, పలు ఆటలు, పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ గణేష్ ముఖ్య అథితిగా హాజరైన చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్, క్లబ్ అధ్యక్షుడు కురువెళ్ల ప్రవీణ్‌కుమార్, పుల్లఖండం సురేష్, తుమ్మలపూడి భూషన్, పాలవరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అక్షరానికి అనంత కీర్తి 2017...



ప్రపంచ తెలుగు మహాసభలతో తెలుగు అక్షరానికి అనంత కీర్తినందించింది. తెలంగాణ తెలుగు ఘనకీర్తిని చాటింది. ఈస్ఫూర్తితో 2018 మరింత తెలుగు తేజోప్రభను సొబగును కొనసాగించాలి. గత సంవత్సరం వర్తమాన లక్ష్యాలను నిర్దేశిస్తోంది. నూతన సంవత్సర వేళ, మరింత ఉన్నత లక్ష్యాలతో తెలుగు అక్షరాన్ని దేదీప్యం చేయాలి.

–అట్లూరి వెంకటరమణ, కవి

టార్గెట్‌కు ముందుగానే
భగీరథ నీరు

- నిర్మాణంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు మొదటి స్థానం
- ప్రతీ ఇంటికి తాగునీరు అందించడమే సీఎం కేసీఆర్ ధ్యేయం
- 2018 ఉగాది నాటికి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో ప్రతీ ఇంటికి తాగునీరు
- రెండు జిల్లాల్లో 32లక్షల మందికి మంచినీరు సరఫరా
- పాలేరు, వైరా, గోదావరి సెగ్మెంట్‌లలో పూర్తయిన పనులు..
- ప్రపంచంలోనే వినూత్నమైన ప్రత్యేకమైన మిషన్ భగీరథ
- రాష్ట్ర ఆర్‌అండ్‌బీ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- వైరాలో భగీరథ ట్రయల్‌రన్‌ను ఎమ్మెల్యే మదన్‌లాల్‌తో కలిసి ప్రారంభించిన మంత్రి తుమ్మల



మిషన్ భగీరథ ట్రయల్‌రన్‌ను స్విచ్‌ఆన్ చేసి ప్రారంభిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

వైరా, నమస్తే తెలంగాణ, డిసెంబర్31 : నిర్దేశించిన లక్ష్యాని కంటే ఏడాది ముందుగానే రాష్ట్రంలో, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతీ ఇంటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీరు సరఫరా చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ విశేష కృషి చేస్తున్నారని రాష్ట్ర ఆర్‌అండ్‌బీ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. వైరా రిజర్వాయర్ గుట్టలపై నిర్మించిన మిషన్ భగీరథ ట్రయల్‌రన్‌ను ఆదివారం ఎమ్మెల్యే మదన్‌లాల్‌తో కలిసి మంత్రి తుమ్మల ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడారు. మిషన్ భగీరథ అద్భుత పథకం అన్నారు. ప్రభుత్వం భగీరథ ద్వారా ప్రతీ ఇంటికి నల్లా నీరు అందించాలనే సదుద్దేశ్యంతో పనిచేస్తుందన్నారు. 2019 ఉగాది నుంచి ప్రతీ ఇంటికి నల్లా నీరు అందించాలని ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యంగా పెట్టుకున్నారని పేర్కొన్నారు. అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లక్ష్యాని కంటే ఏడాది ముందుగానే మిషన్ భగీరథ పథకాల నిర్మాణాలను పూర్తి చేశామన్నారు. కేసీఆర్ భగీరథ ప్రయత్నంతో 2019 కల్లా త్రాగు నీరు ప్రతి ఇంటికి అందిస్తామని శబధం చేశారని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో 2018 ఉగాది నాటికే భగీరథ నీరు అందించనున్నామన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు భగీరథ నిర్మాణంలో నెంబర్‌వన్ స్థానంలో ఉన్నాయన్నారు. డిసెంబర్‌లో వైరా, పాలేరు, గోదావరి సెగ్మెంట్‌లలో భగీరథ ట్రయల్‌రన్ ప్రాంభించామన్నారు. ట్యాంక్‌ల నిర్మాణం పూర్తయిన తర్వాత 2018 ఉగాది నుంచి ప్రతీ ఇంటికి స్వచ్ఛమైన మంచినీరు అందిస్తామన్నారు. రెండు జిల్లాల్లో సుమారు 32లక్షల మంది ప్రజలకు మంచినీరు అందిస్తున్నామన్నారు. పాలేరు సెగ్మెంట్‌లో ఏడు మండలాలతో పాటు ఖమ్మం కార్పొరేషన్ కలుపుకొని 370 గ్రామాలకు మంచినీరు అందించేందుకు రూ.578 కోట్లతో ఈపథకాన్ని పాలేరులో నిర్మించామన్నారు. వైరా సెగ్మెంట్‌లో 11 మండలాలతో మధిర మున్సిపాలిటీతో కలుపుకొని 462 గ్రామాలకు మంచినీరు అందించేందుకు వైరా రిజర్వాయర్ వద్ద రూ.730కోట్లతో నిర్మించామన్నారు. గోదావరి సెగ్మెంట్‌లో 22మండలాలకు ఐదు మున్సిపాలిటీలతో పాటు 1816 గ్రామాలకు మంచినీరు అందించేందుకు రూ.2250కోట్లతో మిషన్ భగీరథ పథకాన్ని నిర్మించామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా మిషన్ భగీరథ ట్రయల్‌రన్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రపంచంలోనే మిషన్ భగీరథ వినూత్నమైన కార్యక్రమం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తాగునీరు, సాగునీరుకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రతిఒక్కరూ అండగా ఉండాలన్నారు. ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. వైరా రిజర్వాయర్ గుట్టలపై ఉన్న పథకం నుంచి 11 మండలాలకు మంచినీరు అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహాయ, సహకారాలతో భగీరథ పథకం త్వరితగతిన పూర్తయిందన్నారు. ప్రభుత్వ పథకాలతో అర్హులైన ప్రతీ కుటుంబానికి లబ్ధి చేకూరుతుందన్నారు. ఫ్లోరైడ్‌రహిత రాష్ట్రంగా తెలంగాణను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం భగీరథ ద్వారా మంచినీరు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత, డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, జడ్పీటీసీ బొర్రా ఉమాదేవి, వైస్ ఎంపీపీ తన్నీరు జ్యోతి, ఎంపీటీసీలు మచ్చా వెంకటేశ్వరరావు, ముళ్ళపాటి సీతారాములు, సోమవరం(వైరా) సర్పంచ్ బానోత్ వాలి, వైరా ఏసీపీ దాసరి ప్రసన్నకుమార్, సీఐ నాయుడు మల్లయ్యస్వామి, వైరా, తల్లాడ ఎస్సైలు తాండ్ర నరేష్, మేడా ప్రసాద్, టీఆర్‌ఎస్ నాయకులు వనమా విశ్వేశ్వరరావు, కట్టా కృష్ణార్జున్‌రావు, గుత్తా వెంకటేశ్వరరావు, భగీరథ ఎస్సీ శ్రీనివాస్, ఈఈలు శ్యాంరావు, గిరిధర్, సుభాష్‌నందన్‌రెడ్డి, డీఈలు వాణిశ్రీ, నవీన్, ఏఈ సాయి, వైరా తహసీల్దార్ కోట రవికుమార్, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ నర్సింహారావు, ఎంపీడీవో బైరు మల్లేశ్వరి పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలకు ఘనస్వాగతం

వైరాలో భగీరథ ట్రయల్‌రన్‌ను ప్రారంభానికి వచ్చిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఎమ్మెల్యే మదన్‌లాల్‌తో పాటు టీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛం అందించి ఘనస్వాగతం పలికారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్‌ర్యాలీలో మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే మదన్‌లాల్ బుల్లేట్ నడిపారు. వైరా రిజర్వాయర్ వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆర్‌డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం భగీరథ పథకం వద్ద ఉన్న పర్యాటక ప్రాంతాన్ని మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు, వనమా విశ్వేశ్వరరావు, కట్టా కృష్ణార్జున్‌రావు, గుత్తా వెంకటేశ్వరరావు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇరుపార్శపు భాస్కర్‌రావు, కస్తాల నాగకోటేశ్వరరావు, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు మచ్చా నర్సింహారావు, టీఆర్‌ఎస్ వైరా పట్టణ అధ్యక్షుడు తన్నీరు నాగేశ్వరరావు, ఆత్మ చైర్మన్ బోడపోతుల బాబు, కొణిజర్ల టీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు వై.చిరంజీవి, నాయకులు పెరుమాళ్ళ కృష్ణమూర్తి, మండేపూడి సత్యనారాయణ, చింతనిప్పు కరుణాకర్, నూకల ప్రసాద్, మిట్టపల్లి సత్యంబాబు, సూర్యదేవర శ్రీధర్, షేక్ పాషా, దొంతబోయిన వెంకటేశ్వర్లు, చక్రీ, గుజ్జర్లపూడి దేవరాజు, ఆకుల ప్రసాద్, మాదినేని సునీత, మాదినేని ప్రసాద్, తన్నీరు కిషోర్, పారుపల్లి నాగేశ్వరరావు, శ్రీనాధుని గిరి, సామాల భాస్కర్‌రెడ్డి, వేల్పుల శౌరి, మన్నెం యాదయ్య, శీలం కృష్ణారెడ్డి, మేడూరి రామారావు, మారబోయిన ఏడుకొండలు, దొంతబోయిన వెంకటనారాయణ, బండారు తిరపతిరావు, చల్లా మోహన్‌రావు, బత్తుల లింగారావు, ఆళ్ళ వెంకట్రావు, జుజ్జూరి వెంకట నారాయణ, వెంపటి చంద్రశేఖర్, శనగ ప్రమోద్‌కుమార్, కన్నెగంటి హుస్సేన్, పూర్ణకంటి రామారావు, మెండెం ఇస్సాక్‌బాబు, మెండెం క్రిష్ణంరాజు, షేక్ మదార్‌సాహెబ్, కొమర్నేని వెంకటేశ్వరరావు, శీలం కృష్ణచైతన్యరెడ్డి, కొల్లి బేబి, కారుకొండ బోసు, చింతనిప్పు శ్రీనివాసరావు, తడికమళ్ళ నాగేశ్వరరావు, వాసిరెడ్డి విద్యాసాగర్‌రావు,పొట్టపల్లి నాగేశ్వరరావు, దొంతబోయిన శ్రీనివాసరావు,పగడవరపు పుల్లారావు, గుమ్మా వీరప్ప, పయ్యావుల హరి, బానోత్ క్రిష్ణ, ఏలూరి నర్సింహారావు, తాతానిర్మల, పమ్మి తిరుమలరావు, దగ్గుపాటి సత్యనారాయణ, పరుచూరి రామారావు, పరుచూరి కోటేశ్వరరావు, శెట్టుపల్లి శ్రీనివాసరావు, జోనెబోయిన వెంకటేశ్వర్లు, గాలం రామారావు, సయ్యద్ నన్నేసాహెబ్, షేక్ కౌసర్, సయ్యద్ అన్వర్, కొణతాలపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల, పక్కన ఎమ్మెల్యే మదన్‌లాల్



ద్విచక్ర వాహన ర్యాలీలో పాల్గొన్న మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే మదన్‌లాల్

ఎన్నికల నాటికి ప్రతీ ఇంటికి
సంక్షేమ పథకాలు

- నూతన సంవత్సర కానుకగా 24 గంటల విద్యుత్
- రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల



సభలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల వేదికపై ఎంపీ పొంగులేటి, జడ్పీ చైర్‌పర్సన్ కవిత, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి, విత్తన సంస్థ చైర్మన్ కొండబాల, డీసీసీబీ చైర్మన్ మువ్వా

కల్లూరు, డిసెంబర్ 31 : రానున్న శాసనసభ ఎన్నికల సమయానికి ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తుందని, నూతన సంవత్సరం నుంచి 24 గంటల నిరంతర విద్యుత్ అందించబోతున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పోచవరం గ్రామంలో ఆత్మ చైర్మన్ కట్టా అజయ్‌బాబు, టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూ.55లక్షలతో నిర్మించిన సొసైటీ నూతన భవనం, గోడౌన్ ప్రారంభానికి మంత్రి తుమ్మలతో పాటు ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత, డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబులు పాల్గొని ప్రారంభించారు. ముందుగా మంత్రి తుమ్మల, ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు లంబాడీ స్త్రీలు సంప్రదాయ దుస్తులు ధరించి నృత్యాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆత్మ చైర్మన్ కట్టా అజయ్‌బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగసభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్దేశంలో రానున్న ఎన్నికల సయమానికి అన్ని సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటికి అందేలా చర్యలు తీసుకుంటుందన్నారు.

కృష్ణా జలాలను ఉగాది నాటికి ప్రతీ ఇంటి ముందుకు వచ్చేందుకు మిషన్ భగీరథ ట్రయల్‌రన్ నిర్వహిస్తున్నామని, ఈ జలాల కోసం రూ.405కోట్లను వెచ్చించినట్లు చెప్పారు. నూతన సంవత్సరం సందర్భంగా 24 గంటల కరెంటును ఇవ్వనున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో విద్యుత్ సమస్య ఎక్కువ కావడంతో ఆసమస్యను తీర్చాలని సీఎం కేసీఆర్ కృషి, పట్టుదలతో వ్యవసాయానికి నాణ్యమైన కరెంట్‌ను అందిస్తున్నారన్నారు. రైతుల పెట్టుబడి కోసం వచ్చే మే,జూన్ నెలల నుంచి ప్రతి ఎకరాకు రూ.8వేల చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను నేటి వరకు ఎలా కొనసాగిస్తున్నారో, అలాగే కేసీఆర్ ప్రవేశపెట్టిన కొత్త పథకాలను భారతదేశంలోనే ఆదర్శంగా తీసుకుంటున్నారన్నారు.

అభివృద్ధి పథకాల్లో దూసుకెళుతున్నాం : ఎంపీ పొంగులేటి

అన్ని రంగాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నది తెలంగాణ ప్రభుత్వమని ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పురాతన చెరువులను మిషన్ కాకతీయ ద్వారా పూడికలు తీసుకుని ఒక్క నీటిబొట్టు వృధా కాకుండా చెరువులు, డ్యాంలలోకి వచ్చేందుకు నిర్మించుకుని రైతులకు పుష్కలంగా నీరు అందిస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు. నేటి ప్రభుత్వంలో మనశ్శాంతిగా నిద్రపోయే పరిస్థితిని ప్రభుత్వం కల్పించిందని, ఆ ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, పిడమర్తి రవి మాట్లాడుతూ.. రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని, రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లాను అభివృద్ధిపథంలో నడిపిస్తున్న వ్యక్తి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ.. మండలంలోని ప్రతీ ప్రాంతంలో సాగు చేసే రైతులు అధికంగా ఉన్నందున వారి కోసం గిడ్డంగులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు మాట్లాడుతున్న సహకార సంస్థను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. భవనాలు, గోదాంలు ఏర్పాటు చేసి మారుతున్న సాంకేతిక విజ్ఞానానికి అనుగుణంగా రైతులకు అందుబాటులో ఏటీఎం కార్డుల ద్వారా సహకార రుణాలను అందిస్తున్నామన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత మాట్లాడుతూ మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో ప్రతీ మారుమూల ప్రాంతానికి రహదారులను నిర్మించామని, మహిళల ఆత్మగౌరవం కోసం ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకునేలా ప్రోత్సహించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే కట్టా వెంకటనర్సయ్య మాట్లాడుతూ మండలంలోని అతి చిన్నగ్రామమైన పోచవరం గ్రామానికి మంత్రి తుమ్మల రూ.25కోట్లతో రహదారిని, రూ.55 లక్షలతో సొసైటీ భవనం, గోడౌన్‌లకు నిర్మించుకునేందుకు నిధులు కేటాయించినందుకు గ్రామస్తుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మ చైర్మన్ కట్టా అజయ్‌బాబు మాట్లాడుతూ మంత్రి తుమ్మల అడిగిందే తడవుగా ప్రతీ పనిని చేస్తున్నారన్నారు. అనంతరం కల్లూరు, తల్లాడ, పెనుబల్లి మండలాల లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, 50 మోటారు సైకిళ్లు, సొసైటీ ద్వారా 210 పాడిగేదెలను, 500 కొత్త వ్యవసాయ రుణాలను మంత్రి తుమ్మల చేతుల మీదుగా అందించారు.

కేక్ కట్ చేసిన మంత్రి తుమ్మల, ఎంపీ...

2018 నూతన సంవత్సరానికి ముందస్తుగా సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు కేక్‌ను కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ వలసాల జయలక్ష్మి, సర్పంచ్‌లు గొర్రెపాటి యశోధ, ఈడా జయలక్ష్మి, స్థానిక ఎంపీటీసీ రాజులపాటి భారతి, కాటేపల్లి రాణి, చిన్నకొరుకొండి, కల్లూరు సొసైటీ చైర్మన్లు చావా వెంకటేశ్వరరావు, పెద్దబోయిన మల్లేశ్వరరావు, గ్రామపెద్దలు బారిస్టర్, నర్వనేని పెద్ద అంజయ్యలతో పాటు దిశ జిల్లా కమిటీ సభ్యులు మట్టా దయానంద్ విజయ్‌కుమార్, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు పసుమర్తి చందర్‌రావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ లక్కినేని రఘు, టీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు లక్కినేని కృష్ణ, అత్తునూరి రంగారెడ్డి, మైనార్టీ నాయకులు ఎస్‌కే.యాకూబ్ అలీ, ఊట్కూరు మధుసూదన్‌రావు, సత్రాబు వెంకటేశ్వర్లు, వలసాల నర్సింహారావులతో ఆర్డీవో కుముదిని సింగ్, తహసీల్దార్ నాగుభాయ్, ఎంపీడీఓ శివకుమారి, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గోడౌన్‌ను ప్రారంభిస్తున్న కొండబాల కోటేశ్వరరావు, పిడమర్తి రవి



సొసైటీ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి తుమ్మల



స్ట్రాంగ్ రూంను ప్రారంభిస్తున్న ఎంపీ పొంగులేటి



కేక్ కట్ చేస్తున్న మంత్రి తుమ్మల, ఎంపీ పొంగులేటి...

రూ.2కోట్లతో బ్రిడ్జి ప్రారంభం..

ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ పొంగులేటి

కల్లూరు : కల్లూరు పంచాయతీ పరిధిలో గల బొడుమల్లే గ్రామంలో రూ.2కోట్లతో నిర్మించిన బ్రిడ్జిని ఆదివారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు ప్రారంభించారు. ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ రవీందర్‌కుమార్, డీఈఈ జితేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్మించిన బ్రిడ్జికి మంత్రి అనేక సూచనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. 1994లో తాను ఎమ్మెల్యే పోటీ చేసిన నాడు మండలంలో రహదారులు లేక వాగులు, వంకలు దాటాల్సిన సమయంలో ఎడ్లబండ్లపై, గ్రామస్తులు భుజాలనెత్తుకుని దాటించారని, నేడు ఆ సమస్య లేకుండా ప్రతి మారుమూల గ్రామానికి రోడ్లను నిర్మించానని, లింగాల తిరిగే సమయంలో తనను అడ్డగించి లింగాల నుంచి పాయాపూర్‌కు రహదారి లేక ఇబ్బందులు పడుతున్నామని తెల్పడంతో వెంటనే రహదారి నిర్మించానని, దాని కారణంగానే మహిళలు అత్యధిక మెజార్టీతో తనను ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. అనంతరం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఎంపీ నిధుల ద్వారా ప్రతీ గ్రామానికి రోడ్లు నిర్మించేందుకు ప్రయత్నాలు చేపడతామని, తాను మండలవాసిగా తన మండలాన్ని అభివృద్ధిలో ఉంచేందుకు తన వంతు కృషి చేస్తానని, రానున్న రోజుల్లో కార్యకర్తలు, నాయకులకు ప్రభుత్వం అండగా నిలబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, విత్తనాభివృద్ధి సంస్థ కొండబాల కోటేశ్వరరావు, జడ్పీ చైర్‌పర్సన్ గడపల్లి కవిత, డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, ఎంపీపీ వలసాల జయలక్ష్మి, దిశ జిల్లా కమిటీ సభ్యులు మట్టా దయానంద్ విజయ్‌కుమార్, జీడీబీ పల్లి రైతు సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ సంగం రామకృష్ణ, ఆత్మ చైర్మన్ కట్టా అజయ్‌బాబు, పసుమర్తి చందర్‌రావు, అత్తునూరి రంగారెడ్డి, లక్కినేని కృష్ణ, ఎస్‌కే.యాకూబ్ అలీ, ఊట్కూరు మధుసూదన్‌రావు, ఊట్కూరు రాము, సత్రాబు వెంకటేశ్వరరావులతో పాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బొడుమల్లేలో బ్రిడ్జిని ప్రారంభిస్తున్న మంత్రి తుమ్మల, ఎంపీ పొంగులేటి పక్కన పిడమర్తి రవి, డీసీసీబీ చైర్మన్ మువ్వా తదితరులు

మధిర

ntnews.com ntkhammam.com

జిల్లా పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి తరలిరావాలి



బోనకల్లు, డిసెంబర్ 31: టీఆర్ఎస్ పార్టీ జిల్లా నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి మండలంలోని ప్రజలు అధికసంఖ్యలో తరలిరావాలని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బంధం శ్రీనివాసరావు కోరారు. ఆదివారం ఆయన టీఆర్ఎస్ మండల కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన పార్టీ కార్యాలయాన్ని సోమవారం ఉదయం 9 గంటలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించనున్నట్లు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలుపరుస్తున్నారన్నారు. జిల్లాలో మంత్రి తుమ్మల నాయకత్వంలో పార్టీ ఎంతో బలోపేతమైందని పేర్కొన్నారు.

పలు కుటుంబాలకు టీఆర్ఎస్ నాయకుల పరామర్శ



రామకృష్ణాపురంలో మాధవరావు కుటుంబాన్ని , బస్వాపురం గ్రామంలో కొండలరావును పరామర్శిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

చింతకాని, డిసెంబర్ 31: మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి మాధవరావు కుటుంబాన్ని టీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ బొమ్మెర రాంమూర్తి ఆదివారం పరామర్శించారు. మాధవరావు సతీమణి ధనలక్ష్మీ శుక్రవారం కరెంట్‌షాక్‌తో మృతిచెందడంతో విషయ తెలుసుకున్న బొమ్మెర గ్రామంలో ఆయన నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికిగల కారణాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే ఇటీవల ప్రమాదానికి గురై ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న బస్వాపురం గ్రామానికి చెందిన జాగృతి మధిర సాంస్కృతిక శాఖాధ్యక్షులు వరికూటి కొండలను పరామర్శించారు.టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య,ఉపాధ్యక్షుడు కన్నెబోయిన కుటుంబరావు, రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యులు మంకెన రమేష్, నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, పొనుగోటి రత్నాకర్, కన్నెబోయిన సీతారామయ్య, పిన్నెల్లి శ్రీనివాస్, సకినాల అంజయ్య, కె అంజయ్య తదితరులు పరామర్శించారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



సమావేశంలో మాట్లాడుతున్న బొమ్మెర రామ్మూర్తి

చింతకాని, డిసెంబర్ 31 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్ళాలని మధిర నియోజకవర్గ ఇంచార్జ్ బొమ్మెర రాంమూర్తి తెలిపారు. మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో టీఆర్ఎస్ నాయకుడు కన్నెబోయిన కుటుంబరావు నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గ ప్రజలకు పార్టీ తరుపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సరంలో కూడా ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేపట్టని విధంగా సంక్షేమ,అభివృద్ధి పథకాలను తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపట్టి తెలంగాణ అభివృద్ధికి బాటలు వేశారన్నారు. జనవరి నుంచి వ్యవసాయానికి 24 గంటల కరెంటు సరఫరా చేయటం ద్వారా తను రైతు బిడ్డనని,తను రైతు పక్షపాతినని,రైతు సంక్షేమమే తన ధ్యేయమని సీఎం కేసీఆర్ రుజువు చేయబోతున్నారన్నారు. దశాబ్దాల కాలం నుండి అస్తవ్యస్తంగా ఉన్న భూ రికార్డులను సరిచేసి రైతులకు పక్కా లెక్కలను అందించాలనే లక్ష్యంతో భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, ఉపాధ్యక్షుడు కన్నెబోయిన కుటుంబరావు, రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యులు మంకెన రమేష్,నూతలపాటి వెంకటేశ్వరరావు, నాయకులు కన్నెబోయిన సీతారామయ్య, పిన్నెల్లి శ్రీను, సకినాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వాముల పడిపూజ



స్వామివారికి అభిషేకాలు నిర్వహిస్తున్న గురుస్వాములు

బోనకల్లు, డిసెంబర్ 31:మండలంలోనిరావినూతల గ్రామంలో శనివారం అయ్యప్పల పడిపూజ కార్యక్రమంతో గ్రామమంతా భక్తిగేయాలతో మారుమ్రోగింది. గ్రామంలోని శ్రీఉమా మహేశ్వర, ప్రసన్నాంజనేయ దేవాలయం వద్ద అయ్యప్ప దీక్షా స్వాములు పడిపూజ కార్యక్రమం సందర్భంగా మండపాన్ని అలంకరించి అయ్యప్ప, వినాయక, సుబ్రమణేశ్వరస్వామి చిత్రపటాలను మండపంలో ఏర్పాటు చేసి గురుస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పను పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం దీక్షాస్వాములకు అల్పాహారాన్ని ఏర్పాటు చేసి భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల్లో ఉన్న అయ్యప్ప దీక్షాస్వాములతో పాటు, భక్తులు పెద్ద ఎత్తున భజన కార్యక్రమంలో పాల్గొని భక్తిగేయాలతో అలరింప చేశారు.

పూజల్లో పాల్గొన్న దీక్షాస్వాములు



పంచాయతీ సమస్యల పరిష్కారానికి కృషి



వార్డుల్లో పర్యటిస్తున్న చైర్‌పర్సన్ మొండితోక నాగరాణి

మధిర, నమస్తేతెలంగాణ, డిసెంబర్31: మధిర నగర పంచాయతీలోని సమస్యలను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషిచేస్తామని నగర పంచాయతీ చైర్‌పర్సన్ మొండితోక నాగరాణి, కమిషనర్ ఎం.దేవేందర్ పేర్కొన్నారు. మధిర నగర పంచాయతీలో స్వచ్ఛసర్వేక్షణ్‌లో భాగంగా వారు 4, 5, 6, 7, 8, 12 వార్డుల్లో ఆదివారం పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని సమస్యల పరిష్కార దిశగా శానిటేషన్ సిబ్బందితో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో తాండ్ర జ్యోతి, పుల్లూరు బాబు, గూడేల్లి నాగేశ్వరరావు, మొండితోక సుధాకర్, కపిలవాయి జగన్మోహన్‌రావు, వెల్లంకి శేఖర్, మందడపు వెంకటనారాయణ, తాండ్ర తిరుమలరావు, సుజాత, నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

జమలాపురంలో నూతన సంవత్సర వేడుకలకు ఏర్పాట్లు



పనులను పర్యవేక్షిస్తున్న ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు

ఎర్రుపాలెం, డిసెంబర్ 31: నూతన సంవత్సరం పురస్కరించుకొని జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకునే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు ఆలయ ఈవో ఏ.వీ.రమణమూర్తి తెలిపారు. ఆదివారం అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించి మాట్లాడుతూ దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక పార్కింగ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మైలవరం వైపు నుంచి వచ్చు వాహనాలకు రెడ్డిగార్డెన్స్ వద్ద, ఆర్టీసీ బస్టాండ్ వద్దను, ఎర్రుపాలెం వైపు నుంచి వచ్చే వాహనాలకు టీటీడీ కళ్యాణమండపం వద్ద, జీ.కొండూరు, గంగినేని వైపు నుంచి వచ్చు వాహనాలకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సీ.హెచ్.ఎన్ సత్రం వద్ద భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేయడం జరిగిందని, స్వామివారిని దర్శనం అనంతరం తూర్పుద్వారం గుండా బయటకు వెళ్లు మార్గంలో చిత ప్రసాద వితరణను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు నాగిరెడ్డి వెంకయ్య, పొట్టపింజర చిట్టిబాబు, గ్రామ ఉపసర్పంచ్ జీ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



కేక్ కట్ చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

ఎర్రుపాలెం, డిసెంబర్ 31: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గూడూరు రమణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం టీఆర్ఎస్ జిల్లా నాయకులు లింగాల కమలరాజు, భద్రాచలం ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, చావా రామకృష్ణ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు, మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో అడుగిడుతున్న మండల ప్రజలకు సకల సౌభాగ్యాలు చేకూరాలని, సీఎం కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చావా అరుణ, అంకసాల శ్రీనివాసరావు, గుర్రాల విజయ, చిప్పా మధుసూదన్‌రావు, పంబి సాంబశివరావు, వేముల రాజా, వేమిరెడ్డి త్రివేణి, శీలం వెంకటరామిరెడ్డి, కర్నాటి శ్రీనివాసరెడ్డి, జంగా ప్రసాదరెడ్డి, ఆకుల నాగేశ్వరరావు, సూరంశెట్టి భాస్కర్‌రావు, గుర్రాల పుల్లారెడ్డి, లక్కిరెడ్డి నర్సిరెడ్డి, నరాల సంజీవరెడ్డి, జంగా పుల్లారెడ్డి, అనిమిరెడ్డి, దేవరకొండ రవి, బొబ్బిళ్లపాటి బాబురావు, కత్తి నాగేశ్వరరావు, బొర్రా వెంకటనారాయణ, రాంబాబు, కిషోర్, భాస్కర్‌రెడ్డి, వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, తిరుపతిరావు, ఎస్.కే.జానీబేగం, రత్నాలరెడ్డి, మూల్పూరి శ్రీనివాసరావు, మురళీ, శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణార్జునరాజు, నాని, వెంకట్రావమ్మ, సరోజిని,భాస్కర్‌రెడ్డి, శంకర్, హనుమంతరావు, శీలం ఉమామహేశ్వరి, దూపగుంట్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మధిరలో...

మధిర, నమస్తేతెలంగాణ, డిసెంబర్31: మండల పరిధి కృష్ణాపురంలో సుశీల బీఈడీ అండ్ డీఎడ్ కళాశాలలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ కరివేద వెంకటేశ్వరరావు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దారెల్లి అశోక్, ఆర్.శ్రీనివాసరావు, ఎం.విజయలక్ష్మీ, జీ.వెంకటముత్తయ్య, వై.రవి, జే.బాబు, చటారి రవికుమార్, జే.మోహన్‌రావు, సూపరింటెండ్ సాధినేని పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేయాలి

ఎర్రుపాలెం, డిసెంబర్ 31: మామునూరు గ్రామపంచాయతీలో మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని సర్పంచ్ గూడూరు రమణారెడ్డి అన్నారు. మామునూరు గ్రామ పంచాయతీలో ఆదివారం మరుగుదొడ్ల నిర్మాణాలను పంచాయతీ సిబ్బందితో కలిసి పరిశీలించి మాట్లాడుతూ మండలంలో మామునూరు గ్రామపంచాయతీ ఓడీఎఫ్‌గా దగ్గరగా ఉందన్నారు. ఇంకా 10 మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తికావాల్సి ఉందని, అవి కూడా చివరిదశకు చేరుకున్నాయన్నారు. మండలంలో మామునూరు గ్రామపంచాయతీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శారమ్మ, ఫీల్డ్‌అసిస్టెంట్ మారబత్తుల స్వర్ణలత, పాశం రవి, వేమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వెంకటరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఆటలపోటీలు

ఎర్రుపాలెం, డిసెంబర్31: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జమలాపురం సీఎస్ఐ చర్చిలో యూత్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో మహిళలకు ఆదివారం కబడ్డీ, కుర్చీలాట పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు యేసురత్నం మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఇతరుల పట్ల ప్రేమానురాగాలు కలిగి ఉండాలని సూచించారు.

టీజీఏ అభివృద్ధికి కృషి చేస్తా...

టీజీఏ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా కిషోర్‌బాబు



నియామకపత్రం అందుకుంటున్న కిషోర్‌బాబు

మధిర, నమస్తే తెలంగాణ, డిసెంబర్ 31: తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జిగా సగ్గుర్తి కిషోర్‌బాబును ఎన్నుకున్నారు. ఆదివారం మధిర పట్టణంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో వివిధ అంశాలను చర్చించారు. కొన్నేళ్లుగా టీజీఏ అభ్యున్నతికి అహర్నిశలు కష్టపడుతూ తెలంగాణ ఉద్యమంలో ముందుండి నడిపించిన ఎర్రుపాలెం మండలానికి చెందిన సగ్గుర్తి కిషోర్‌బాబును నూతన కమిటీలో భాగంగా మధిర నియోజకవర్గ ఇన్‌చార్జిగా జిల్లా అధ్యక్షుడు అడపాల ప్రసాద్ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కిషోర్‌బాబు మాట్లాడుతూ టీజీఏ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు. ఆయనను ఎంపిక చేసిన జిల్లా అధ్యక్షుడు అడపాల ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బలుసుపాటి వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో డాక్టర్ కోట రాంబాబు, నండ్రు ధర్మారావు, అఖిల్, పల్లికంటి సుధీర్, రత్నాకర్, బాలసౌరి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీవేంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు




స్వామివారికి పాశురము సమర్పిస్తున్న భక్తులు

మధిర, నమస్తే తెలంగాణ, డిసెంబర్ 31: స్థానిక వర్తకసంఘంలో వేంచేసి ఉన్న శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామివారికి పాశురంను స్వామి సతీష్‌కుమార్, కంఠమాలను కొనతం రామచంద్రరావు సమర్పించారు. కోదాడ వాస్తవ్యులు చంచాపట్నం రజనీకాంతాచార్యులు పర్యవేక్షణలో ఈ పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీఇంటింటికి గోదామహోత్సవాన్ని తుమ్మలపల్లి మోహన్‌రావు నివాసంలో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు అర్చకులు సంపత్‌కుమార్ చార్యులు, పంతిని శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో పూజలుజరిపారు.

దేశాభివృద్ధికి యువత సమైక్యంగా పనిచేయాలి

- ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి


మాట్లాడుతున్న ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి


విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంపీ

కొణిజర్ల, డిసెంబర్31: పల్లిపాడు ఫ్రెండ్స్‌యూత్ కార్యక్రమాలు అభినందనీయమని ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. నెహ్రూ యువకేంద్రం, పల్లిపాడు ఫ్రెండ్స్‌యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైరా బ్లాక్‌లెవల్ క్రీడల విజేతలకు ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం నాడు బహుమతి ప్రధానోత్సవం చేసిన అనంతరం మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ఫ్రెండ్స్‌యూత్‌కు వరుసగా నాలుగేళ్ల పాటు ఉత్తమ గుర్తింపు రావడం అభినందనీయమని, భవిష్యత్‌లో ఇదే స్ఫూర్తితో యువత సమైక్యంగా మరిన్ని ఆదర్శవంతమైన కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. క్రీడా పోటీల్లో యువకులు క్రీడాస్ఫూర్తితో సత్సంబంధాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఫ్రెండ్స్‌యూత్ అధ్యక్షుడు తాటిపల్లి సుధీర్ ఆకాంక్ష మేరకు స్థానికంగా అంతర్గత రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని, స్థానిక ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ నిర్మాణం, శ్మశానవాటికకు కాంపౌండ్‌వాల్ నిర్మాణానికి తన సొంత నిధులు కేటాయించనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో విజయం సాధించిన జట్లకు ఆయన బహుమతులు అందజేశారు. నూతన సంవత్సరంలో అందరికీ ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్‌యూత్ అధ్యక్షుడు తాటిపల్లి సుదీర్, ఎన్ఎస్‌కే కోఆర్డినేటర్ పీ.రాజశేఖర్, వైరా ఏఎంసీ వైస్‌చైర్మన్ రాయల పుల్లయ్య, కొణిజర్ల వైస్‌ఎంపీపీ తాల్లూరి చిన్నపుల్లయ్య, ఏఎంసీ డైరెక్టర్లు పోసూరి శ్రీను, కొనకంచి మోష, టీఆర్‌ఎస్ నాయకులు బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, పరికపల్లి శ్రీను, మద్దిన్ని నరేష్, యనిగంటి కృష్ణ, బోడా వెంకన్న, లకావత్ దేవేందర్, శీలం వెంకటరామిరెడ్డి, ధార్న రాజశేఖర్, ముళ్లపాటి సీతరాములు, షేక్ నాగుల్‌పాషా, సైదారావు, కొండా ఉపేందర్, కొండా సురేష్, షేక్ రఫీ, షేక్ హైమద్‌పాషా, నాగతిరుపతిరావు, హరికృష్ణ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్‌లోకి చేరికలు

- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అజయ్‌కుమార్

మయూరిసెంటర్, డిసెంబర్ 31: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పనితీరుకు ఆకర్షితులై పలువురు టీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ కోటయ్యకు ఆదివారం గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కోటయ్య కాంగ్రెస్ పార్టీలో బోనకల్ మండలంఓని కలకోట గ్రామ ఎంపీటీసీగా పనిచేశారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాను టీఆర్‌ఎస్‌లో చేరినట్లు కోటయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కలకోట సొసైటీ చైర్మన్ చావా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల


ఎమ్మెల్యే మదన్‌లాల్‌కు స్వీటు తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి తుమ్మల

వైరా, నమస్తే తెలంగాణ, డిసెంబర్31: వైరా ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్‌కు రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. వైరా రిజర్వాయర్ వద్ద ఆదివారం మిషన్ భగీరథ ట్రయల్ రన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్‌తో కలిసి రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం మంత్రి తుమ్మల ఎమ్మెల్యే మదన్‌లాల్‌కు స్వీటు తినిపించి ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మంత్రి తుమ్మలకు ఎమ్మెల్యే మదన్‌లాల్ కూడా శుభాకాంక్షలు తెలిపారు.

'నమస్తే'లో నూతన సంవత్సర వేడుకలు

- పాల్గొన్న బ్యూరో ఇన్‌చార్జ్ పానుగోటి రవీందర్


కేక్ కట్ చేస్తున్న బ్యూరో ఇన్‌చార్జ్ రవీందర్

ఖమ్మం కల్చరల్, డిసెంబర్ 31: జిల్లా కేంద్రంలోని ' నమస్తే తెలంగాణ' దినపత్రిక కార్యాలయంలో పాత్రికేయులు, సిబ్బంది ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. బ్యూరో ఇన్‌చార్జ్ పానుగోటి రవీందర్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో అందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గత సంవత్సరంలోని జ్ఞాపకాలను నెమరవేసుకుని, మంచిని స్ఫూర్తిగా తీసుకుని మరింత ఉత్సాహంతో తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఆర్‌సీ ఇన్‌చార్జ్ మందటి వెంకటరమణ మాట్లాడుతూ పత్రిక అందిస్తున్న ప్రోత్సాహంతో ప్రతి ఒక్కరు నిబద్ధతతో పని చేసి పత్రిక ప్రతిష్టతను మరింత ఇనుమడింపజేయాలన్నారు. ఈసందర్భంగా ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శీలం శ్రీనివాస్, పునాటి మనోజ్‌కుమార్, మంత్రిప్రగడ శ్రీనివాసరావు, మద్దెల లక్ష్మయ్య, బోయిన కృష్ణ, సయ్యద్ అమ్జద్, షేక్ జానిపాషా, షేక్ సుభాని, కొండపల్లి శ్రీనివాస్, దుంపటి శ్రీనివాస్, షేక్ జహీర్, బండారి మహేష్, సంతోష్ పాల్గొన్నారు.

ఉద్యోగుల ఆధ్వర్యంలో క్రాంతి విజయోత్సవ దినోత్సవం



ఖమ్మం సిటీ : బానిసత్వంపై బహుజనుల ఆత్మగౌరవ విజయోత్సవ దినాన్ని ఉద్యోగుల ఆధ్వర్యంలో జడ్పీ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. 1 జనవరి 1818న సరిగ్గా 200 సంవత్సరాల క్రితం బానిసత్వంపై బహుజనుల ఆత్మగౌరవ విజయోత్సవ దినంగా జరుపుకోవాలని అంబేద్కర్ పిలుపునిచ్చారనిఉద్యోగులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బహుజన ఉద్యోగుల సంఘం బాధ్యులు మాట్లాడుతూ.. బహుజన ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులందరూ కలిసి కట్టుగా బానిసత్వాన్ని ఎదురించి బహుజనుల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు కలకోట సంపత్‌కుమార్, బసవయ్య, వెంకటేశ్వర్లు, సుభాష్‌చంద్రబోస్, రాజారత్నం, బీఎస్పీ నాయకులు నాగేశ్వరరావు, వీరబాబు, ఉపేందర్, నాగరాజు, బాలరాజు, విజయకాంత్, లక్ష్మణ్, నరేందర్ పాల్గొన్నారు.

డీఆర్‌డీఏ అదనపు పీడీ ఇందుమతికి రీజనల్ డిప్యూటీ డైరెక్టర్‌గా ఉద్యోగోన్నతి



ఖమ్మం సిటీ, డిసెంబర్ 31 : ఖమ్మం డీఆర్‌డీఏలో అదనపు పీడీగా పనిచేస్తున్న బీ ఇందుమతికి ఉద్యోగోన్నతి లభించింది. చేనేత జౌళిశాఖలో సహాయ సంచాలకులుగా పనిచేస్తున్న ఆమెకు డిప్యూటీ డైరెక్టర్‌గా ఉద్యోగోన్నతి లభించింది. గత ఏడాదికాలంగా డిప్యూటేషన్‌పై ఖమ్మం డీఆర్‌డీఏలో అదనపు పీడీగా పనిచేస్తున్న ఆమెకు రీజనల్ డిప్యూటీ డైరెక్టర్‌గా ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఆశాఖ కమిషనర్ శైలజారామయ్యర్ ఉత్తర్వులు జారీచేశారు. 1995లో గ్రూప్ 2 సర్వీస్ ద్వారా నేరుగా ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ఆమె గతంలో కరీంనగర్, వరంగల్, సిరిసిల్ల, భూపాలపల్లి జిల్లాల్లో పనిచేసి ఏడాది కాలంగా ఖమ్మం డీఆర్‌డీఏలో అదనపు పీడీగా మధిర ఎన్నికల అధికారిగా పనిచేస్తున్నారు. ఉద్యోగోన్నతి పొందిన ఇందుమతిని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

కన్నతల్లికి 134రకాలతో పుష్పాభిషేకం..



తల్లికి పుష్పాభిషేకం చేస్తున్న కొడుకు



సుబ్బమ్మకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీ పొంగులేటి

తల్లాడ, డిసెంబర్ 31 : జన్మనిచ్చిన తల్లి రుణాన్ని తీర్చుకొని తల్లిని మించిన దైవం లేదంటూ ఓ కొడుకు తన 95 సంవత్సరాల తల్లికి 134రకాల పూలతో పుష్పాభిషేకం చేసి తల్లి ప్రేమను చాటుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే... మండల కేంద్రమైన తల్లాడకు చెందిన ధారా విష్ణుమోహన్‌రావు తన తల్లికి పుష్పాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. దారా విష్ణుమోహన్‌రావు తన తల్లి పుష్పకు పుష్పాభిషేకం చేశారు. తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో వేస్తున్న ఈరోజుల్లో తానుచేసిన పుష్పాభిషేకం ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచింది. ఈ సందర్భంగా దారా విష్ణుమోహన్‌రావును పలువురు అభినందించారు. ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుష్పాభిషేకంలో పాల్గొని సుబ్బమ్మకు శుభాకాంక్షలు తెలిపి విష్ణుమోహన్‌రావును అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, టీఆర్‌ఎస్ నాయకులు, దిశాకమిటీ సభ్యులు మట్టా దయానంద్ విజయ్‌కుమార్, లయన్స్‌క్లబ్ గవర్నర్ కాపా మురళీకృష్ణ, ఆమె బంధుమిత్రులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ కిందపడి మూడేళ్ల చిన్నారి మృతి




మృతదేహం వద్ద రోదిస్తున్న చిన్నారి కుటుంబీకులు

కారేపల్లి రూరల్, డిసెంబర్ 31: ట్రాక్టర్ కిందపడి జర్పుల తనుశ్రీ(3) అనే చిన్నారి మృతిచెందిన సంఘటన ఆదివారం గోవింద్‌తండాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మాదారం పంచాయతీ పరిధిలోని గోవింద్‌తండాకు చెందిన గుగులోత్ రవి శైలజ దంపతులకు ముగ్గురు కూతుళ్ళు. మూడేళ్ళ రెండోకూతురు తనుశ్రీ ఇంటి ముందు ఆగిఉన్న ట్రాక్టర్ వద్ద ఆడుకుంటుంది. ట్రాక్టర్ కారేపల్లి నుంచి గోవింద్‌తండాకు సిమెంట్ వరలకు తీసుకెళ్ళి వాటిని దించేందుకు వెళ్ళింది. ట్రాక్టర్ అన్‌లోడ్ జరుగుతుండగా ఇంజన్ ఆపి డ్రైవర్ దిగి పక్కకు వెళ్ళాడు. డ్రైవర్ పక్కకు వెళ్ళిన సమయంలో ఆగిఉన్న ట్రాక్టర్ ఇంజన్ పెద్ద టైరుకిందకు చిన్నారి తనుశ్రీ వెళ్ళి ఆడుకుంటుంది. ట్రాక్టర్‌లో సామాన్లు అన్‌లోడ్ కాగానే డైవర్ వచ్చి టైర్‌కింద ఉన్న పాపను గమనించకుండానే అప్పటికే గేర్‌లోనే ఉన్న ట్రాక్టర్‌ను నిర్లక్ష్యంగా స్టార్ట్ చేశాడు. ఇంజన్ స్టార్ట్ చేయగానే గేర్‌లో ఉన్న వాహనం వెంటనే ముందుకు దూకడంతో టైర్‌కింద ఉన్న చిన్నారి అక్కడికక్కడే మృతిచెందింది. తండ్రి రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ చింతానరేష్‌పై కారేపల్లి ఎస్‌ఐ కిరణ్‌కుమార్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

నూతన సంవత్సర శుభాకాంక్షలు



★**స్పాట్ జాయినింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.** పార్ట్ టైం & ఫుల్ టైం అద్భుతమైన అవకాశం ఉపయోగించుకోండి. M/F Age: 20years + Ph: 8333862650/ 7013754623
NT: 192200

★**అంజని వాటర్ ప్రూఫింగ్ బాత్ రూమ్స్,** సైడ్‌వాల్స్, ట్యాంక్స్, వాటర్ రూఫ్స్, స్లాబ్స్, సంప్స్ ఎలాంటి బిల్డింగ్ లీకేజైనా కెమికల్స్‌తో 10 సం|| గ్యారంటీతో చేయబడును. Ph: 8074400114.
NT: 192199

★**1) కుళాయిలలో నీరు తక్కువగా వచ్చుట 2)** ఓవర్ హెడ్ ట్యాంక్‌లో నీరు నిండుగా ఉన్నా కుళాయిలో నీరు తక్కువగా వచ్చుట AMIT's Pipe Cleaner వాడి చూడండి. అన్ని శానిటరీ మరియు హార్డ్‌వేర్ షాప్‌లలో లభించును. ఇన్‌స్పెక్షన్ ఫ్రీ. Ph: 9440677972
NT: 195319

★**యాదాద్రిలో 699 రూ||కే చ||గ|| (ఫిక్స్)** 300/500 గ|| ఫ్యాంల్యాండ్స్ (ఫ్రీ రిజి|| + 10సం|| ఫ్రీ ప్లాంటేషన్) మోత్కూర్ రోడ్, WGL హైవే, క్లి|| టై||. Ph: 9000744158/ 9000202540
NT: 195319

★**Home Q. in Best Property Site. Our** Client Plots. Yadagirigutta & Shamshabad EMI 4500/- our Another Site Ads Q. in Buy/Sale anywhere, Happy new year. Ph: 7989849154
NT: 195319

★**యాదగిరిగుట్ట సైదాపురం** YTDA Layout "V.B.Gardens" తక్కువ ధరలో స్థలాలు R.P. ఎస్టేట్స్ Ph: 8179910567/ 9000181116
NT: 195319

★**తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట** దగ్గర్లో Hyd-Wgl హైవే ఫేసింగ్‌లో కమర్షియల్ & రెసిడెన్షియల్ అప్రూవ్డ్ ప్లాట్స్ కలవు. స్పా|| రి|| లిమిటెడ్ ప్లాట్స్. Cont: 7995593196, 9949388681
NT: 195319

★SGV గ్రూపు ఆఫ్ కం||ల్లో పర్మినెంట్/టెంపరరీగా పనిచేయుటకు A|| సూ|| వై||, హెల్పర్స్, కం|| ఆపరేటర్స్, టెలికాలర్స్ (M/F) కావలెను. జీ|| 13-17K, రూం+మీల్స్ ఫ్రీ. Q: 7th- డిగ్రీ వ: 18-40 సం||. Ph: 7386391353
NT: 195319

★**త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి,** మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా 15 రో|| మాన్పించవచ్చు. సైడ్‌ఎఫెక్ట్స్ ఉండవు etc కేంద్రీయ ఆయుర్వేద స్టోర్స్ & క్లినిక్. Ph: 9121331666.
NT: 195319

★**ఇబ్రహీంపట్నం "HMDA అప్రూవ్డ్ PLOTS" ORR** రిజిస్ట్రార్ ఆఫీస్ దగ్గరలో "Dream City-2" అతి తక్కువ ధరకే "EMI"లో కలవు. 70%లోన్ సౌకర్యం. Ph: 8522011414/ 8328344329.
NT: 194285

★**జనగాం సిటీలో 1000 చ||గ||ల ప్లాటు 15** లక్షలకే అమ్మకం. చుట్టూ ఫెన్సింగ్‌వేసి ఇవ్వబడును మరియు మా సంస్థలో స్లీపింగ్ పార్ట్‌నర్‌గా పెట్టుబడులు పెట్టి అధికలాభం పొందవచ్చును. సంప్ర||. Ph: 9133391545/ 7729022999.
NT: 194285



★**Wanted Marketing Executives for General** Insurance Broking Company in Telangana All Districts. Send your Resume to Voloinsurance@gmail.com or Cont: 9391612333/9440280660.
NT: 195155

★**న్యూ సిటీ మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు** న్యూ సిటీ షాద్‌నగర్ యందు ప్లాట్లు కొనండి. గ|| 2000/- లకు మాత్రమే, పర్ఫెక్ట్ వాస్తు అన్ని సౌకర్యములతో లేఅవుట్లు కలవు. Ph: 9963028612
NT: 195121

★**నూతన సంవత్సర శుభాకాంక్షలతో...** Dr.BRV రాజేంద్రన్ బొప్పాస్, సీనియర్ ఫిజియోథెరపిస్ట్, JEG ఫిజియో హోం సర్వీస్, DSNR, Hyd. Since 2001. Ph: 9848569337
NT: 195121

★**మీ ఇంట్లోనే డిజిటల్ క్లాస్ రూమ్, CBSE,** ICSE, STATE సిలబస్ LKG to 10th క్లాస్ & ఇంటర్మీడియట్, కేవలం రూ. 1000/- మాత్రమే హోం ట్యూషన్. DSNR, Hyd. Ph: 9848569337
NT: 195121

★**మీన్స్ ఛారిటబుల్** ఓల్డేజ్ హోమ్స్, నూతన సంవత్సర శుభాకాంక్షలు. Ph: 9346029991
NT: 189824

★**బంగారం విడిపించబడును.** బ్యాంకుల్లో, మార్వాడి షాపుల్లో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి కొనబడును. Ph: 9618741767
NT: 189824

★**స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్** P/F 250-500, కంపెనీల్లో హెల్పర్స్, సె||గార్డ్స్ M/F కావలెను. Ph: 8639619035/ 7659892230
NT: 189824

★**బ్యాంకులో ఉన్న మీ** బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. Ph: 7675065399
NT: 189824

★**మీ జిల్లాలలో మాకు ఉన్న కంపెనీలలో పనిచేయుటకు** సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th to 10th, ITI, ఇంటర్, S: 18K TO 24K, రూం+భో|| ఫ్రీ. అనుభవం అవసరంలేదు. Ph: 9502428163/ 7793973822
NT: 189824

★**నాగోల్ మెట్రోస్టేషన్, బండ్లగూడ దగ్గరలో** 4 లైన్స్ మెయిన్‌రోడ్ , గేటెడ్ కమ్యూనిటీ, డీలక్స్, INDP హౌసెస్ 85% బ్యాంక్ లోన్. సంప్ర: Ph: 7672010980/ 9502364183
NT: 194981





★**నూతన సంవత్సర శుభాకాంక్షలు:** PVR సెక్యూరిటీ సర్వీసెస్ స్త్రీ/పు.లు జీ: 10 to 20 వేలు, హౌ|| కీపింగ్ -11వేలు. 8గం||లు - 12వేలు, Qly 0 to డిగ్రీ. Ph: 9989537007
NT: 194981

★**హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ,** పసుమాముల, అబ్దుల్లాపూర్ మెట్, బాటసింగారం, జనచైతన్య, శ్రీ మిత్ర, గ్రీన్‌సిటీలో ప్లాట్లు కొనబడును. (నో Brokers). Ph: 7989080956/ 9666912111
NT: 194981

మార్కెటింగ్ సిబ్బంది కావలెను

★**Hyd** కేంద్రంగా ప్రారంభమైన డైరెక్ట్ మార్కెటింగ్ కంపెనీ కొరకు (FMCG, Textiles, Home Appliances & లక్షకు పైగా ప్రొడక్ట్స్) Team Leaders కావలెను. House Wives, LIC, ఇన్సూరెన్స్ ఏజెంట్స్, రియల్ ఎస్టేట్ Agents, జీవితంలో ఒక్కసారే వచ్చే అవకాశం, స్వయంగా సంప్రదించండి. Ph : 9182642250. www.dipalisuperstores.com.
NT-194063

★ **BB Nagar HMDA Open Plots, Opp:** Side of NIMS Hospital, Bank Loans available, 1 Km from Rly Station, Cont: 9492909249/ 7893176622.
NT-194065

★కరీంనగర్-హైదరాబాద్ రాజీవ్ రహదారిలో వేగేశ్వరీ కాలేజ్ దగ్గర్లో 605 గ|| స్థలం కేవలం 8 లక్షలు మాత్రమే. Ph: 9908315760/ 7702510312.
NT-194064

★**మధ్య తరగతి వారికి శుభవార్త: 36** నెలల సులభ వాయిదాల్లో ప్లాట్లు & ఇళ్ళు యాదాద్రి మున్సిపాలిటీకి, టెంపుల్, Govt. Projectsకి అతి దగ్గరలో ఉన్న మా టౌన్‌షిప్‌లో ప్లాటు కొనండి, ప్లాటుతో పాటు లక్షలు విలువ చేసే ఎర్ర చందనం చెట్లను ఫ్రీగా పొందండి, సంక్రాంతి ఆఫర్ ప్రతి బుకింగ్‌పై 2 గ్రా|| బంగారం ఫ్రీ & డ్రాలో Activa, Bike, 10గ్రాం, బంగారం పొందండి, ప్రతిరోజు ఫ్రీ విజిట్ & అనుభవం కలిగిన మార్కెటింగ్ మిత్రులు కావలెను. Ph: 9848948919.
NT-194063





★**జై దుర్గా భవాని మ్యారేజ్ బ్యూరో.** గంగపుత్ర, బెస్త, గూండ్ల, అగ్నికుల, క్షత్రియ మరియు 1వ, 2వ మరియు లేట్ మ్యారేజ్ వారికి దేశ, విదేశీ MBBS డాక్టర్స్ సంబంధాలు 10 రోజులలో కుదుర్చబడును. Ph: 9441274685, 9963706985.
NT-195084

★**489/-కే గజం అతివేగంగా అభివృద్ధి చెందుతున్న** శ్రీశైలం హైవేలో ఫార్మాసిటీ & రీజనల్ రింగ్ రోడ్డుకి దగ్గరలో 100 ఎ||, అన్ని డె||తో ఫామ్ ప్లాట్స్ కలవు. Ph: -7799864445, 8328435107.
NT-195084

★**SC** మాల, మాదిగ వివాహ సంబంధాలకై 4x6 సైజ్ ఫోటో & వివరాలను 7981782162 నెంబర్‌కు వాట్సాప్ చేయండి. వివరాలకు సంప్ర||
NT-195084

★త్రాగేవారికి తెలియకుండా మందు మాన్పించబడును. నత్తి, డిప్రెషన్, సెక్స్, ప్రేమ సమస్యలకు అద్భుత పరిష్కారం, చైల్డ్ సైకాలజీ కూడా. Ph: 9246377553.
NT-195084

★మీ ప్లాట్లపై రెంటు హైదరాబాద్ దగ్గరలో చౌటుప్పల్ చిట్యాల, భువనగిరి దగ్గరలో ప్లాటు కొని 10 సం|| రెంటు పొందండి. బుల్స్ ఫామింగ్ Pvt.Ltd. Ph: 9000919675.
NT-195445

★**ప్లాటు ఫ్రీ KCR Jana Chit Fund Pvt. Ltd.** కంపెనీలో రూ. 25000 చిట్టి నుండి 10 లక్షల చిట్టి వేసి 121 చ.గ. నుండి ఎకరా వరకు ఫ్రీగా పొందండి. రిజి|| డెవలప్‌మెంట్ చార్జెస్ అదనం, ఏజెంట్లు కావలెను. Ph: 9000919675.
NT-195445

★**ఆదిబట్ల ORR, Nr. కలెక్టరేట్ Fully** Developed HMDA Plot @ 4999/- & శ్రీశైలం హైవే ఫేసింగ్ ఆమన్‌గల్, DTCP Plots@2999/-, Ph: 9849597939.
NT-195445



★**ప్రపంచంలో అతిపెద్ద ముచ్చర్ల ఫార్మా సిటీ శ్రీశైలం** హైవే కడ్తల్ దగ్గర ఇల్లు కట్టుకోవడానికి 150 గ|| 4,80,000/-కే **DTCP** అప్రూవ్డ్ లేఅవుట్‌లో ప్లాట్లు కలవు. లోన్ : Ph: 8340806578.
NT-195445

★**సెక్స్ సమస్యా? వివిధ రకమైన మందులు వాడి ఫలితం** లేక నిరాశ పడుతున్నారా! అయినచో మా ఆయుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కు ప్రత్యేక చికిత్స కలదు. Ph: 8977589988.
NT-195445

★**స్వయం ఉపాధి శిక్షణ : మన ఊరు, మన** వస్తువులు, అన్ని రకాల చేతి పనులు నేర్పబడును. మీ ఇంటి వద్దకే పని ఇవ్వబడును. సంప్ర-Hyd-8074094100.
NT-195153

★**ఏజెంట్స్ కావలెను: తీర్థ యాత్రలకు** వెళ్లడానికి ప్రయణికులను సమకూర్చే ఏజెంట్లు/బ్రోకర్స్ కావలెను. సంప్ర- 7702108471/ 9440734701.
NT-195153

★**పేపర్ ప్లేట్ మెషిన్స్ కొత్తవి** అమ్మకమునకు కలవు. నెలకు 15 వేల నుండి 20 వేలు సంపాదించుకోవచ్చు. సంప్ర-9299457279/ 9849222839.
NT-195153

★**Chartered Valuer : Jitender Associates** wishes Happy New Year & Pongal to Our Customers, Friends & Well Wishers. We are panel Valuers-For Banks & H.F.L's. Cont: 9849297759.
NT-195153

★**శ్రీశైలం హైవే ముచ్చర్ల ఫార్మా సిటీకి దగ్గర్లో** గేటెడ్ కమ్యూనిటీలో 70% Bank Loanతో Plots కలవు. న్యూ ఇయర్ Offer 10% Discount కలదు. Ph: 9948446922.
NT-186362

★ **అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును.** వ్యాపారం, విద్య, ఉద్యోగం, పెళ్లి, భార్యా భర్తల గొడవలు, కుటుంబం లక్ష్మీ నిలకడ, ఆరోగ్యం, రాజకీయం, అన్ని సమస్యలకు పూజ చేసి యంత్రాలు ఇవ్వబడును. **Cell : 9959148144.**
NT-186362

★ **శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కోయ పూజారి అన్ని విషయాలు ఫోన్‌లో** స్వయంగా చెప్పబడును. కుటుంబం, లక్ష్మీ నిలకడ, భార్య భర్తల మధ్య అనుమానాలు, ప్రేమ, పెళ్ళి, సంతానం, విద్య, ఉద్యోగం, ఆరోగ్యం, అన్ని సమస్యలకు శక్తి పూజలు చేయబడును. సెల్ : **9949243621.**
NT-186362



★**అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. లక్కీ నెంబర్** వ్యాపారం, విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్లి, భార్య భర్తల గొడవలు, కుటుంబం లక్ష్మీ నిలకడ, ఆరోగ్యం, రాజకీయం, అన్ని సమస్యలకు పూజ చేసి యంత్రాలు ఇవ్వబడును. Cell : **9959896622.**
NT-186362

★**శివ మ్యారేజ్ బ్యూరో** అన్నికులాల వారికి పెళ్ళి సంబంధం కుదుర్చబడును. సెల్ నెం. Ph: 7799440079.
NT: 186362

★**1) కుళాయిలలో నీరు తక్కువగా వచ్చుట, 2) ఓవర్ హెడ్** ట్యాంక్‌లో నీరు నిండుగా ఉన్నా, కుళాయిలో నీరు తక్కువగా వచ్చుట AMIT's PIPE CLEANER వాడి చూడండి. అన్ని శానిటరీ మరియు హార్డ్‌వేర్ షాపుల్లో లభించును, ఇన్‌స్పెక్షన్ ఫ్రీ. Ph: 9440677972.
NT-186362

★**శ్రీ లక్ష్మీ బోర్ వెల్స్ $6^{1/2}$-2000 fts,** 5''-900 fts, $4^{1/2}$-600fts, న్యూ లేటెస్ట్ హైపవరింగ్ డ్రిల్లింగ్, రిబోర్ ఫ్లషింగ్. ఫోన్: 7997830006/7997830007.
NT-186362

★**మేడ్చల్ హైవే ఫేసింగ్ HMDA** అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీలో అన్ని డెవలప్‌మెంట్స్‌తో Open Plots కలవు. సం|| 9959875653/ 8885444432.
NT-186362

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మధుర జ్ఞాపకం.. న్యూ ఇయర్ వేడుకలు

కూసుమంచి, నమస్తే తెలంగాణ : తీయని జ్ఞాపకాలతో... తీపి అనుభూతులతో... సాగే జీవితానికి... అప్యాయతానురాగాలు.. అనుబందాలు.. బందుమిత్రులు.. ప్రాణమిచ్చే స్నేహితులతో కలిసి చేసుకునే సందడే న్యూయర్ వేడుకలు. కులమత బేదాలను మరిచిపోయి అందరూ కలిసి ఐక్యంగా చేసుకునే ఐక్యపండుగ కొత్త సంవత్సర వేడుక.. ''విష్‌యు ఏ హ్యాపీ న్యూయర్'' .. ఆనందోత్సవాల మధ్య ఏడాది కాలంగా సుఖ సంతోషాల నడుమ జీవనం సాగించాలనే ఆలోచన దృక్పథం కలిగించే మదురమైన రోజు రానే వచ్చింది. 2017కు గుడ్ బై చెప్పి... 2018కు స్వాగతం పలికేందుకు యువతి యువకులు అర్థరాత్రులు సైతం కేరింతలు కొట్టారు. విష్‌యూ హ్యాపీన్యూయర్' అంటూ యువతీ, యువకులు, విద్యార్థులు, అధికారులు, ఉద్యోగులతో సహా బంధుమిత్రులు కలిసి ఆనంందోత్సవాలతో న్యూయర్ సెలబ్రేషన్ చేసుకున్నారు. ప్రతి ఇంటిలో కేకులు కట్ చేసి, స్వీట్లు పంచుకున్నారు. మహిళలు ఇంటి ముందుకు అందమైన ముగ్గులతో న్యూయర్‌కు స్వాగతం పలికారు. ఇదిలా ఉంటే క్రైస్తవులు నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ప్రత్యేకంగా ఆయా చర్చీలలో ప్రార్ధనలు చేశారు.

ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు

నేలకొండపల్లి : నూతన సంవత్సర వేడుకలు ప్రజలు ఎంతో సంతోషంగా జరుపుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం నుంచే యువకులు ఎంతో ఉత్సాహంతో జరుపుకున్నారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వివిధ రంగుల్లో అందమైన కేక్‌లను కట్ చేసుకుని అందరికి పంచి పెట్టారు. యువతులు, మహిళలు తమ ఇళ్ల ముంగిట రంగు రంగులతో అందమైన ముగ్గులను వేస్తూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. నూతన సంవత్సరం సందర్భంగా స్వీట్స్ దుకాణాలు, రంగులు విక్రయించే దుకాణాలు ఎంతో సందడిగా మారాయి. ఈ సందర్భంగా పెద్దలు, యువకులు, చిన్నారులు ఒకరికొకరు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పలువురు చిన్నారులు తమ స్నేహితులకు గ్రీటింగ్ కార్డులను పంచిపెట్టి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోండి : రూరల్ ఏసీపీ

ముదిగొండ : మండలంలో నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఖమ్మం రూరల్ ఏసీపీ నరేష్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. అర్ధరాత్రి తరువాత రోడ్లపై తిరుగవద్దని, మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టీమ్‌లు తిరుగుతున్నాయని మద్యం సేవించి వాహనాలపై తిరిగితే వారిపై చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. బ్రిడ్జీలపై ఎలాంటి విందులు చేసుకోవద్దని ప్రజల జీవన విధానానికి ఆటంకం కలుగకుండా వేడుకలను జరుపుకోవాలని ఆయన కోరారు.



కూసుమంచిలో ముగ్గులు వేస్తున్న చిన్నారులు



నేలకొండపల్లి : దుకాణాల్లో కేకులను కొనుగోలు చేస్తున్న దృశ్యం

ప్రధాని మోడీకి ముస్లిం మహిళల క్షీరాభిషేకం



నేలకొండపల్లి : త్రిపుల్ తలాక్ బిల్లుకు పార్లమెంటులో ఆమోదం లభించడంతో నేలకొండపల్లిలో ముస్లిం మహిళలు ఆదివారం ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. స్థానిక 3వ వారులోని ముస్లిం బజారులో జరిగిన కార్యక్రమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తమ హర్షాన్ని ప్రకటించారు. బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు షేక్ షరుపుద్దీన్ ఆధ్వర్యంలో ఈ వేడుకను నిర్వహించారు. కార్యక్రమంలో మైనార్టీ మోర్చా మండల ఉపాధ్యక్షుడు అబ్దుల్‌బారి, నాయకులు ఎండీ మైబెల్లి, రఫీ, అక్తర్‌బీ, షమీమ్, హమీత్, మున్ని, హసెన్, పర్వీన్, సుల్తాన్ పాల్గొన్నారు.

పాలేరు మినిహెడల్ ప్రాజెక్టులో విద్యుత్ ఉత్తత్పి ప్రారంభం

కూసుమంచి, నమస్తే తెలంగాణ, డిసెంబర్ 31 : మండలంలోని పాలేరు జలాశయం వద్ద ఏర్పాటు చేసిన మినిహెడల్ ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తిని ఆదివారం సంబంధిత జెన్‌కో అధికారులు ప్రారంభించారు. యాసంగి పంటల సాగు కోసం పాలేరు జలాశయం నుంచి రెండవ జోన్‌కు 2200 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా, ఆ నీటి ఆధారంగా మినిహెడల్ ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించారు. ఆదివారం 830కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్నట్లు సంబంధిత ఏఈ తెలిపారు. కాలువ నడిచిన రోజులన్ని విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని తెలిపారు.

మంత్రి తుమ్మల పర్యటనను జయప్రదం చేయాలి

ఖమ్మం రూరల్, డిసెంబర్ 31 : రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండలంలోని నాయుడుపేట బైపాస్‌లోని కస్తూర్బా పాఠశాలలో సోమవారం తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న హెల్త్ కిట్స్‌లను పంపిణీ కార్యక్రమం ఉదయం 10.30గంటలకు నిర్వహించబడుతుందని మండల అధ్యక్షుడు బెల్లం వేణు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పర్యటనకు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

వాసవీక్లబ్ ఖమ్మం రీజియన్ చైర్మన్‌గా కిషోర్



కూసుమంచి, నమస్తే తెలంగాణ, డిసెంబర్ 31 : వాసవీ క్లబ్ ఖమ్మం రిజియన్ చైర్మన్‌గా కొత్తూరు కిషోర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు జిల్లా గవర్నర్ చిదిరాల లింగయ్య ఆదివారం ఉత్తర్వులను అందజేశారు. కొత్తూరు కిషోర్ కూసుమంచి వాసవీక్లబ్ అధ్యక్షునిగా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండ, వాసవీక్లబ్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తించిన వాసవీ క్లబ్ జిల్లా నాయకత్వం కొత్తూరు కిషోర్‌కు రిజియన్ చైర్మన్‌గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్తులు అందించారు. కిషోర్ జనవరి 1న నేలకొండపల్లి మండలంలో జరిగే ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ప్రమాణం చేయనున్నారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి వాసవీక్లబ్ జిల్లా బాధ్యులు, గవర్నర్ లింగయ్య, కమిటీ సభ్యులకు, మండల కమిటీ సభ్యులు, వాసవిక్లబ్ సభ్యులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సామాజిక సేవలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న శ్రీధర్

తిరుమలాయపాలెం, డిసెంబర్ 31 : సామాజిక సేవలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని జైలర్ అధికారి శ్రీధర్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని కొక్కిరేణిలో సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ప్రజా అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. యువకులు చెడు వ్యసానాలకు బానిసలు కాకుండ మంచి పౌరులుగా తయారుకావాలని కోరారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో అందరూ పాల్గొని పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బెల్లం శ్రీనివాసరావు, వార్డు సభ్యులు ఉపేందర్, గద్దల వెంకటేశ్వర్లు, ఎస్కే ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీ ఖమ్మానికే తలమానికం

విలేకరుల సమావేశంలో శ్రీ సిటీ చైర్మన్ గరికపాటి వెంకట్రావ్



అవార్డులతో శ్రీ సిటీ చైర్మన్ గరికపాటి, సీఈవో

ఖమ్మం రూరల్ : రూరల్ మండలం ఆరెంపుల పంచాయతీ పరిధిలో గల శ్రీసిటికి తెలంగాణ క్రెడాయ్ రియాల్టీ-2017 అవార్డు దక్కడం జిల్లాకే తలమానికంలా భావిస్తున్నట్లు శ్రీ సిటి చైర్మన్ గరికపాటి వెంకట్రావ్ తెలిపారు. ఆదివారం శ్రీ సిటి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 21న హైద్రాబాద్‌లో జరిగిన తెలంగాణ క్రెడాయ్ -17 అస్కార్ అవార్డును డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ చేతుల మీదుగా అందుకోవడం చాల సంతోషంగా ఉందన్నారు. నిర్మాణ రంగంపై నోట్ల రద్దు, జీఎస్టీ ప్రభావం అన్నింటిని తట్టుకుని సరసమైన ధరలకే సామన్యుడి సొంతింటి కళను నిజం చేస్తున్నట్లు తెలిపారు. సీఈవో గరికపాటి విజయ్ మాట్లాడుతూ.. మా నిబద్ధతకు లభించిన అవార్డుగా భావిస్తున్నా అని అన్నారు. బిల్డర్స్‌ను ప్రొత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు అద్భుతంగా ఉన్నాయన్నారు.

కబరస్తాన్ స్థలంపై ఆందోళన

కూసుమంచి, నమస్తే తెలంగాణ : ముస్లిం ఖబరస్తాన్ స్థలం విషయంలో ముస్లింలకు, రైతుకు మధ్య జరుగుతున్న ఘర్షణలో భాగంగా శనివారం రైతు ఆ స్థలంలో నాటు వేయగా, విషయం తెలుసుకున్న ముస్లింలు ఆందోళన చేశారు. ఈ విషయమై రైతును పిలిచి అడిగేందుకు ప్రయత్నించగా వినకపోవడంతో ముస్లింలు ఆదివారం ఆ స్థలం వద్ద ధర్నాకు దిగారు. ముస్లింలకు సంబంధించిన ఖబరస్తాన్ స్థలాన్ని ఆక్రమించుకున్న రైతుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఖబరస్తాన్ వద్ద ఆందోళన చేశారు. ఈ విషయంలో గత కొన్ని రోజులుగా ఘర్షణ జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో సమస్య అలాగే ఉండిపోయింది. గత కొద్ది నెలల క్రితం తహసీల్దార్ లక్కినేని కిషోర్‌కుమార్ చొరవ తీసుకుని ఆ భూమిని సర్వే చేయించగా, 3.03 ఎకరాల భూమి ఖబరస్తాన్ ఉన్నట్లు రెవెన్యూ సర్వేయర్ తేల్చిచెప్పినట్లు తెలుస్తోంది. దీంతో హద్దులు ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఈ సమయంలో తహసీల్దార్, సర్వేయర్ బదిలీ కాగా, ఆ సమస్య అలాగే ఉండిపోయింది. అయితే శనివారం సంబంధిత రైతు ముస్లింలకు తెలియకుండానే వరి నాటు వేయడంతో విషయం తెలుసుకున్న ముస్లింలు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. రైతుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖబరస్థాన్ స్థలం ఆక్రమణకు గురైందని, స్పందించి పూర్తి స్థాయి సర్వే చేయాలని రెవెన్యూ అధికారులను కోరారు. కానీ అధికారులు ఎవరూ స్పందించకపోవడంతో ఆదివారం ఆ చేను వద్ద ముస్లింలు ఆందోళన చేశారు.



పేద ఆర్యవైశ్యులకు రుణాల పంపిణీ



రుణాలను అందిస్తున్న జగన్‌మోహన్‌రావు

నేలకొండపల్లి, డిసెంబర్ 31 : నిరుపేదలైన ఆర్యవైశ్యులకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, వాటి ద్వారా ఆర్థికంగా ఎదగాలని వాసవీక్లబ్ జిల్లా గవర్నర్ గెల్లా జగన్‌మోహన్‌రావు తెలిపారు. నేలకొండపల్లిలోని సత్యసాయి మందిరంలో ఆదివారం ఏడుగురికి రూ.1.40 లక్షలను వడ్డీలేని రుణంగా అందజేశారు. అందుకు సంబంధించిన చెక్కులను వారికి అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ మండల అధ్యక్షుడు అయ్యప్ప శ్రీను, కార్యదర్శి దోసపాటి శేఖర్ కోశాధికారి దేవరశెట్టి లక్ష్మణరావు, జోన్ చైర్మన్ బొనగిరి యుగంధర్, కొత్తా జనార్ధన్‌రావు, గెల్లా వెంకటరమణ, కొత్తా రమేష్, షరాబు శ్రీనివాసరావు, రేగూరి శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

శుభకార్యానికి హాజరైన ఎంపీ పొంగులేటి



చిన్నారిని ఆశీర్వదిస్తున్న ఎంపీ

పెనుబల్లి, డిసెంబర్ 31 : వీఎం బంజరులో పులి శ్రీనివాసరావు - అరుణ దంపతుల కుమార్తె శ్రావ్య ఓణీల అలంకరణ వేడుకలకు ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించి, అక్షింతలు చల్లారు. ఎంపీతో పాటు దిశ జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, కోటగిరి సుధాకర్, జగ్గవరపు సంజీవరెడ్డి, రామిశెట్టి శ్రీను, మోహన్‌రావు, చిన్నస్వామి, మలిరెడ్డి మురళిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు దహనం చేసిన నిందితుల అరెస్ట్

పరారీలో మరో ఐదుగురు

విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన వైరా ఏసీపీ దాసరి ప్రసన్నకుమార్



సమావేశంలో మాట్లాడుతున్న వైరా ఏసీపీ దాసరి ప్రసన్నకుమార్

వైరా రూరల్, డిసెంబర్ 31 : మందా క్రిష్ణమాదిగను అరెస్ట్ చేయడంతో వైరాలోని ఆర్‌టీసీ బస్టాండ్‌లో నైట్‌హాల్ట్‌లో ఉన్న బస్సును దగ్ధం చేసిన వారిలో ఇద్దరు నిందితులను పోలీసులు పట్టుకున్నారు. మరో ఐదుగురు పరారీలో ఉన్నారు. వీరిని అతి త్వరలో పట్టుకొని కోర్టుకు రిమాండ్ చేస్తామని పోలీసులు తెలిపారు. వైరాలోని పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ దాసరి ప్రసన్నకుమార్ ఆర్‌టీసీ బస్సు దగ్ధం చేసిన నిందితుల అరెస్ట్ వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. వైరా ఆర్‌టీసీ బస్టాండ్‌లో ఈ నెల21వ తేదీన నైట్‌హాల్ట్‌లో ఉన్న బస్సును దగ్ధం చేసిన నిందితుల్లో రఘునాధపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన మాచర్ల క్రాంతి, అన్నపోగు నరేష్‌లను అరెస్ట్ చేశారు. అదేవిధంగా కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన వినయ్‌చంద్ర, ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాలకు చెందిన కాల్వ శరత్, నల్గొండ జిల్లా వలిగొండకు చెందిన లింగస్వామి, ఖమ్మానికి చెందిన తూరుగుంట అంజయ్య, మందా గోపాలరావులు పరారీలో ఉన్నారు. మందా క్రిష్ణమాదిగను ప్రభుత్వం అరెస్ట్ చేయడంతో పాటు బెయిల్ రాకుండా చేశారనే అక్కసుతో మంచుకొండకు చెందిన మాదిగ యువసేన రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల క్రాంతి అల్లర్లు సృష్టించాలని ప్రణాళిక రచించారు. అందులో భాగంగా వైరా బస్టాండ్‌లో ఆర్‌టీసీ బస్సును దగ్ధం చేయాలని కుట్రపన్నాడు. తన అమ్మమ్మ ఊరు సోమవరం కావడంతో వైరా బస్టాండ్‌లో ఆర్‌టీసీ బస్సు నైట్‌హాల్ట్ ఉంటుందనే విషయాన్ని ముందుగా తెలుసుకున్నాడు. ఈ నెల 21వ తేదీన పక్కా పథకం ప్రకారం ఖమ్మం నుంచి మాచర్ల క్రాంతి, కాల్వ శరత్, వినయ్‌చంద్ర, అన్నపోగు నరేష్‌తో వైరా వచ్చి బస్టాండ్‌లో నైట్‌హాల్ట్‌లో ఉన్న ఆర్‌టీసీ బస్సులో పెట్రోల్ పోసి నిప్పంటించారు. అనంతరం వారు వచ్చిన కారులోనే బస్టాండ్ వద్ద నుంచి పరారయ్యారు. వీరు బస్సు దగ్ధం చేసేందుకు నల్గొండ జిల్లా వలిగొండకు చెందిన లింగస్వామి, ఖమ్మానికి చెందిన తూరుగుంట అంజయ్య, మందా గోపాలరావులు సహకరించారు. నిందితులు మాచర్ల క్రాంతి, అన్నపోగు నరేష్‌ను సీసీ పుటేజీలు, తమ కాల్‌డేటా రికార్డు ఆధారంగా వైరా పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. మిగిలిన ఐదుగురు నిందితులను అతి త్వరలో అరెస్ట్ చేస్తామని వైరా ఏసీపీ దాసరి ప్రసన్నకుమార్ విలేకరులకు తెలిపారు. అరెస్ట్ చేసిన నిందితులు క్రాంతి, నరేష్‌లను మధిర కోర్టులో హాజరుపరుస్తామన్నారు.ఈ విలేకరుల సమావేశంలో వైరా సీఐ నాయుడు మల్లయ్యస్వామి, ఎస్సై తాండ్ర నరేష్, మొగిలి పాల్గొన్నారు.

ప్రీ ప్రైమరీకి షెడ్యూల్ విడుదల

◆ 3 నుంచి చిన్నారులకు పాఠాలు ◆డీఈఓ వాసంతి



ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 31 : ప్రీ ప్రైమరీ విద్యనభ్యసించే విద్యార్థులకు సంబంధించిన 2018 –19 విద్యా సంవత్సరానికి షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు డీఈఓ వాసంతి తెలిపారు. ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలు జనవరి 3వ తేదీ నుంచి విద్యార్థులకు ప్రవేశాలు నిర్వహించవచ్చునని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి ఆయా విద్యాసంస్థలు 2వ తేదీన ప్రకటనలు ఇచ్చుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ విద్యాసంవత్సరం జనవరిలోనే ప్రక్రియను పూర్తి చేసి వివరాలు విద్యాశాఖ అధికారులకు తెలియజేయాలని స్పష్టం చేశారు. విద్యాహక్కు చట్టం ప్రకారం నర్సరీ, ఫ్రీ ప్రైమరీ, ఎల్‌కేజీ, ఫస్ట్ క్లాస్‌ల్లో విద్యార్థులకు అడ్మీషన్లు కల్పించవచ్చునన్నారు. 8వ తేదీ వరకు ప్రవేశాలను నిర్వహించేందుకు చివరి గడువుగా నిర్ణయించినట్లు తెలిపారు. ప్రవేశాలు కల్పించిన విద్యార్థుల వివరాలను 12వ తేదీ నాటికి విద్యాశాఖకు అందజేయడంతో పాటు పాఠశాల వెబ్‌సైట్‌లో పొందుపర్చాలని స్పష్టం చేశారు. తెలంగాణ విద్యాహక్కు చట్టం 1982 ప్రకారం, యాక్టు 2009లో పొందుపర్చిన నిబంధన ప్రకారం షెడ్యూల్‌ను అమలుపర్చాలని, పాటించని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు డీఈఓ హెచ్చరించారు. స్టేట్ బోర్డుతో పాటు సీబీఎస్‌ఈ, ఐసీఎస్‌ఈ బోర్డులకు అనుబంధంగా పనిచేస్తున్న పాఠశాలలు ప్రవేశాలు నిర్వహించుకోవచ్చునని స్పష్టం చేశారు. ప్రవేశాల సమయంలో అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారులు సిఫారసు చేయనున్నట్లు పేర్కొన్నారు. అడ్మీషన్ల విషయంలో ర్యాండమ్ సెలక్షన్ మెథడ్‌ను అనుసరించాలని, ఈ ప్రక్రియను విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో చేపట్టాలని సూచించారు.

రాష్ట్ర ఉత్తమ రైతుగా గొర్ల సత్యనారాయణరెడ్డి

ఖమ్మం వ్యవసాయం : తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఎంపిక చేసిన నలుగురు ఉత్తమ రైతులలో జిల్లాలోని వేంసూరు మండలంలో గల కందుకూరు గ్రామానికి చెందిన గొర్ల సత్యనారాయణరెడ్డి ఎంపికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లోని జయశంకర్‌సార్ వ్యవసాయ యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో ఆయన రాష్ట్ర మంత్రులు పోచారం శ్రీనివాసరెడ్డి, టీ హరీష్‌రావు, ఈటల రాజేందర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. గత కొద్ది సంవత్సరాలుగా సేంద్రీయ పద్దతిలో సాగు చేయడం, నూతన వంగడాలను సృష్టించి అధిక దిగుబడులను సాధించినందుకు గాను ఈ అవార్డుకు ఎంపికయ్యారు. జిల్లా నుంచి ఉత్తమ రైతు అవార్డు సత్యనారాయణరెడ్డికి రావడం పట్ల జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఝాన్సీలక్ష్మికుమారి, జిల్లా వ్యవసాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కొంగర వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు.

నూతన సంవత్సర వేడుకల్లో పోలీసుల పటిష్ట భద్రత

ప్రధాన కూడళ్లల్లో సీసీ కెమెరాలతో పర్యవేక్షణ

పర్యవేక్షించిన నగర ఏసీపీ, ట్రాఫిక్ ఏసీపీ

ఖమ్మం క్రైం : నూతన సంవత్సర వేడుకల్లో జిల్లాలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు నగరంలో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ ఆధ్వర్యంలో పోలీస్ యంత్రాంగం పటిష్టమైన ముందస్తు చర్యలను తీసుకుంది. సీసీ కెమెరాల పర్యవేక్షణలో భద్రతా ఏర్పాట్లను సీపీ పర్యవేక్షించారు. రెండు రోజుల నుంచి నూతన సంవత్సర వేడుకల్లో పాటించాల్సిన నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. 31వ తేదీ సాయంత్రం నుంచి జనవరి 14వ తేదీ సాయంత్రం వరకు 144 సెక్షన్ విధించారు. జిల్లాలోని ప్రధాన కూడళ్లలో డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 10 ప్రధాన కూడళ్లలో డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టి వాహనదారులను బ్రీత్ ఎనలైజర్స్ ద్వారా పరీక్షలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతన్న వారిని అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన కూడళ్లలోని సీసీ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఆదివారం రాత్రి 11.30గంటల నుంచి ఒంటిగంట వరకు మయూరి బ్రిడ్జి, మమత హాస్పిటల్ రోడ్, లకారం టాంక్‌బండ్ ప్రాంతాలు మూసివేయించారు. డ్రంకెన్ డ్రైవింగ్, రేసింగ్, ట్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లేకుండా వాహనాలు నడపడం లాంటి చేసిన వాహనాలను సీజ్ చేశారు. కమిషనరేట్ పరిధిలో ప్రస్తుతం 144 సెక్షన్ అమల్లో ఉండటం మూలంగా గుంపులుగా చేరడం, డీజేలు ఏర్పాటు చేసుకోవడం, అనుమతి లేని పార్టీలు నిర్వహించకుండా చూశారు. నగరంలో సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ ఉండడం వలన అల్లర్లు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా పోలీసులు వ్యవహరించారు. నూతన సంవత్సర వేడుకల్లో నలుగురు ఏసీపీలు, 8మంది సీఐలు, 10మంది ఎస్‌ఐలు, 200మంది కానిస్టేబుళ్లు బందోబస్తు విధుల్లో పాల్గొన్నారు.

జిల్లాలో పలువురు పోలీసులకు ఉత్తమ సేవా పతకాలు

ఖమ్మం క్రైం : ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్‌స్టేషన్లలో పని చేస్తున్న విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన పోలీసులకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తమ సేవా పతకాలను ఆదివారం ప్రకటించింది. మహోన్నత, ఉత్తమ సేవ, సేవా మూడు కేటగిరిలలో ఈ పతకాలను అందజేయనున్నారు. ఇంటిలిజెన్స్‌లో ఎస్సైగా పనిచేస్తున్న బీ నాగేశ్వరరావు మహోన్నత సేవా పతకాన్ని అందుకోనున్నారు. ఉత్తమ సేవా పతకాలను ఏసీబీ సీఐ రమణమూర్తి, కానిస్టేబుల్ శ్రీధర్, స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేస్తున్న ఎన్ కృష్ణకు, సేవా పతకాలను ఖమ్మం రూరల్ సీఐ తిరుపతిరెడ్డి, ఏఆర్‌ఎస్సై ఎస్‌కే చాంద్, మధిర పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఆదిశేషు, కానిస్టేబుల్ ఎన్‌వీ హరినారాయణ, కమ్యూనికేషన్ ఎస్సైగా పనిచేస్తున్న రామ్మోహన్, ఇంటిలిజెన్స్ విభాగంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న వీడీబీ కే రత్నంలు అందుకోనున్నారు. ఈ పతకాలను గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రధానం చేయనున్నారు.

ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ నేటి పర్యటన

ఖమ్మం నమస్తే తెలంగాణ : ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ సోమవారం పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని ఆయన వ్యక్తిగత సహాయకుడు రవికిరణ్ తెలిపారు. ఉదయం 9.00 గంటలకు క్యాంపుకార్యాలయంలో జరిగే నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని కేక్‌కట్ చేస్తారు. 9.15 గంటలకు ఎన్‌ఎస్‌టీ రోడ్ లోని నూతనంగా ఏర్పాటు చేసిన టీఆర్‌ఎస్ జిల్లా కార్యలయ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 10.00 గంటలకు ధంసలాపురంలో జరిగే పార్టీ కార్యక్రమంలో పాల్గొంటారు. 10.30 గంటలకు గట్టయ్య సెంటర్‌లో ఏర్పాటు చేసిన సూపర్ మార్కెట్‌ను ప్రారంభిస్తారు. 11.00 గంటలకు క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. 12.00 గంటలకు పీఎస్‌ఆర్ రోడ్‌లోని గుంటుమలన్నస్వామి ఆలయంలో జరిగే పూజా కార్యాక్రమాల్లో పాల్గొంటారు. రాత్రి 7.00 గంటలకు పర్ణశాల ఎదురుగా ఉన్న సోనోవిజన్ షోరూంలో జరిగే బంపర్ డ్రా కార్యక్రమంలో పాల్గొంటారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఈ రోజు ఉత్సాహంగా ఉంటారు. మంచి ఆహారం, మిత్రులతో కలిసి విహారయాత్రకు వెళ్తారు. ఆరోగ్యం బాగుంటుంది. అయితే గర్వానికి, అహంకారానికి తావివ్వకండి. అత్యుత్సాహానికి పోయి చేసే పనుల వల్ల ఇబ్బందిపడే అవకాశముంటుంది. వదంతులను, చెప్పుడు మాటలను పట్టించుకోకండి.

వృషభం : ఈ రోజు కొత్త పనులు ప్రారంభించడానికి, వాయిదా పడుతున్న పనులు పూర్తి చేయడానికి అనుకూలంగా ఉంటుంది. చేపట్టిన పనులు పూర్తి చేయగలుగుతారు. ఉద్యోగ విషయంలో పదోన్నతికి సంబంధించిన ప్రయత్నం ఒక కొలిక్కి వస్తుంది. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది.

మిథునం : ఈ రోజు ఆర్థిక వ్యవహారాల్లో, గృహ మరియు భూ సంబంధ లావాదేవీల్లో కొంత జాగ్రత్త అవసరం. తొందరపడి పెట్టే పెట్టుబడుల కారణంగా డబ్బు నష్టపోయే అవకాశముంటుంది. అలాగే మీ శత్రువుల విషయంలో కూడా కొంత జాగ్రత్త అవసరం. మిత్రులను లేదా బంధువులను కలుస్తారు.

కర్కాటకం : ఈ రోజు ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్త అవసరం. చేతులు, చెవులు మరియు తలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలతో బాధపడే అవకాశముంటుంది. చేపట్టిన ప్రయాణాలు మధ్యలో ఆపవలసి రావడం, ఏదైనా అడ్డంకి ఎదురవడం కానీ జరగవచ్చు. ఇతరులతో వ్యవహరించేప్పుడు కొంత జాగ్రత్త అవసరం. అనవసర వివాదాలు ఏర్పడవచ్చు.

సింహం : ఈ రోజు మానసికంగా ఉల్లాసంగా ఉంటారు. ఆందోళనలు తగ్గుతాయి. మీ పిల్లలతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. మీ జీవితభాగస్వామి కోసం లేదా కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు. పెట్టుబడులకు సామాన్య దినం. చర్చలకు, కమ్యునికేషన్‌కు అనుకూల దినం.

కన్య : ఈ రోజు ఉల్లాసంగా గడుపుతారు. ఆరోగ్యం కుదుట పడుతుంది. గృహసంబంధ వ్యవహారాలలో బిజీగా గడుపుతారు. మీ తల్లిగారి తరపు బంధువులను కలుసుకోవడం జరుగుతుంది. మీ గృహానికి సంబంధించి కొనుగోలు వ్యవహారాలు లేదా ఇతర లావాదేవీలు ఒక కొలిక్కి వస్తాయి.

తుల : ఈ రోజు ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్త అవసరం. మానసికంగా కొంత ఆందోళనగా ఉంటుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవసరం. దూర ప్రయాణం, ఉద్యోగంలో మార్పుకానీ ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనుకూల దినం కాదు.

వృశ్చికం : ఈ రోజు పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఇంటికి సంబంధించిన విషయాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. వాహన కొనుగోలు లేదా భూ సంబంధ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థికంగా కొంత సామాన్యంగా ఉంటుంది. మానసిక ఆందోళనకు, ఆవేశానికి గురికాకండి.

ధనుస్సు : ఈ రోజు అనుకూలంగా ఉంటుంది. ముఖ్యంగా మీ వృత్తిపరంగా మంచి గుర్తింపును పొందుతారు. ఉద్యోగంలో ప్రమోషన్ లేదా బదిలీ కోసంఎదురుచూస్తున్నవారికి ఈ రోజు ముఖ్యసమాచారం అందుతుంది. మిత్రులను లేదా బంధువులను కలుస్తారు. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు.

మకరం : ఈ రోజు మానసికంగా కొంత అశాంతిగా ఉంటారు. పని చేయడానికి బద్ధకిస్తారు. అలాగే ముఖ్యమైన పనులు వాయిదా వేసే అవకాశముంటుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవసరం. అలాగే బంధువులతో మాట కారణంగా సమస్య వచ్చే అవకాశముంటుంది. పెట్టుబడులకు అనుకూల దినం కాదు.

కుంభం : ఆర్థికంగా ఈ రోజు అనుకూలిస్తుంది. మొండి బకాయిలువసూలవుతాయి. ఆర్థికాభివృద్ధిలో మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి చెసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు.

మీనం : ఈ రోజు కొంత బద్ధకంగా ఉంటుంది. ఏ పని అయినా వాయిదా వేయడం చేస్తారు. మీ సహోద్యోగుల కారణంగా కొంత అసూయకు, ఆవేశానికి లోనవుతారు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది. ఖర్చుల విషయంలో ఆచి, తూచి అడుగేయండి. గొప్పలకు వెళ్లి డబ్బులు ఎక్కువగా ఖర్చు చేసుకోకండి. అలాగే ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

నూతన సంవత్సర శుభాకాంక్షలతో....

Happy Newyear 2018

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు..

అభివృద్ధి, సంక్షేమంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపాం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు



ఖమ్మం సిటీ: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో జిల్లా మొదటి స్థానంలో ఉందని, అదే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతన్న వినూత్నమైన అభివృద్ధి కార్యక్రమాలను ఈ సంవత్సరంలో కూడా అన్ని రంగాల్లో జిల్లాను ముందు నిలిపేందుకు తాను అవిరామ కృషి చేస్తానని మంత్రి తెలిపారు. జిల్లా ప్రజలకు ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరాన ప్రతి ఇంట్లో నూతన కాంతులు వెలగాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో వర్థిల్లాలని, ప్రతి ఒక్కరూ ఏడాది పాటు ఆనందమయంగా ఉండాలని ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెం ఎమ్మెల్యే జలగం వెంకటరావు రెండు జిల్లాల ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే ఏడాది కూడా అందరికి శుభాలు కలగాలని ఆకాంక్షించారు. వైరా ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్, అశ్వారావుపేట ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ ఎంపీ సీతారాంనాయక్, టీఎస్ ఐడీసీ చైర్మన్ ఎస్‌బీ బేగ్, సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత, కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్, పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్, మున్సిపల్ కమిషనర్ సందీప్‌కుమార్ ఝా, ఖమ్మం మేయర్ డాక్టర్ గుగులోత్ పాపాలాల్, డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

వైభవంగా రాములోరికి రాపత్తు సేవ..

భద్రాచలం, నమస్తే తెలంగాణ: భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం సన్నిధిలో నిర్వహిస్తున్న శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి వారికి రాపత్తు సేవ ఘనంగా నిర్వహించారు.